DEGREE SECOND YEAR : II LANGUAGE - SANSKRIT

SEMESTER -3, PAPER -1

డిగ్రీ రెండవ సంవత్సరం : సంస్కృతం

సెమిష్టర్ – 3

LESSON WRITERS

Dr. M. Sivaram,
Former Head, Dept. of Sanskrit,
Andhra Loyola College,
Vijayawada.

Dr. Dhoolypala Ramakrishna
Head, Dept. of Sanskrit,
Maris Stella College,
Vijayawada.

Dr. Upadrasta Venkataramana Murthy
Head, Dept. of Sanskrit,
SRR & CVR Govt. Degree college, Vijayawada

Editor
Prof. P. VARAPRASADA MURTHY
Acharya Nagarjuna University

Director
Dr. NAGARAJU BATTU
MBA, MHRM, LLM, M.Sc. (Psy), M.A. (Soc), M.Ed., M.Phil., Ph.D.

CENTRE FOR DISTANCE EDUCATION,
ACHARAYA NAGARJUNA UNIVERSITY,
NAGARJUNA NAGAR – 522 510.

Ph: 0863-2346208, 2346222,
0863-2346259 (Study Material)
Website: www.anucde.info
e-mail: anucdedirector@gmail.com

DEGREE SECOND YEAR – II LANGUAGE : SANSKRIT.

SEMESTER - 3

First Edition : 2023

No. of Copies :

(C)Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of degree II year Sanskrit, Centre for Distance Education, Acharya Nagarjuna University, and this book is meant for limited circulation only.

Published by :

Dr. NAGARAJU BATTU,
Director
Centre for Distance Education,
Acharya Nagarjuna University

Printed at :

FOREWORD

Since its establishment in 1976, Acharya Nagarjuna University has been forging ahead in the path of progress and dynamism, offering a variety of courses and research contributions. I am extremely happy that by gaining 'A' grade from the NAAC in the year 2016, Acharya Nagarjuna University is offering educational opportunities at the UG, PG levels apart from research degrees to students from over 443 affiliated colleges spread over the two districts of Guntur and Prakasam.

The University has also started the Centre for Distance Education in 2003-04 with the aim of taking higher education to the door step of all the sectors of the society. The centre will be a great help to those who cannot join in colleges, those who cannot afford the exorbitant fees as regular students, and even to housewives desirous of pursuing higher studies. Acharya Nagarjuna University has started offering B.A., and B. Com courses at the Degree level and M.A., M.Com., M.Sc., M.B.A., and L.L.M., courses at the PG level from the academic year 2003-2004 onwards.

To facilitate easier understanding by students studying through the distance mode, these self-instruction materials have been prepared by eminent and experienced teachers. The lessons have been drafted with great care and expertise in the stipulated time by these teachers. Constructive ideas and scholarly suggestions are welcome from students and teachers involved respectively. Such ideas will be incorporated for the greater efficacy of this distance mode of education. For clarification of doubts and feedback, weekly classes and contact classes will be arranged at the UG and PG levels respectively.

It is my aim that students getting higher education through the Centre for Distance Education should improve their qualification, have better employment opportunities and in turn be part of country's progress. It is my fond desire that in the years to come, the Centre for Distance Education will go from strength to strength in the form of new courses and by catering to larger number of people. My congratulations to all the Directors, Academic Coordinators, Editors and Lesson- writers of the Centre who have helped in these endeavours.

Prof. P. Raja Sekhar

Vice-Chancellor

Acharya Nagarjuna University

DEGREE SECOND YEAR : II LANGUAGE - SANSKRIT

Syllabus

Semester : 3

Course Objectives :

1. ప్రాచీనసంస్కృతనాటకసాహిత్యపరిచయం.

2. ఆధునికసంస్కృతనాటక పరిచయం.

3. సంస్కృతకవులు , కావ్యముల ప్రాథమికపరిచయం.

Course Outcomes :

1 . సంస్కృతకవుల లేదా ఋషులను గురించి అవగాహన.

2 . మానవీయవిలువలపట్ల ఆసక్తి.

3 . సంస్కృతవ్యాకరణపఠనంద్వారా సంస్కృతవాక్యములను వ్రాయుట మరియు అర్థము చేసికొనుట.

UNIT – I OLD DRAMA :

1.मध्यमव्यायोगः – महाकविः भासः

వ్యాసరూపప్రశ్నలు , సందర్భవాక్యాలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

UNIT – II MODERN DRAMA :

1. सङ्कल्पबलम् – प्रो. जि.एस्. आर् कृष्णमूर्तिः

వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

UNIT – III UPANISHAD :

1.शिष्यानुशासनम् – तैत्तरीयोपनिषद् – शिक्षावल्ली

వ్యాసరూపప్రశ్నలు , సందర్భవాక్యాలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

2. श्रद्धात्रयविभागयोगः – 17 अध्यायः भगवद्गीता

వ్యాసరూపప్రశ్నలు , సందర్భవాక్యాలు మరియు సముచితసమాధానప్రశ్నలు.

UNIT – IV ALANKARAS :

1.उपमा	2. अनन्वयः	3. उत्प्रेक्षा	4. दीपकम्
5. अप्रस्तुतप्रशंसा	6. दृष्टान्तः	7. अर्थान्तरन्यासः	8. उल्लेखः

వ్యాసరూపప్రశ్నలు మరియు సముచితసమాధానప్రశ్నలు

UNIT–V HISTORY OF SANSKRIT LITERATURE :

1.पाणिनिः	2. कौटिल्यः	3. भरतमुनिः	4. भारविः
5. माघः	6. भवभूतिः	7. शङ्कराचार्यः	8. दण्डी

>>>>★★★★<<<<<<<<

<u>MODEL QUESTION PAPER</u>

ACHARYA NAGARJUNA UNIVERSITY

CENTR FOR DISTANCE EDUCATION

DEGREE SECOND YEAR : II LANGUAGE, SANSKRIT.

SEMESTER - 3 **PAPER - 1**

TIME : 3 HR **Poetry, Prose & Grammar - 1** **MAX. MARKS - 70**

Note 1: Answer 1st to15th questions in Sanskrit Only.

SECTION – A

समुचितसमाधानं योजयित्वा वाक्यं लिखत। 15x1=15 M

1. मध्यमव्यायोगस्य कथा कस्य ग्रन्थस्याश्रिता ?

अ) महाभारतकथाश्रिता आ) रामायणकथाश्रिता

इ) भागवतकथाश्रिता ई) बृहत्कथाश्रिता

2. भासनाटकचक्रे कति रूपकाणि सन्ति ?

अ) त्रयोदश आ) पञ्चदश

इ) द्वादश ई) षोडश

3 हिडिम्बा कस्य पत्नी ?

अ) दुर्योधनस्य आ) कर्णस्य

इ) भीमसेनस्य ई) दुश्शासनस्य

4. हिडिम्बा कस्य पत्नी ?

अ) दुर्योधनस्य आ) कर्णस्य

इ) भीमसेनस्य ई) दुश्शासनस्य

5 गान्धिनः बलं कः?

अ) अहिंसा आ) सत्यम्

इ) संकल्पः ई) सत्याग्रहः

6. शुभ्रमतीनदीतीरे कस्य आश्रमः अस्ति?

अ) गान्धिनः आ) नेहुरू

इ) नेताजिनः ई) रवीन्द्रनाथठाकूरस्य

7. गान्धिनः द्वितीयपुत्रः कः?

अ) मणिलालः आ) वैद्यः

इ) रामदासः ई) श्रीजयरामार्यः

8. प्रधानाः उपनिषदः कति सन्ति?

अ) अष्टादश आ) एकादश

इ) त्रयोदश ई) दश

9. शिष्यानुशासनं कस्मात् वेदात् स्वीकृतम् ?

अ) शुक्लयजुर्वेदात् आ) कृष्णयजुर्वेदात्

इ) ऋग्वेदात् ई) अथर्वणवेदात्

10. कस्मात् न प्रमदितव्यम् ?

अ) अधर्मात् आ) अन्यायात्

इ) असत्यात् ई) सत्यात्

11. कस्य सारथ्येन अर्जुनः युद्धभूमिं प्राप्तवान्।

अ) कृष्णस्य आ) द्रोणस्य

इ) शल्यस्य ई) भीमस्य

12. सात्त्विकाः कान् यजन्ते?

अ) राक्षसान् आ) यक्षान्

इ) देवान् ई) पिशाचान्

13. अलङ्काराः कतिविधाः ?

1. द्विविधाः 2. त्रिविधाः 3. चतुर्विधाः 4. पञ्चविधाः

14. अष्टाध्यायी केन विरचितम् ?

1.पाणिनिना 2. दण्डिना 3. कौटिल्येन 4. भरतमुनिना

15. काव्येषु किं रम्यम् ?

1. पद्यम् 2. नाटकम् 3. गद्यम् 4. शास्त्रम्

SECTION–B

समाधानं लिखत 5x5=25M

16. एकस्य विवरणं सङ्ग्रहेण लिखत।

1. पाणिनिः 2. भारविः

17. एकस्य लक्ष्यलक्षणपूर्वकं समाधत्त।

1. अनन्वयः 2. उल्लेखः

18.ससन्दर्भं व्याख्यात।

यान्यस्माकं सुचरितानि तानि त्वयोपास्यानि।

अथवा

दमं दानं दयामिति।

19. ससन्दर्भं व्याख्यात।

माता किल मनुष्याणां देवतानां च दैवतम्।

अथवा

दण्डं यथार्थमिह धारयितुं समर्थाः।

20. ससन्दर्भं व्याख्यात।

शस्त्रचिकित्सायां मादकद्रवप्रयोगः न करणीयः।

अथवा

त्रिवारमपि सा गृहौषधैरेव स्वस्था अभवत्।

SECTION –C

त्रयाणां समाधानं लिखत। 3x10=30M

21. द्वयोः विशदयत।

अ) कोटिल्यः आ) माघः इ) शङ्कराचार्यः

22. मध्यमव्यायोगस्य कथां संक्षेपेण लिखत।

23. गान्धिमहाशयस्य आदर्शगुणान् पाठ्यभागानुसारं विशदयत ।

24. द्वयोः लक्ष्यलक्षणपूर्वकं विशदयत।

अ) उपमा आ) उत्प्रेक्षा इ) अर्थान्तरन्यासः

25. भगवद्गीतायां सप्तदश अध्यायस्य सारं विशदयत ।

>>>>>>★★★★★<<<<<<<

విషయసూచిక

పాఠం పేరు	విషయము	క్రమసంఖ్య
1. మధ్యమవ్యాయోగము	కవిపరిచయము	1.1
	ప్రస్తుతపాఠ్యాంశము	1.3
	వ్యాసరూపప్రశ్నలు	1.5
	సముచితసమాధానప్రశ్నలు	1.9
2. మధ్యమవ్యాయోగము	కవిపరిచయం	2.1
	అనువాదము	2.3
	వ్యాసరూపప్రశ్నలు	2.16
	సందర్భవాక్యాలు	2.19
	సముచితసమాధానప్రశ్నలు	2.21
3. సంకల్పబలమ్	కవిపరిచయము	3.1
	అనువాదము	3.2
	సందర్భవాక్యాలు	3.9
	సముచితసమాధానప్రశ్నలు	3.10
4. సంకల్పబలమ్	వ్యాసరూపప్రశ్నలు	4.1
	సందర్భవాక్యాలు	4.9
	సముచితసమాధానప్రశ్నలు	4.10
5. ఉపనిషదాదేశః	పాఠ్యభాగపరిచయము	5.1
	అనువాదము	5.4
	వ్యాసరూపప్రశ్నలు	5.5
	సందర్భవాక్యములు	5.9
	సముచితసమాధానప్రశ్నలు	5.10
	పాఠ్యభాగపరిచయము	5.13
	అనువాదము	5.14

	వ్యాసరూపప్రశ్నలు	5.17
	సందర్భవాక్యములు	5.21
	సముచితసమాధానప్రశ్నలు	5.23
6. శ్రద్ధాత్రయవిభాగయోగము	పాఠ్యభాగపరిచయము	6.1
	అనువాదము	6.1
	వ్యాసరూపప్రశ్నలు	6.5
	సముచితసమాధానప్రశ్నలు	6.8
7. అలంకారములు	అలంకారముల పరిచయము	7.1
	అలంకారములు	7.2
	సముచితసమాధానప్రశ్నలు	7.17
8. మహాకవులపరిచయము	కవుల పరిచయము	8.1
	సముచితసమాధానప్రశ్నలు	8.27

ఖండం 1 ప్రాచీన నాటకసాహిత్యం

Unit – 1 Lesson No – 1

प्राचीनरूपकवभागः - ప్రాచీన రూపక విభాగము

मध्यमव्यायोगः - महाकवः भासः

మధ్యమవ్యాయోగము – మహాకవి భాసుడు

1 – 1 లక్ష్యము

"మధ్యమవ్యాయోగము" అనే ఈ పాఠ్యభాగము చదవడం వలన విద్యార్థులకు కలిగే ప్రయోజనములు.

1. సంస్కృతనాటకసాహిత్యముయొక్క వైశిష్ట్యం తెలుస్తుంది.
2. సంస్కృతనాటకలక్షణాలపట్ల కొంత అవగాహన కలుగుతుంది.
3. తల్లిదండ్రులు , పిల్లలమధ్యనున్న నుబంధం తెలుస్తుంది.
4. భీముని పాత్రచిత్రణవలన పరోపకారపరయటణత తెలుస్తుంది.
5. సంస్కృతనాటకాలలోని భేదాలు తెలుస్తాయి.

ఈ భాగంలో కవిపరిచయము, పాఠ్యభాగపరిచయము, పాఠ్యభాగము మొత్తమునికి అనువాదము, నిబంధప్రశ్నలు – సమాధానములు, సందర్భ వాక్యములకు వ్యాఖ్య, బహుళైచ్ఛికప్రశ్నలు–సమాధానాలు పొందుపరచబడ్డాయి.

1 – 2 **कवपरिचयः** – కవిపరిచయము

"काव्येषु नाटकं रम्यम् " కావ్యములలో నాటకము రమ్యమైనది.

"नाटकान्तं हि साहित्यम् " సాహిత్యము నాటకాంతమైనది. అని లక్షణశాస్త్రమునందు నిపుణులైనవారు ముక్తకంఠముతో పలుకుతున్నారు. దృశ్య కావ్య పరంపర యందు నాటకము దశవిధ రూపక ప్రభేదములలో మొట్టమొదటిది. ప్రపంచనాటక సాహిత్యమునందు సంస్కృత నాటక సాహిత్యము మిక్కిలి విస్తృతమైనది, అత్యంత ప్రాచీనమైనదిగా భాసించుచున్నది. సంస్కృతనాటకసాహిత్యము నందు అనేక విధములైన అమూల్యమైన నాటకరత్నములు ఉన్నవి. వాటియందు మధ్యమవ్యాయోగము విశిష్టమైన స్థానమును అలంకరించుచున్నది. మధ్యమవ్యాయోగము యొక్క రచయిత భాసమహాకవి సంస్కృత నాటక సాహిత్యం యొక్క మొట్టమొదటి నాటక కర్త అని శ్రద్ధాపూర్వకముగా, సాదరముగా ఎల్లప్పుడూ అందరిచేత స్మరించబడుచున్నది. అటువంటి ఆ భాసమహాకవి కవికులగురువు కాళిదాసు మహాకవి కంటే, అష్టాధ్యాయిని రచించిన పాణిని మహర్షి కంటే, నాట్యశాస్త్రరచయిత అయిన భరతమునికంటే ప్రాచీనుడని చరిత్రకారులు

ప్రామాణికముగా, ఉదాహరణపూర్వకంగా నిరూపించినారు. మహాకవి భాసుడు మొట్టమొదటి శతాబ్దమునకు చెందిన వాడు అని పండితుల యొక్క అభిప్రాయము.

1906 సంవత్సరంలో కేరళ రాజ్యమున జన్మించినటువంటి మహామహోపాధ్యాయ భిరుదాంకితులైన, పూజ్యులైన టి.గణపతిశాస్త్రి మహోదయులు తిరువనంతపురం నగరము నుండి "భాసనాటకచక్రమ్" అనే శీర్షికతో భాసుని యొక్క నాటకరాశిని ప్రకాశింపచేశారు. ఇందులో 13 నాటకములు భాసుని పేరుతో ప్రామాణికముగా సయుక్తిగా నిరూపించబడినది.

1–3 భాసుని నాటకములు– భాసుని 13 నాటకములు ఇతివృత్తభేదమును బట్టి అయిదు విధములు.

క. శ్రీమద్రామాయణ కథను ఆశ్రయించి రెండు నాటకములు –

1–ప్రతిమా నాటకము 2–అభిషేకము

ఖ. శ్రీమన్మహాభారత ఇతివృత్తాశ్రితములమైనవి ఆరు నాటకములు –

1. మధ్యమ వ్యాయోగము

2. పంచరాత్రము

3. దూతఘటోత్కచము

4. కర్ణభారము

5.ఊరుభంగము

6. దూతవాక్యము

గ. శ్రీమద్ భాగవతకథాశ్రితమైన నాటకము ఒకటి –

1. బాలచరితము

ఘ. బృహత్ కథాశ్రితములైన నాటకములు మూడు –

1. ప్రతిజ్ఞాయౌగంధరాయణము

2. అవిమారకము

3. స్వప్నవాసవదత్త

చ. ఉత్పాద్య ఇతివృత్తమూలకమైన నాటకము ఒకటి –

1. చారుదత్తము

ఈ విధముగా భాసమహాకవి యొక్క రూపకములు వైవిధ్యభరితములై, రంగమంచమునందు ప్రదర్శనకు యోగ్యములైనవై, సహృదయలైనటువంటి వారిని ఆనందింపచేయునవిగా ప్రకాశించుచున్నవి. భాసనాటకముల యందు వ్యర్థములైన వర్ణనలు ఉండవు. పాత్రల పరస్పరసంభాషణలు మిక్కిలి దీర్ఘమైనవిగా కాక, అల్పమైనటువంటి పదములతో అధికమైన అర్థమును ప్రతిపాదించునవిగా ఉండును. ఈ విధముగా భాసుని రూపకములు సంస్కృతనాటకసాహిత్య అభివృద్ధి దశను సూచించుచున్నవి.

ప్రస్తుత పాఠ్యభాగము మధ్యమ వ్యాయోగమను నాటకము దశవిధరూపక ప్రభేదములలో ప్రథమ ప్రభేదమను నాటకములో చేరినది. ఆలంకారికుల చేత నాటకలక్షణము సంగ్రహముగా చెప్పబడినది.

"వస్తు – నేతా – రసస్తేషాం భేదకః" నాటకమునందు ఇతివృత్తము ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధమైనది. నాయకుడు ధీరోదాత్తగుణములతో అనగా ఆదర్శమైన గుణములతో కూడినవాడు, అమితపరాక్రమవంతుడు. నాటకములో వీరరసము లేక శృంగారసము ప్రధానమైనదిగా (అంగిరసము) ఉండవలెను. మిగిలిన రసములు అంగములుగా ఉండవలెను.మూలకథయందు కథానాయకుని యొక్క శీలమునకు గాని ,ప్రధాన రసమునకు గాని భంగము కలిగించు విషయములను వదిలిపెట్టి లేదా మరియొక విధముగా కథను మార్చవచ్చును.

సుదీర్ఘ ప్రయాణము, సంగ్రామము అనగా యుద్ధము, సంహారము, రాజ్యదేశాదుల విప్లవము, భోజనస్వీకరణము, స్నానకరణము, వస్త్రధారణము, సంభోగము, రతిక్రీడ మొదలైన దృశ్యములు వేదిక మీద ప్రత్యక్షముగా నాటకములో ప్రదర్శించరాదు. నాటకము ఐదు అంకముల కంటే తక్కువగా ఉండరాదు. పది అంకముల కంటే పెద్దదిగా ఉండరాదు.

1 – 4 –ప్రస్తుత పాఠ్యాంశము

భాసుని చేత రచించబడిన మధ్యమవ్యాయోగము అను ప్రస్తుత పాఠ్యభాగము మహాభారత కథ ఆధారంగా రచించబడిన నాటక విశేషము. ఈనాటకము నందు వృద్ధుడైన కేశవదాసు అను పేరు గల బ్రాహ్మణుడు, అతని యొక్క వృద్ధురాలు అయిన భార్య, వారి యొక్క ముగ్గురు కుమారులు, భీమసేనుడు, భీముని యొక్క భార్య అయినటువంటి హిడింబ అను రాక్షసి, ఆమె కుమారుడైన ఘటోత్కచుడు మొదలైన పాత్రలు కలవు. ఇందు భయానకము, రౌద్రము, భీభత్సము, కరుణము, వీరము, అద్భుతము మొదలైనవి సమావేశమై వ్యాయోగగుణమును అనుసరించి ఉన్నవి. మధ్యముడైన భీముడు బ్రాహ్మణకుమారుని రక్షించుట అను వ్యాజముతో ఈ నాటకమునకు కవిచేత ప్రయోగించ బడిన పేరు సార్థకమైనది.

నాటకకథాసారము –

కేశవదాసు అను పేరుగల బ్రాహ్మణుదు తన ముగ్గురు కుమారులతోనూ భార్యతోనూ కలిసి యజ్ఞబంధువు కుమారుని యొక్క ఉపనయన కార్యక్రమమును గూర్చి అడవిమార్గము గుండా వెళ్ళుచుండెను. ఘటోత్కచుడు తన తల్లి అయినటువంటి హిడింబ ఉపవాసము అయిన పిమ్మట తీసుకొనవలసిన ఆహార నిమిత్తమై ఒక మానవుని ఆహారముగా తీసుకుని వచ్చుటకు తన తల్లిచేత పంపబడెను. భార్యాకుమారులతో కలిసి వెళ్ళుచున్న కేశవదాసును చంపుటకు ఘటోత్కచుడు అనుసరించెను. బ్రాహ్మణుడైన కేశవదాసు యొక్క కుటుంబమునందు మధ్యమ కుమారుడు ఘటోత్కచునికి ఆహారముగా తనను అర్పించుటకు సిద్ధపడిన వాడై జలాశయము నందు నీరు త్రాగుటకు వెళ్ళి, ఏదో కారణము చేత కొద్దిగా ఆలస్యం చేసెను. ఘటోత్కచుడు తన తల్లికి ఆహారసమయము అతిక్రమించుచున్నది అను కారణము చేత బ్రాహ్మణుని యొక్క మధ్యమపుత్రుని "ఓ మధ్యమా! ఓ మధ్యమా! త్వరగా రావలసినది" అని పిలిచెను. ఆ అరణ్యమునందే వ్యాయామకార్య నిమగ్నుడైన కుంతీపుత్రులలో మధ్యముడైన భీముడు తనను ఎవరో పిలుచుచున్నారని ఆ శబ్దము వచ్చు దిక్కును అనుసరించి వెళ్ళి, ఘటోత్కచుని సమీపమునకు వచ్చి విషయమంతయు తెలుసుకొని నేనే నీ తల్లికి ఆహారముగా వచ్చెదను అని చెప్పి ఘటోత్కచుని అనుసరించుచు ఆ అడవిలోనే సమీపంలో ఉన్న హిడింబ గృహమునకు వెళ్ళెను.

హిడింబ తన భర్త అయినటువంటి భీముని చూచి ఘటోత్కచుని ఉద్దేశించి భీముడు నీ తండ్రియే అని, తల్లితండ్రులు దైవముతో సమానులను పలికెను. ఘటోత్కచుడు తన అపరాధమును క్షమించమని తండ్రిని ప్రార్థించెను. బ్రాహ్మణుడైన కేశవదాసు యొక్క కుటుంబమును స్వేచ్ఛగా వారి ఇంటికి వెళ్ళుటకు అనుమతిని ఇచ్చి భీముడు వారిని పంపివేసెను. భీముడు తన భార్య కుమారులను కలిసెను. ఈ విధముగా భార్యాభర్తల సమాగమ రూపకమైన వ్యాయోగము సుఖాంతము అయ్యెను.

సందేశము

ఈ నాటకము నందు కేశవదాసు అను వృద్ధదంపతుల యొక్క, వారి పుత్రులయొక్క ప్రేమానురాగములు ఆ పుత్రుల యొక్క పితృభక్తి, భీముని యొక్క ఆర్తత్రాణ పరాయణత్వము అనగా బాధలో ఉన్న వారిని రక్షించేటువంటి గుణము, పుత్రప్రేమ, హిడింబ యొక్క పతిభక్తి, ఘటోత్కచుని యొక్క మాతృభక్తి మొదలైన ఈ గుణములు ఆదర్శ భూతములై విద్యార్థులందరి చేత అనుసరింపబడవలెనను నీతిసందేశము ఈ నాటకము ద్వారా బోధింపబడుచున్నది.

1 – 5 – **निबन्धप्रश्नः** – నిబంధప్రశ్న

भासमहाकवेः , रूपकाणां च वैशिष्ट्यं वशदयत।

భాసమహాకవేః, రూపకాణాం చ వైశిష్ట్యం విశదయత.

समाधानम् – సమాధానము

कवपरिचयः – కవిపరిచయము

"**काव्येषु नाटकं रम्यम्** " కావ్యములలో నాటకము రమ్యమైనది.

"**नाटकान्तं हि साहित्यम्** " సాహిత్యము నాటకాంతమైనది. అని లక్షణశాస్త్రమునందు నిపుణులైనవారు ముక్తకంఠముతో పలుకుతున్నారు. దృశ్య కావ్య పరంపర యందు నాటకము దశవిధ రూపక ప్రభేదములలో మొట్టమొదటిది. ప్రపంచనాటక సాహిత్యమునందు సంస్కృత నాటక సాహిత్యము మిక్కిలి విస్తృతమైనది, అత్యంత ప్రాచీనమైనదిగా భాసించుచున్నది. సంస్కృతనాటకసాహిత్యము నందు అనేక విధములైన అమూల్యమైన నాటకరత్నములు ఉన్నవి. వాటియందు మధ్యమవ్యాయోగము విశిష్టమైన స్థానమును అలంకరించుచున్నది. మధ్యమవ్యాయోగము యొక్క రచయిత భాసమహాకవి సంస్కృత నాటక సాహిత్యం యొక్క మొట్టమొదటి నాటక కర్త అని శ్రద్ధాపూర్వకముగా, సాదరముగా ఎల్లప్పుడూ అందరిచేత స్మరించబడుచున్నది. అటువంటి ఆ భాసమహాకవి కవికులగురువు కాళిదాసు మహాకవి కంటే, అష్టాధ్యాయిని రచించిన పాణిని మహర్షి కంటే, నాట్యశాస్త్రరచయిత అయిన భరతముని కంటే ప్రాచీనుడని చరిత్రకారులు ప్రామాణికముగా, ఉదాహరణపూర్వకంగా నిరూపించినారు. మహాకవి భాసుడు మొట్టమొదటి శతాబ్దమునకు చెందిన వాడు అని పండితుల యొక్క అభిప్రాయము.

భాసుని రచనలు – 1906 సంవత్సరంలో కేరళ రాజ్యమున జన్మించినటువంటి మహామహోపాధ్యాయ భిరుదాంకితులైన, పూజ్యులైన టి.గణపతిశాస్త్రి మహోదయులు తిరువనంతపురం నగరము నుండి "భాసనాటకచక్రమ్" అనే శీర్షికతో భాసుని యొక్క నాటకరాశిని ప్రకాశింపచేశారు. ఇందులో 13 నాటకములు భాసుని పేరుతో ప్రామాణికముగా సయుక్తిగా నిరూపించబడినది.

ఈ భాసుని యొక్క 13 నాటకములు ఇతివృత్తభేదమును బట్టి అయిదు విధములు.

క. శ్రీమద్రామాయణ కథను ఆశ్రయించి రెండు నాటకములు –

1–ప్రతిమా నాటకము 2–అభిషేకము

ఖ. శ్రీమన్మహాభారత ఇతివృత్తాశ్రితములమైనవి ఆరు నాటకములు –

1. మధ్యమ వ్యాయోగము

2. పంచరాత్రము

3. దూతఘటోత్కచము

4. కర్ణభారము

5.ఊరుభంగము

6. దూతవాక్యము

గ. శ్రీమద్ భాగవతకథాశ్రితమైన నాటకము ఒకటి –

1. బాలచరితము

ఘ. బృహత్ కథాశ్రితములైన నాటకములు మూడు –

1. ప్రతిజ్ఞాయౌగంధరాయణము

2. అవిమారకము

3. స్వప్నవాసవదత్త

చ. ఉత్పాద్య ఇతివృత్తమూలకమైన నాటకము ఒకటి –

1. చారుదత్తము

ఈ విధముగా భాసమహాకవి యొక్క రూపకములు వైవిధ్యభరితములై, రంగమంచమునందు ప్రదర్శనకు యోగ్యములైనవై, సహృదయలైనటువంటి వారిని ఆనందింపచేయునవిగా ప్రకాశించుచున్నవి. భాసనాటకముల యందు వ్యర్థములైన వర్ణనలు ఉండవు. పాత్రల పరస్పరసంభాషణలు మిక్కిలి దీర్ఘమైనవిగా కాక, అల్పమైనటువంటి పదములతో అధికమైన అర్థమును ప్రతిపాదించునవిగా ఉండును. ఈ విధముగా భాసుని రూపకములు సంస్కృతనాటకసాహిత్య అభివృద్ధి దశను సూచించుచున్నవి.

వ్యాయోగము– దాని లక్షణములు – ప్రస్తుత పాఠ్యభాగము మధ్యమవ్యాయోగమను నాటకము దశవిధరూపక ప్రభేదములలో ప్రథమ ప్రభేదమను నాటకములో చేరినది. ఆలంకారికుల చేత నాటకలక్షణము సంగ్రహముగా చెప్పబడినది.

"వస్తు – నేతా – రసస్తేషాం భేదకః" నాటకమునందు ఇతివృత్తము ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధమైనది. నాయకుడు ధీరోదాత్తగుణములతో అనగా ఆదర్శమైన గుణములతో కూడినవాడు, అమితపరాక్రమవంతుడు. నాటకములో వీరరసము లేక శృంగారసము ప్రధానమైనదిగా (అంగిరసము) ఉండవలెను. మిగిలిన

రసములు అంగములుగా ఉండవలెను.మూలకథయందు కథానాయకుని యొక్క శీలమునకు గాని ప్రధాన రసమునకు గాని భంగము కలిగించు విషయములను వదిలిపెట్టి లేదా మరియొక విధముగా కథను మార్చవచ్చును.

సుదీర్ఘప్రయాణము, సంగ్రామము అనగా యుద్ధము, సంహారము, రాజ్యదేశాదుల విప్లవము, భోజనస్వీకరణము, స్నానకరణము, వస్త్రధారణము, సంభోగము, రతిక్రీడ మొదలైన దృశ్యములు వేదిక మీద ప్రత్యక్షముగా నాటకములో ప్రదర్శించరాదు. నాటకము ఐదు అంకముల కంటే తక్కువగా ఉండరాదు. పది అంకముల కంటే పెద్దదిగా ఉండరాదు.

ప్రస్తుత పాఠ్యాంశము– భాసుని చేత రచించబడిన మధ్యమవ్యాయోగము అను ప్రస్తుత పాఠ్యభాగము మహాభారత కథ ఆధారంగా రచించబడిన నాటక విశేషము. ఈనాటకము నందు వృద్ధుడైన కేశవదాసు అను పేరు గల బ్రాహ్మణుడు, అతని యొక్క వృద్ధురాలు అయిన భార్య, వారి యొక్క ముగ్గురు కుమారులు, భీమసేనుడు, భీముని యొక్క భార్య అయినటువంటి హిడింబ అను రాక్షసి, ఆమె కుమారుడైన ఘటోత్కచుడు మొదలైన పాత్రలు కలవు. ఇందు భయానకము, రౌద్రము, భీభత్సము, కరుణము, వీరము, అద్భుతము మొదలైనవి సమావేశమై వ్యాయోగగుణమును అనుసరించి ఉన్నవి. మధ్యముడైన భీముడు బ్రాహ్మణకుమారుని రక్షించుట అను వ్యాజముతో ఈ నాటకమునకు కవిచేత ప్రయోగించ బడిన పేరు సార్థకమైనది.

నాటకకథాసారము –

కేశవదాసు అను పేరుగల బ్రాహ్మణుడు తన ముగ్గురు కుమారులతోనూ భార్యతోనూ కలిసి యజ్ఞబంధువు కుమారుని యొక్క ఉపనయన కార్యక్రమమును గూర్చి అడవిమార్గము గుండా వెళ్ళుచుండెను. ఘటోత్కచుడు తన తల్లి అయినటువంటి హిడింబ ఉపవాసము అయిన పిమ్మట తీసుకొనవలసిన ఆహార నిమిత్తమై ఒక మానవుని ఆహారముగా తీసుకుని వచ్చుటకు తన తల్లిచేత పంపబడెను. భార్యాకుమారులతో కలిసి వెళ్ళుచున్న కేశవదాసును చంపుటకు ఘటోత్కచుడు అనుసరించెను. బ్రాహ్మణుడైన కేశవదాసు యొక్క కుటుంబమునందు మధ్యమ కుమారుడు ఘటోత్కచునికి ఆహారముగా తనను అర్పించుటకు సిద్ధపడిన వాడై జలాశయము నందు నీరు త్రాగుటకు వెళ్ళి, ఏదో కారణము చేత కొద్దిగా ఆలస్యం చేసెను. ఘటోత్కచుడు తన తల్లికి ఆహారసమయము అతిక్రమించు చున్నది అను కారణము చేత బ్రాహ్మణుని యొక్క మధ్యమపుత్రుని "ఓ మధ్యమా! ఓ మధ్యమా! త్వరగా రావలసినది" అని పిలిచెను. ఆ అరణ్యమునందే వ్యాయామకార్య నిమగ్నుడైన కుంతీపుత్రులలో మధ్యముడైన భీముడు తనను ఎవరో పిలుచుచున్నారని ఆ శబ్దము వచ్చు దిక్కును అనుసరించి వెళ్ళి, ఘటోత్కచుని సమీపమునకు వచ్చి విషయమంతయును తెలుసుకొని నేనే నీ తల్లికి

ఆహారముగా వచ్చెదను అని చెప్పి ఘటోత్కచుని అనుసరించుచు ఆ అడవిలోనే సమీపంలో ఉన్న హిడింబ గృహమునకు వెళ్ళెను.

హిడింబ తన భర్త అయినటువంటి భీముని చూచి ఘటోత్కచుని ఉద్దేశించి భీముడు నీ తండ్రియే అని, తల్లితండ్రులు దైవముతో సమానులను పలికెను. ఘటోత్కచుడు తన అపరాధమును క్షమించమని తండ్రిని ప్రార్థించెను. బ్రాహ్మణుడైన కేశవదాసు యొక్క కుటుంబమును స్వేచ్ఛగా వారి ఇంటికి వెళ్ళుటకు అనుమతిని ఇచ్చి భీముడు వారిని పంపివేసెను. భీముడు తన భార్య కుమారులను కలిసెను. ఈ విధముగా భార్యాభర్తల సమాగమ రూపకమైన వ్యాయోగము సుఖాంతము అయ్యెను.

సందేశము

ఈ నాటకము నందు కేశవదాసు అను వృద్ధదంపతుల యొక్క, వారి పుత్రులయొక్క ప్రేమానురాగములు ఆ పుత్రుల యొక్క పితృభక్తి, భీముని యొక్క ఆర్తత్రాణ పరాయణత్వము అనగా బాధలో ఉన్న వారిని రక్షించేటువంటి గుణము, పుత్రప్రేమ, హిడింబ యొక్క పతిభక్తి, ఘటోత్కచుని యొక్క మాతృభక్తి మొదలైన ఈ గుణములు ఆదర్శ భూతములై విద్యార్థులందరి చేత అనుసరింపబడవలెనను నీతిసందేశము ఈ నాటకము ద్వారా బోధింపబడుచున్నది.

1-6 నాటకమునకు అనువాదము-

నాన్ద్యంతమునందు సూత్రధారుడు ప్రవేశించును

సూత్రధారుడు – ఏ చరణము (పాదము) మూడు లోకములను కొలుచుటకు పైకెత్తబడినదో, ఆకాశమను సముద్రమునకు వజ్రవైఢూర్యములతో నిర్మించబడిన వారధి వలె ప్రకాశించెనో, రాక్షసస్త్రీల యొక్క హృదయములకు దుఃఖమును కలిగించునది అయిన, నల్లకలువవలే స్వచ్ఛమైన ఖడ్గమువలే నీలవర్ణముగా ఉన్నదో అటువంటి శ్రీమన్నారాయణుని (వామనుని) పాదపద్మము మిమ్ములను రక్షించుగాక. ఈ విధముగా పూజనీయులకు విన్నవించెదను. ఔరా! నేను విన్నవించుటకు సంసిద్ధుడనై ఉండగా ఏదో శబ్దమువలే వినబడుచున్నది. ఓయీ! చూచెదను.

(నేపథ్యమునందు)

ఓ తండ్రీ! ఇతడెవడో కదా .

సూత్రధారుడు – కానిమ్ము, తెలిసినది.

ఇతడు భోః అను శబ్దమును ఉచ్చరించుటవలన బ్రాహ్మణుడు. ఇందు ఏమాత్రము సందేహము లేదు. పాపభీతి లేనటువంటి, దుర్మార్గమైన మనస్సు కలిగినటువంటి ఎవని చేతనో భయపెట్టబడుచున్నాడు.

(నేపథ్యమునందు)

ఓ తండ్రీ! ఇతను ఎవడో కదా. ఔరా! బాగుగా తెలిసినది. ఇతడు పాండవమధ్యముడైన భీముని కుమారుడు. హిడింబయను ఆరణియందు పుట్టినవాడు. రాక్షసుడును అగ్ని. ఎటువంటి శత్రుత్వము తెలియని బ్రాహ్మణుని భయపెట్టుచున్నాడు కదా. అయ్యో! భార్యాపుతులతో కూడియున్న ఈ బ్రాహ్మణుని పరిస్థితి ఎంత కష్టమైనది కదా? ఇచ్చట ఇంద్రియనిగ్రహము కలవారైన యువకులైన పుత్రులతో భార్యతో కూడినవాడై, రాక్షసుని చేత వెంబడింపబడుచున్న ఈ వృద్ధ బ్రాహ్మణుడు మిక్కిలి భయపడిన దూడగలదైన ఆవుతో కూడినదైన, పెద్దపులి వెంబడించుట చేత భయపడుచున్న ఎద్దు వలె మిక్కిలి ఆందోళనను పొందుచున్నాడు. (నిష్క్రమించెను)

1 – 7 –बहुलैच्छिकप्रश्नाः బహుళైచ్ఛిక ప్రశ్నలు–సమాధానాలు

1. "मध्यमव्यायोगः" इति पाठ्यभागस्य रचयिता कः?

अ. वेदव्यासः आ. भारवः

इ. भासमहाकवः ई. कालदासः

समा– मध्यमव्यायोगः" इति पाठ्यभागस्य रचयिता भासमहाकवः।

2. मध्यमव्यायोगस्य कथा कस्य ग्रन्थस्याश्रता ?

अ. महाभारतकथाश्रता आ.रामायणकथाश्रता

इ. भागवतकथाश्रता

ई. बृहत्कथाश्रता

समा– मध्यमव्यायोगस्य कथा महाभारतकथाश्रता।

3. काव्येषु रम्यं कम् ?

अ. सङ्गीतम् आ. नृत्यम्

इ. नाटकम् ई.सुभाषतम्

समा– काव्येषु रम्यं नाटकम्।

4. संस्कृतसाहित्ये आदिमः नाटककारः कः?

अ. कालिदासः आ. भासः

इ. भवभूतिः ई. श्रीहर्षः

समा– संस्कृतसाहित्ये आदिमः नाटककारः भासः।

5. भासनाटकचक्रे कति रूपकाणि सन्ति ?

अ. त्रयोदश आ. पञ्चदश

इ. द्वादश ई. षोडश

समा – भासनाटकचक्रे त्रयोदश रूपकाणि सन्ति।

6. भासनाटकचक्रं केन प्रकाशितम्?

अ. सूर्यनारायणशास्त्रिणा

आ. महालिङ्गशास्त्रिणा

इ. सत्यनारायणशास्त्रिणा

ई. गणपतिशास्त्रिणा

समा– भासनाटकचक्रं गणपतिशास्त्रिणा प्रकाशितम्।

7. नाटके न्यूनातिन्यूनं कति अङ्काः भवेयुः?

अ. अष्ट आ. पञ्च

इ. सप्त ई. षट्

समा – नाटके न्यूनातिन्यूनं पञ्च अङ्काः भवेयुः।

8. नाटके अधिकाधिकं कति अङ्काः भवेयुः?

अ. नव आ. सप्त

इ. अष्ट ई. दश

समा– नाटके अधकाधकं दश अङ्काः भवेयुः।

9. मध्यमव्यायोगनाटकात् घटोत्कचस्य कः गुणः बोध्यते?

अ. मातृभक्तिः आ. पतृप्रेम

इ. पुत्रप्रेम ई. पतिभक्तिः

समा– मध्यमव्यायोगनाटकात् घटोत्कचस्य मातृभक्तिः गुणः बोध्यते।

10. नान्द्यन्ते कः प्रवशति?

अ. भीमसेनः आ. घटोत्कचः

इ. केशवदासः ई. सूत्रधारः

समा– नान्द्यन्ते सूत्रधारः प्रवशति।

प्रश्नसूची

1.भासमहाकवेः , रूपकाणां च वैशष्ट्यं वशदयत।

2.बहुलैच्छिकप्रश्नाः

ఉపయుక్త గ్రంధములు

1. भासनाटकचक्रम् - चौकम्बा सरीस् - वारणासी

2. మధ్యమవ్యాయోగః - చౌకంబా సిరిస్ - వారణాసి

3. History of classical Sanskrit literature - By M. Krishnamachari.

రచయిత

డా. ఉపద్రష్ట వేంకటరమణమూర్తి

సంస్కృతశాఖాధ్యక్షులు

యస్.ఆర్.ఆర్ & సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

విజయవాడ

ఖండం 1

Unit – 1 Lesson No – 2

प्राचीनरूपकवभागः - ప్రాచీన రూపక విభాగము

मध्यमव्यायोगः - महाकवः भासः

మధ్యమవ్యాయోగము – మహాకవి భాసుడు

2 – 1 లక్ష్యము

"మధ్యమవ్యాయోగము" అనే ఈ పాఠ్యభాగము చదవడం వలన విద్యార్థులకు కలిగే ప్రయోజనములు.

1. సంస్కృతనాటకసాహిత్యముయొక్క వైశిష్ట్యం తెలుస్తుంది.
2. సంస్కృతనాటకలక్షణాలపట్ల కొంత అవగాహన కలుగుతుంది.
3. తల్లిదండ్రులు , పిల్లలమధ్యనున్న నుబంధం తెలుస్తుంది.
4. భీముని పాత్రచిత్రణవలన పరోపకారపరయటణత తెలుస్తుంది.
5. సంస్కృతనాటకాలలోని భేదాలు తెలుస్తాయి.

ఈ భాగంలో కవిపరిచయము, పాఠ్యభాగపరిచయము, పాఠ్యభాగము మొత్తమునికి అనువాదము, నిబంధప్రశ్నలు – సమాధానములు, సందర్భ వాక్యములకు వ్యాఖ్య, బహుళైచ్ఛికప్రశ్నలు–సమాధానాలు పొందుపరచబడ్డాయి.

2 – 2 **कवपरिचयः** – కవిపరిచయము

"काव्येषु नाटकं रम्यम् " కావ్యములలో నాటకము రమ్యమైనది.

"नाटकान्तं हि साहित्यम् " సాహిత్యము నాటకాంతమైనది. అని లక్షణశాస్త్రమునందు నిపుణులైనవారు ముక్తకంఠముతో పలుకుతున్నారు. దృశ్య కావ్య పరంపర యందు నాటకము దశవిధ రూపక ప్రభేదములలో మొట్టమొదటిది. ప్రపంచనాటక సాహిత్యమునందు సంస్కృత నాటక సాహిత్యము మిక్కిలి విస్తృతమైనది, అత్యంత ప్రాచీనమైనదిగా భాసించుచున్నది. సంస్కృతనాటకసాహిత్యము నందు అనేక విధములైన అమూల్యమైన నాటకరత్నములు ఉన్నవి. వాటియందు మధ్యమవ్యాయోగము విశిష్టమైన స్థానమును అలంకరించుచున్నది. మధ్యమవ్యాయోగము యొక్క రచయిత భాసమహాకవి సంస్కృత నాటక సాహిత్యం యొక్క మొట్టమొదటి నాటక కర్త అని శ్రద్ధాపూర్వకముగా, సాదరముగా ఎల్లప్పుడూ అందరిచేత స్మరించబడుచున్నది. అటువంటి ఆ భాసమహాకవి కవికులగురువు కాళిదాసు మహాకవి కంటే, అష్టాధ్యాయిని రచించిన పాణిని మహర్షి కంటే, నాట్యశాస్త్రరచయిత అయిన భరతమునికంటే ప్రాచీనుడని చరిత్రకారులు

ప్రామాణికముగా, ఉదాహరణపూర్వకంగా నిరూపించినారు. మహాకవి భాసుదు మొట్టమొదటి శతాబ్దమునకు చెందిన వాడు అని పండితుల యొక్క అభిప్రాయము.

1906 సంవత్సరంలో కేరళ రాజ్యమున జన్మించినటువంటి మహామహోపాధ్యాయ భిరుదాంకితులైన, పూజ్యులైన టి.గణపతిశాస్త్రి మహోదయులు తిరువనంతపురం నగరము నుండి "భాసనాటకచక్రమ్" అనే శీర్షికతో భాసుని యొక్క నాటకరాశిని ప్రకాశింపచేశారు. ఇందులో 13 నాటకములు భాసుని పేరుతో ప్రామాణికముగా సయుక్తిగా నిరూపించబడినది.

2–3 భాసుని నాటకములు– భాసుని 13 నాటకములు ఇతివృత్తభేదమును బట్టి అయిదు విధములు.

క. శ్రీమద్రామాయణ కథను ఆశ్రయించి రెండు నాటకములు –

1–ప్రతిమా నాటకము 2–అభిషేకము

ఖ. శ్రీమన్మహాభారత ఇతివృత్తాశ్రితములమైనవి ఆరు నాటకములు –

1. మధ్యమ వ్యాయోగము

2. పంచరాత్రము

3. దూతఘటోత్కచము

4. కర్ణభారము

5.ఊరుభంగము

6. దూతవాక్యము

గ. శ్రీమద్ భాగవతకథాశ్రితమైన నాటకము ఒకటి –

1. బాలచరితము

ఘ. బృహత్ కథాశ్రితములైన నాటకములు మూడు –

1. ప్రతిజ్ఞాయౌగంధరాయణము

2. అవిమారకము

3. స్వప్నవాసవదత్త

చ. ఉత్పాద్య ఇతివృత్తమూలకమైన నాటకము ఒకటి –

1. చారుదత్తము

ఈ విధముగా భాసమహాకవి యొక్క రూపకములు వైవిధ్యభరితములై, రంగమంచమునందు ప్రదర్శనకు యోగ్యములైనవై, సహృదయలైనటువంటి వారిని ఆనందింపచేయునవిగా ప్రకాశించుచున్నవి. భాసనాటకముల యందు వ్యర్థములైన వర్ణనలు ఉండవు. పాత్రల పరస్పరసంభాషణలు మిక్కిలి దీర్ఘమైనవిగా కాక, అల్పమైనటువంటి పదములతో అధికమైన అర్థమును ప్రతిపాదించునవిగా ఉండును. ఈ విధముగా భాసుని రూపకములు సంస్కృతనాటకసాహిత్య అభివృద్ధి దశను సూచించుచున్నవి.

వ్యాయోగము – దాని లక్షణములు - ప్రస్తుత పాఠ్యభాగము మధ్యమ వ్యాయోగమను నాటకము దశవిధరూపక ప్రభేదములలో ప్రథమ ప్రభేదమను నాటకములో చేరినది. ఆలంకారికుల చేత నాటకలక్షణము సంగ్రహముగా చెప్పబడినది.

"వస్తు – నేతా – రసస్తేషాం భేదకః" నాటకమునందు ఇతివృత్తము ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధమైనది. నాయకుదు ధీరోదాత్తగుణములతో అనగా ఆదర్శమైన గుణములతో కూడినవాడు, అమితపరాక్రమవంతుడు. నాటకములో వీరరసము లేక శృంగారసము ప్రధానమైనదిగా (అంగిరసము) ఉండవలెను. మిగిలిన రసములు అంగములుగా ఉండవలెను.మూలకథయందు కథానాయకుని యొక్క శీలమునకు గాని ,ప్రధాన రసమునకు గాని భంగము కలిగించు విషయములను వదిలిపెట్టి లేదా మరియొక విధముగా కథను మార్చవచ్చును.

సుదీర్ఘ ప్రయాణము, సంగ్రామము అనగా యుద్ధము, సంహారము, రాజ్యదేశాదుల విప్లవము, భోజనస్వీకరణము, స్నానకరణము, వస్త్రధారణము, సంభోగము, రతిక్రీడ మొదలైన దృశ్యములు వేదిక మీద ప్రత్యక్షముగా నాటకములో ప్రదర్శించరాదు. నాటకము ఐదు అంకముల కంటే తక్కువగా ఉండరాదు. పది అంకముల కంటే పెద్దదిగా ఉండరాదు.

2 – 4 పాఠ్యభాగమునకు అనువాదము

అటుపిమ్మట తన భార్య, ముగ్గురు కుమారులతో కలిసి కేశవదాసు అను బ్రాహ్మణుడు ప్రవేశించెను. వారి వెనుకనే ఘటోత్కచుడు కూడా ప్రవేశించెను.

బ్రాహ్మణుడు –

ఓయీ! ఇతడు ఎవడో కదా ? కోమలమైన లేత సూర్యుని యొక్క కిరణముల వలే వికీర్ణమైన కేశములు కలవాడు, కనుబొమ్మల సమీపమున ప్రకాశించుచున్న కాంతివంతమైన విశాలమైన కన్నులు కలవాడు, కంఠమునందు సూత్రము కలిగిన వాడు, మెరుపుతో కూడిన మేఘము వలే ప్రళయకాలము నందలి పరమశివుని యొక్క రూపముతో సమానమైన రూపము కలవాడు అయిన ఇతడు ఎవడో కదా.

ప్రథమ పుత్రుడు – ఓ తండ్రీ! ఇతను ఎవరో కదా. ఇతడు సూర్యచంద్రులను రెండు గ్రహములతో సమానమైన కాంతిగల నేత్రములు కలవాడు, బలిష్టమైన విశాలమైన వక్షస్థలము కలవాడు, బంగారము వంటి పచ్చని జుట్టు కలవాడు, పచ్చని పట్టు వస్త్రములు ధరించినవాడు, చీకటి సమూహము వంటి వర్ణము కలవాడు, ముందుకు వచ్చిన తెల్లని దంతములు కలవాడు, లోపల అంతర్లీనమైన చంద్రలేఖ కలవాడు, నీరు గర్భమునందు కలిగిన కొత్త మేఘము వంటివాడై ఉన్నాడు.

ద్వితీయపుత్రుడు – ఇతడు ఎవడు? ఏనుగు యొక్క దంతముల వంటి దంతములు కలవాడై, హలమువంటి ఆకారము గల ముక్కుగలవాడు, ఏనుగు తొండము వంటి బాహువులు కలవాడు, నీలమేఘము వంటి రంగు కలవాడు, హోమము చేయబడిన అగ్ని వలె ప్రకాశించుచున్నవాడు, అరివీరభయంకరుడై ఎవడు త్రిపురాసురుల నగరములను నాశనము చేసిన శివుని యొక్క క్రోధము వలె ఎదుట నిలిచి ఉన్నాడో, అతడు ఎవడు?

తృతీయపుత్రుడు – ఓ తండ్రీ! ఇతడెవడో మనలను బాధించుచున్నాడు కదా. ఇతడు పర్వతాధిపతులకు వజ్రపు దెబ్బవంటివాడు, సమస్త విహంగములకు అనగా పక్షులకు డేగవంటివాడు, లేళ్ళసమూహములకు సింహము వంటి వాడు, పురుషరూపమును దాల్చినటు వంటి మృత్యువువలే ఉన్నాడు.

బ్రాహ్మణి – ఆర్యపుత్రుడా! (పూజ్యుడా) మనలను పీడించుచుచున్న ఇతడెవడు?

ఘటోత్కచుడు – ఓయీ బ్రాహ్మణుడా! నిలువుము నిలువుము. భయపడుచున్న భార్యపుత్రులను రక్షించుటకు శక్తి లేనివాడవైన ఓ బ్రాహ్మణుడా! నా వలన కలిగిన భయముచే, పోయిన ధైర్యము కలవాడవై, గరుత్మంతుని యొక్క రెక్కలగాలిచే పెరిగిన కోపమను అగ్ని కలిగిన భార్యతో కూడి బాధపడుతున్న భయంకరమైన సర్పమువలే వెళుచున్నావేమి ? ఓ బ్రాహ్మణుడా! భయపడవలదు. భయపడవలదు.

బ్రాహ్మణుడు – ఓయీ బ్రాహ్మణీ! భయమును పొందవలదు. పుత్రులారా! భయమును పొందవలదు. ఇతని యొక్క మాట వివేకముతో కూడినది కదా.

ఘటోత్కచుడు – అయ్యో ఎంత కష్టము. ఉత్తములైన బ్రాహ్మణులు భూలోకం నందు ఎల్లప్పుడూ అంతటా పూజింపదగిన వారిని నేను ఎరుగుదును. కానీ ఇప్పుడు ఈ చేయకూడని పని కూడా నా తల్లి యొక్క ఆదేశము వలన సందేహమును వదిలి చేయవలసి వచ్చినది.

బ్రాహ్మణుడు – ఓయీ బ్రాహ్మణి! ఈ అరణ్యమంతయు రాక్షసులతో నిండియున్నది, జాగ్రత్తగా వెళ్ళవలయునని జలతపస్సు చేయుచున్న మహర్షి చేత చెప్పబడిన విషయము నీకు గుర్తు లేదా. అటువంటి ప్రమాదమే ఇప్పుడు సంభవించినది.

బ్రాహ్మణి –

పూజ్యులైన మీరు ఇప్పుడు మధ్యస్థుని వలే కనబడుతున్నారు.

బ్రాహ్మణుడు – మంద బాగ్యుడనైన నేను ఇప్పుడు ఏమి చేయగలను?

బ్రాహ్మణి – ఎవరికైనను వినపడు విధముగా గట్టిగా అరిచెదమా

ప్రథమపుత్రుడు – అమ్మా! ఎవరిని ఉద్దేశించి అరిచెదము? ఈ అడవి శూన్యమైన జనములతో కూడినది. చీకటిసముదాయము యొక్క కాంతి కలిగిన పర్వత సమూహము లచే ఆవరింపబడిన దిక్కుల మార్గము కలది. పక్షులచేతను, మృగముల చేతను నిండిన మధ్యభాగము కలది. ఇటువంటి ఈ అడవి ధైర్యవంతులకు, పరాక్రమవంతులకు నివసించుటకు యోగ్యమైనది.

బ్రాహ్మణుడు – బ్రాహ్మణి! భయమును పొందవలదు. భయపడవలదు.ధైర్యవంతులకు నివాసయోగ్యమైనది ఈ అరణ్యమని విని నా భయము పోయినట్లున్నది. ఇక్కడకు సమీపముననే పాండవుల యొక్క ఆశ్రమము కలదని భావించుచున్నాను. ఈ పాండవులు యుద్ధమును చేయుటయందు ఆసక్తి కలవారు. రక్షణ కోరివచ్చిన వారియందు అమితమైన వాత్సల్యము గలవారు. దుఃఖితులయందు, దీనులయందు పక్షపాతము కలవారు. అనేక సాహస కృత్యములను చేసినవారు. ఇటువంటి దుర్మార్గమైన చేష్టలు కలిగిన వారిని తగిన విధముగా శిక్షించుటకు సమర్థులు.

ప్రథమపుత్రుడు – తండ్రీ! పాండవులు అక్కడ లేరని తలచుచున్నాను.

బ్రాహ్మణుడు – కుమారుడా! ఈ విషయము నీవు ఎట్లు ఎరుగుదువు?

ప్రథమపుత్రుడు – ఆ ఆశ్రమము నుండి వచ్చిన ఒక బ్రాహ్మణుని ద్వారా శతకంభమను యజ్ఞమునందు పాల్గొనుటకు దౌమ్యమహర్షి యొక్క ఆశ్రమమునకు వెళ్ళిరి అని వింటిని.

బ్రాహ్మణుడు – అయ్యో! హతులమైతిమి కదా.

ప్రథమపుత్రుడు – తండ్రీ! అందరూ వెళ్లలేదు. ఆశ్రమమును రక్షించుటకు మధ్యముడైన భీముడు అచటనే ఉంచబడినాడు కదా.

బ్రాహ్మణుడు – అట్లయిన పాండవులందరూ ఆశ్రమమున ఉన్నట్లే.

ప్రథమపుత్రుడు – ఆ భీమసేనుడు కూడా ఈ సమయమున వ్యాయామము చేయుటకొరకు దూరప్రదేశమున ఉన్నాడని వినబడుచున్నది. బ్రాహ్మణుడు – అయ్యో! హతశులమైతిమి. సరే కానిమ్ము కుమార! ఇతనినే ఆశ్రయించెదను గాక.

ప్రథమపుత్రుడు – శ్రమ పడవలసిన అవసరం లేదు. బ్రాహ్మణుడు – ఓ కుమారుడా! విడుదల కొరకు చేయునది ప్రార్థన కదా. కానిమ్ము. చూచెదను. ఓ పురుషుడా! మాకు విముక్తి కలదా ? ఘటోత్కచుడు – తప్పక విముక్తి కలదు. కానీ ఒక షరతుపై.

బ్రాహ్మణుడు – ఆ షరతు ఏమిటి?

ఘటోత్కచుడు – నాకు పూజ్యురాలైన తల్లి కలదు. నాయనా కుమారా! ఉపవాసానంతరము నా కొరకు ఈ అరణ్యమున ఒక మనిషిని తీసుకుని రావలెను అని నన్ను ఆదేశించి పంపినది. నీవు నా కంటపడితివి. శీలాదిగుణములతో ప్రకాశించుచున్న నీ భార్యతోను, ఇద్దరు కుమారులతోనూ కలవడవై విముక్తిని పొందగోరినచో బలాబలములను తెలుసుకొని ఒక కుమారుని విడిచిపెట్టుము. బ్రాహ్మణుడు – అయ్యో! ఓ రాక్షసుడా! నేను అబ్రాహ్మణుడనా? బ్రాహ్మణుడైన, శాస్త్రజ్ఞానమును కలిగినవాడైన, విద్యావంతుడైన, వృద్ధుడైన నేను శీలాది గుణములతో కూడిన కుమారుని మానవులను చంపి భుజించు రాక్షసులకు ఇచ్చి ఏ విధముగా సుఖమును పొందగలను ? ఘటోత్కచుడు – ఓయీ బ్రాహ్మణశ్రేష్ఠుడా! ఒక పుత్రుని నీవు విడవకపోయినచో క్షణకాలములోనే సకుటుంబముగా నాశనము పొందగలవు.

బ్రాహ్మణుడు – బ్రాహ్మణీ! ఇదియే నా నిశ్చయము. వార్ధక్యముచే శిథిలమైన, కృతకృత్యమైన, విధిపూర్వకముగా సంస్కరింపబడిన నా ఈ దేహమును పుత్రులను కోరినవాడనై, రాక్షసుడనే అగ్ని యందు ఏ విధముగా హోమము చేయగలను ?

బ్రాహ్మణి – పూజ్యుడా! ఈ విధముగా చేయవలదు. భర్తయే ధర్మముగా కలది కదా పతివ్రత యనగా. ఫలమను పొందిన ఈ శరీరముచే పూజ్యులైన స్వామిని, వంశమును కూడా రక్షించు కొనుటకు ఇష్టపడుచున్నాను.

ఘటోత్కచుడు – పూజ్యురాలైన నా తల్లికి స్త్రీ జనము అభిమతము కాదు కదా. బ్రాహ్మణుడు – నేను నిన్ను అనుసరించెదను. ఘటోత్కచుడు – వృద్ధుడవైన నీవు తొలగిపొమ్ము.

ప్రథమపుత్రుడు – ఓ తండ్రీ! నేను కొంచెము చెప్పదలచితిని. బ్రాహ్మణుడు – వేగముగా చెప్పుము.

ప్రథమపుత్రుడు – నా ప్రాణములతో పెద్దలయొక్క ప్రాణములను రక్షించుటకు ఇష్టపడుతున్నాను. ఈ వంశమును రక్షించుటకొరకు తండ్రీ నీవు నన్ను విడిచిపెట్టుము.

ద్వితీయపుత్రుడు – పూజ్యుడా! ఈ విధముగా పలకవద్దు. లోకమునందు, వంశమునందు జేష్ఠపుత్రుడే శ్రేష్ఠమైనవాడు. తండ్రికి కూడా అమితముగా ఇష్టమైనవాడు. అందువలన నేనే తండ్రి వ్యవహారమును స్మరించుచూ ఈ రాక్షసునితో వెళ్లగలను.

తృతీయపుత్రుడు – ఆర్య! ఈ విధముగా పలకవద్దు. జ్యేష్ఠసోదరుడు తండ్రితో సమానుడని మహర్షులచే చెప్పబడినది కదా. అందువలన నేను పెద్దల ప్రాణములను రక్షించుటకు ఈ రాక్షసునితో వెళ్ళుటకు అర్హుడనగుచున్నాను.

ప్రథమపుత్రుడు – నాయనా! ఈ విధముగా పలకవద్దు. ఆపదను పొందిన తండ్రి జ్యేష్ఠకుమారుని చేతనే తరింపబడుచున్నాడు. అందువలన పెద్దల ప్రాణములను రక్షించుటకు నేనే వెళ్ళగలను.

బ్రాహ్మణుడు – అత్యంత ప్రియుడైన, ఇష్టుడైన జ్యేష్ఠపుత్రుని వదులుటకు నేను అసమర్థుడను.

బ్రాహ్మణి – ఏ విధముగా పూజ్యుడైన స్వామి జేష్ఠకుమారుని ఇష్టపడుతున్నాడో, అదేవిధముగా నేను కూడా నా కనిష్ఠకుమారుని ఇష్టపడుతున్నాను.

ద్వితీయపుత్రుడు – తల్లితండ్రులకు ఇష్టము లేనివాడనైన నేను ఇప్పుడు ఎవరికి ఇష్టమైనవాడను కాగలను ?

ఘటోత్కచుడు – నేను సంతృప్తుడనై ఉన్నాను. త్వరగా రమ్ము.

ద్వితీయపుత్రుడు – పెద్దల ప్రాణములు నా ప్రాణములచే రక్షింపబడుచున్నవి. నేను ధన్యుడను. ఎట్లనగా మహత్తరమైన బంధుప్రేమ కన్నా, శరీరమునందలి ప్రేమ నీచమైనది కదా.

ఘటోత్కచుడు – ఆహా ఈ బ్రాహ్మణ బ్రహ్మచారి యొక్క బంధు ప్రేమ ఎంత గొప్పది కదా!

ద్వితీయపుత్రుడు – ఓ తండ్రీ! నేను నమస్కరించుచున్నాను. బ్రాహ్మణుడు – పెద్దలయందు వాత్సల్యము కలవాడా! నీ ప్రాణములతో పెద్దలయొక్క ప్రాణములను రక్షించి, పాపాత్ములకు పొందశక్యము కాని బ్రహ్మలోకమును పొందుము.

ద్వితీయపుత్రుడు – అనుగ్రహించబడితిని. తల్లీ! నేను నీకు నమస్కరించుచున్నాను. బ్రాహ్మణి – నాయనా చిరంజీవివై వర్ధిల్లుము. చిరకాలము జీవించుము.

ద్వితీయపుత్రుడు – అనుగ్రహించబడితిని. పూజ్యుడా! జేష్ఠ సోదర! నమస్కరించుచున్నాను.

ప్రథమపుత్రుడు – శుభకరమైన గుణములతో కౌగిలింపబడిన వాడవై నన్ను ఆలింగనము చేసుకొనుము. ఈ భూమి నీ కీర్తితో కౌగిలించుకొన బడినది కాగలదు.

ద్వితీయపుత్రుడు – అనుగ్రహించబడితిని.

తృతీయపుత్రుడు – పూజ్యుడా నమస్కరించుచున్నాను. ద్వితీయపుత్రుడు – శుభము కలుగుగాక.

తృతీయపుత్రుడు – అనుగ్రహించబడితిని.

ద్వితీయపుత్రుడు – ఓ పురుషుడా! నేను కొంచెము చెప్పదలుచుకొనుచున్నాను.

ఘటోత్కచుడు – వేగముగా చెప్పుము.

ద్వితీయపుత్రుడు – ఈ అరణ్యము మధ్యలో జలాశయము వలే కనిపించినది. అక్కడ పరలోకమునకు సంసిద్ధుడైన నేను నా దాహశాంతిని కలిగించుకొనెదను.

ఘటోత్కచుడు – గొప్ప నిశ్చయముగలవాడా! వెళ్ళు నా తల్లికి ఆహారసమయము దాటుచున్నది. వేగముగా రమ్ము.

ద్వితీయపుత్రుడు – అత్యంత మనోహరమైన మూడు శిఖరములు గల నా వంశమను పర్వతము, ఇప్పుడు మధ్యశిఖరము నాశనమగుటచే నా మనస్సును మిక్కిలి బాధించుచున్నది.

బ్రాహ్మణుడు – నాయనా కుమారా! యవ్వనవయస్సునకు అనుకూలమైన సౌందర్యం కలవాడు, విధి పూర్వకమైన వేదాధ్యయనమునందు లగ్నమైన బుద్ధి కలవాడు, గజరాజు యొక్క దంతములచే విరువబడిన పుష్పించిన వృక్షము వలే ఇక్కడ నీవు ఏ విధముగా వినాశనము పొందుచున్నావు? ఘటోత్కచుడు – బ్రాహ్మణ బ్రహ్మచారి ఆలస్యము చేయుచున్నాడు కదా. నా తల్లికి భోజన సమయము దాటుబోవుచున్నది. ఇప్పుడు ఏమి చేయవలెను. ఆ తెలిసినది. ఓయీ బ్రాహ్మణుడా! నీ పుత్రుడు పిలవబడునుగాక. బ్రాహ్మణుడు – అయ్యో! నీ యొక్క మాట రాక్షసుల మాటకంటే క్రూరమైనది కదా.

ఘటోత్కచుడు – ఏమి! ఈ బ్రాహ్మణుడు కోపగించుచున్నాడా. ఓయీ బ్రాహ్మణ! క్షమించు. నీవు నన్ను క్షమించుము. ఇది నా స్వభావదోషము. నీ కుమారుని నామధేయమేమి?

బ్రాహ్మణుడు – ఇది కూడా వినుటకు సాధ్యమైనదా? ఘటోత్కచుడు – ఓ బ్రాహ్మణకుమార! నీ సోదరుని నామధేయమేమి?

ప్రథమపుత్రుడు – తపస్వి మధ్యముడు.

ఘటోత్కచుడు – మధ్యముడు అనునది ఇతనికి తగినదియే. నేనే అతనిని పిలిచెదను. ఓ మధ్యముడా! మధ్యముడా! వేగముగా రమ్ము.

(అంతట భీమసేనుడు ప్రవేశించును)

భీమసేనుడు – ఓయీ! ఎవరిది ఈ స్వరము? అనేక పక్షుల యొక్క ధ్వనులతో కూడిన, వృక్షములతో దట్టమైన బాగా కిక్కిరిసి ఉన్న ఈ అరణ్యమున ఈ శబ్దము బిగ్గరగా ధ్వనించుచున్నది. మనసునకు బాధను కలిగించుచున్నది. అర్జునుని యొక్క స్వరమునకు బాగా సమానమైనది కదా.

ఘటోత్కచుడు – ఈ బ్రాహ్మణ బ్రహ్మచారి మిక్కిలి ఆలస్యము చేయుచున్నాడు కదా. నా తల్లికి ఆహారసమయము దాటుచున్నది. ఇప్పుడు ఏమి చేయవలెను ? తెలిసినది. బిగ్గరగా శబ్దం చేసి పిలిచెదను. ఓ మధ్యముడా! ఓ మధ్యముడా! వేగముగా రమ్ము.

భీమసేనుడు – ఓయీ! ఈ అరణ్యమునందు నాయొక్క వ్యాయామమునకు విఘ్నము కలిగించుచూ మధ్యముడు అని పిలుచుచున్న ఇతడు ఎవడో కదా. కానిమ్ము. పరిశీలించెదను. (వెనుకకు తిరిగి చూసి) ఔరా! ఇతడు చూడదగినవాడే.

ఇతడు సింహముయొక్క వదనము వంటి వదనము కలవాడై, సింహము యొక్క దంతముల వంటి దంతములు కలవాడై, మోహమును కలిగించు నేత్రములు కలవాడై, మనోహర మైన గంభీరమైన కంఠస్వరము కలవాడై, పింగళవర్ణముగల కనుబొమ్మలను కలవాడై, డేగ యొక్క ముక్కు వంటి ముక్కు కలవాడై, గజరాజు యొక్క గండస్థలము వంటి గండస్థలము కలవాడై, మిక్కిలి పొడవైన శిథిలమైన కేశములు కలవాడై, అతి విశాలమైన వక్షస్థలము కలవాడై, వజ్రము వంటి నడుము కలవాడై, గజము వృషభము వంటి నడక కలవాడై, వ్రేలాడుతున్న బలిష్ఠమైన మూపులు గల బాహువులు కలవాడై, మిక్కిలి విస్తారమైన బలముతో కూడినవాడై రాక్షసస్త్రీకి జన్మించినవాడని, లోకైక వీరుని కుమారుడని స్పష్టముగా తెలియుచున్నది.

ఘటోత్కచుడు – బ్రాహ్మణ బ్రహ్మచారి ఆలస్యము చేయుచున్నాడు కదా. గట్టిగా పిలిచెదను. ఓ మధ్యముడా! త్వరగా రమ్ము.

భీమసేనుడు – ఓయీ! నేను వచ్చితిని.

ఘటోత్కచుడు – ఇతడు బ్రాహ్మణ బ్రహ్మచారి కాడు కదా. అహో! ఈ పురుషుడు చూడదగినవాడు కదా.

ఇతడు – సింహము యొక్క ఆకారము వంటి ఆకారము కలవాడై, బంగారపు తాటిచెట్టు వంటి బాహువులు కలవాడై, సన్నని నడుము కలవాడై, గరుత్మంతుని యొక్క రెక్కల వలే గొప్ప పార్శ్వములు కలవాడై, వికసించిన తామరరేకుల వంటి కన్నులు కలవాడై, ఇతడు విష్ణువు అయి ఉండునా, ఇక్కడకు వచ్చిన ఇతడు బంధువు వలే నా కన్నులను ఆకర్షించుచున్నాడు.

ఓ మధ్యముడా అని కదా నేను పిలుచుచున్నది.

భీమసేనుడు – అందువలననే కదా నేను వచ్చితిని.

ఘటోత్కచుడు – ఏమి నీవు కూడా మధ్యముడవా?

భీమసేనుడు – మరియొకడెవడునూ లేడు.

చంపదగని వారలలో నేను మధ్యముడను. అభిమానవంతులలో, పరాక్రమవంతులలో నేను మధ్యముడను. భూమిపై నేను మధ్యముడను. సోదరులలో (కుంతీపుత్రులలో) నేను మధ్యముడను.

ఘటోత్కచుడు – కావచ్చును.

భీమసేనుడు – పంచభూతములలో నేను మధ్యముడను. రాజులలో నేను మధ్యముడను. లోకమునందు పుట్టుకచేత మధ్యముడను. సమస్తకార్యములందు నేను మధ్యముడను.

బ్రాహ్మణుడు – మధ్యముడని చెప్పుటవలన నిశ్చయముగా ఇతడు పాండవ మధ్యముడైన భీముడై ఉండును. దర్పము వలన మృత్యువు నుండి మనలను విడిపించుటకు ఉదయించిన వాని వలె వచ్చెను.

(ప్రవేశించి)

మధ్యముడు – కమలములతో నిండిన ఈ సరస్సు నందలి కమలముల వలే ఉజ్వలమైన మరియు స్వచ్ఛమైన, పరలోకమునందు లభించని నా చేతనే నాకు ఇవ్వబడిన జలమును త్రాగితిని. (భవిష్యత్తులో తర్పణములు ఇచ్చుటకు పుత్రవిహీనుడు అయిన కారణముగా)

(సమీపించి) ఓ పురుషుడా నేను వచ్చితిని

ఘటోత్కచుడు – నీవు ఇప్పుడు వచ్చితివి కదా. ఓ మధ్యముడా ఇటు ఇటు (రమ్ము).

బ్రాహ్మణుడు –

(భీమసేనుని సమీపించి)

ఓ మధ్యమా! బ్రాహ్మణ వంశమును రక్షించుము. భీమసేనుడు – భయపడలదు. భయపడవలదు. మధ్యముడనైన నేను నమస్కరించుచున్నాను. బ్రాహ్మణుడు – వాయువువలే దీర్ఘాయుష్కుడవు కమ్ము. భీమసేనుడు – అనుగ్రహించబడితిని. పూజనీయులైన మీకు భయమెందులకు?

బ్రాహ్మణుడు – వినుము. కురువంశరాజైన ధర్మరాజుచే పూర్వము పరిపాలించబడిన కురుజాంగలమను దేశమునందు యూపగ్రామమునందు నివసించువాడను. మాఠరస గోత్రమునకు చెందినవాడను. కల్పశాఖాధ్వర్యుడను. కేశవదాసు అను పేరుగల బ్రాహ్మణుడను. ఉత్తరదిక్కు యందు ఉద్యామక గ్రామనివాసి అయిన నా మేనమామ అయిన కౌశిక గోత్రీయుడైన యజ్ఞబంధువు అను బ్రాహ్మణుడు ఉన్నాడు. అతని యొక్క పుత్రుని ఉపనయనము కొరకు సపరివారముగా వెళ్ళుచున్నాను.

భీమసేనుడు – నీయొక్క మార్గము నిర్విఘ్నమగుగాక. తరువాత– తరువాత.

బ్రాహ్మణుడు – అటు పిమ్మట ఇతడు నన్ను జలముతో కూడిన మేఘము వంటి శరీరము కలిగినవాడైన, తామరపుష్పము యొక్క రేకుల వంటి విశాలమైన నేత్రములు కలవాడైన, సింహగమనము వంటి విలాసము కలవాడైన, ముందుకు వచ్చిన దంతములు కలవాడైన, లోకమునందు పరాక్రమవంతులైన నీవంటి వారి ఎదుట కూడా భయపడనివాడైన, ఈ రాక్షసుడు భార్యాపుత్రులతో కూడిన నన్ను చంపదలచిన వాడై సమీపించినాడు.

భీమసేనుడు – అటులనా. ఇతడు బ్రాహ్మణుని మార్గమునే ఆటంకపరుచున్నాడా. కానిమ్ము. ఇతనిని దండించెదను. ఓ పురుషుడా! ఆగుము. ఆగుము.

ఘటోత్కచుడు– ఇదిగో ఆగితిని.

భీమసేనుడు – నీవు బ్రాహ్మణుని ఎందులకు కష్టపెట్టుచున్నావు? కుమారులను నక్షత్రములతో కూడిన, భార్యయను అందమైన కాంతి కలిగిన, వృద్ధుడైన బ్రాహ్మణుడనే చంద్రునకు నీవు రాహువు వలె అడ్డువచ్చితివి.

ఘటోత్కచుడు – అవును నేను రాహువునే.

భీమసేనుడు – భార్యాపుత్రులతో కూడినవాడైన, వ్యవహారమును నిర్వర్తించిన వాడైన , ఈ బ్రాహ్మణశ్రేష్ఠుడు సమస్త అపరాధములందు చంపదగని వాడగుట వలన విడవబడుగాక.

ఘటోత్కచుడు – విడువబడుటలేదు. భీమసేనుడు – (తనలో)

ఓయీ! ఇతడు ఎవని కుమారుడై ఉండును? నా సోదరులందరి యొక్క గుణములను అపహరించినవాడైన ఇతడు ఎవడు? ఇతని బాలపరాక్రమమును చూచి నేను సుభద్రా కుమారుడైన అభిమన్యుని స్మరణకు తెచ్చుకున్నాను.

ఘటోత్కచుడు – విడువబడదు. నా జనకుడు విశ్వాస పూర్వకముగా విడువుము అని దృఢముగా చెప్పినను నేను విడిచిపెట్టను. నా తల్లి యొక్క ఆదేశమును అనుసరించి నేను ఇతనిని పట్టుకుంటిని కదా. భీమసేనుడు – తల్లి ఆదేశమా. ఔరా! ఈ తపస్వి పెద్దలను సేవించువాడు కదా. నిజమే. తల్లి మానవులకు, దేవతలకు కూడా దైవము కదా. మేము కూడా తల్లి యొక్క ఆదేశమును అనుసరించి ఈ స్థితిని పొందితిమి. ఓ పురుషుడా అడుగవలసినది ఉన్నది కదా.

ఘటోత్కచుడు – అడుగుము. వేగముగా అడుగుము. భీమసేనుడు – నీ తల్లి పేరేమిటి?

ఘటోత్కచుడు – హిడింబి అను రాక్షసి. కౌరవులవంశమునకు దీపమువంటివాడైన, పరాక్రమము కలవాడయిన, భీమసేనునిచే పరిపూర్ణుడైన చంద్రునిచే ఆకాశము వలే ఏ అదృష్టవంతురాలు భర్తను కలదిగా అయినదో ఆమె నా తల్లి.

భీమసేనుడు – (తనలో) ఓ ఇతడు హిడింబ తనయుడా. ఇతనికి గర్వము తగినదే కదా. రూపములో, పరాక్రమములో, బలములో తండ్రులతో మిక్కిలి సమానమైనది. కానీ ప్రజలయందు దయలేని ఇతని మనస్సు ఎవరిని పోలినది? (బయటకు) ఓ పురుషుడా! విడువుము.

ఘటోత్కచుడు – విడువబడదు. భీమసేనుడు – ఓ బ్రాహ్మణుడా! నీ కుమారుని తీసుకొనుము. నేను ఇతనిని అనుసరించగలను.

ద్వితీయపుత్రుడు – అయ్యా! వలదు ఈ విధముగా చేయవలదు. ఇంతకుముందే పెద్దల ప్రాణములను కాపాడుటకు నా ప్రాణములు విడువబడినవి.

యువకుడవై రూపంలోనూ, గుణములోను సమర్థుడవైన నీవు ఈ భూమి మీదనే ఉండుము.

భీమసేనుడు – ఆర్యుడా! వలదు. వలదు. నేను క్షత్రియకులము నందు జన్మించినవాడను. బ్రాహ్మణులు అందరిచేత మిక్కిలి పూజింపదగినవారు కదా. అందువలన నా శరీరముచే బ్రాహ్మణశరీరమును వినిమయము చేయుటకు ఇష్టపడుతున్నాను.

ఘటోత్కచుడు – ఇతడు క్షత్రియుడా? అందుచేతనే ఇతనికి గర్వము. కానిమ్ము. ఇతనినే చంపి తీసుకుని వెళ్ళగలను. ఎవరిచే ఇతడు వారింపబడినది?

భీమసేనుడు – నాచేతనే. అయినచో ఏమి?

ఘటోత్కచుడు – ఏమి! నీ చేతనా?

భీమసేనుడు – అవును. అయినచో ఏమి?

ఘటోత్కచుడు – అయినచో నీవే రమ్ము.

భీమసేనుడు – నేను అత్యంత బలపరాక్రములు కలవాడను. నిన్ను నేను అనుసరించను. నీకు శక్తి ఉన్నచో బలాత్కారముగా తీసుకుని వెళ్ళుము. ఘటోత్కచుడు – ఏమి నీవు నన్ను ఎరుగుదువా?

భీమసేనుడు – నా కుమారుడవని ఎరుగుదును.

ఘటోత్కచుడు – ఎట్లు. ఎట్లు. నేను నీ కుమారుడనా? భీమసేనుడు – ఏమీ కోపగించుచున్నావా? క్షమించుదువు గాక. సమస్త ప్రజలు క్షత్రియులకు పుత్రశబ్దముతో చెప్పబడుచున్నారు. అందువలన నేను ఈ విధముగా పలికితిని.

ఘటోత్కచుడు – పిరికివారి ఆయుధమును గ్రహించితివి. భీమసేనుడు – నేను సత్యమును పలుకుతున్నాను. నాకు ఎటువంటి భయమును తెలియదు. నీ నుండి దానిని తెలుసుకొనుటకు ఇష్టపడుతున్నాను. భద్ర! అది ఏ రూపము కలిగినదో చెప్పుము. దాని యొక్క గుణగణములను తెలిసినవాడనై తగిన విధముగా దానిని ఆశ్రయించగలను.

ఘటోత్కచుడు – ఇదిగో నేను నీకు భయమును ఉపదేశించెదను. ఆయుధమును స్వీకరించుము.

భీమసేనుడు – ఓ ఆయుధమా! ఇదిగో దీనిని తీసుకుంటిని. ఘటోత్కచుడు – ఇది ఏమి?

భీమసేనుడు – సువర్ణ స్తంభముతో సమానమైన శత్రువులను నిగ్రహించుటయందు ఆసక్తి కలిగిన ఈ నా కుడి భుజము నాకు సహజమైన ఆయుధము.

ఘటోత్కచుడు – ఈ మాట నా తండ్రి అయిన భీమసేనునకు తగినటువంటిది.

భీమసేనుడు– ఎవరా భీముడు?భద్రుడా! నీ తండ్రి సృష్టికర్తయైన బ్రహ్మయా? పరమేశ్వరుడా? శ్రీకృష్ణుడా? దేవేంద్రుడా? శక్త్యాయుధమును ధరించిన యముడా? వీరిలో మీ తండ్రి ఎవరితో సమానుడు?

ఘటోత్కచుడు – అందరూ సమానులే.

భీమసేనుడు – ధిక్. ఇది అసత్యము.

ఘటోత్కచుడు – ఎందులకు అసత్యమునుచున్నావు? నా తండ్రిని నీవు నిందించుచున్నావా? కానిమ్ము. మిక్కిలి బరువైన ఈ వృక్షమును భూమి నుండి పెకిలించి నిన్ను కొట్టెదను.

(పెకిలించి కొట్టును)

ఏమి ఈ వృక్షము చేత కూడా చంపుటకు సాధ్యమగుటలేదా? ఇప్పుడు ఏమి చేయవలెను? తెలిసినది. ఈ పర్వత శిఖరమును పెకిలించి నిన్ను కొట్టెదను. నా చేత విసిరివేయబడిన పర్వతశిఖరము నీ ప్రాణములను తీసుకొని వెళ్ళగలదు.

భీమసేనుడు – మిక్కిలి కోపమును పొందినప్పటికీ అడవిలో పుట్టిన ఏనుగు అడవి యందు ఉన్న పెద్దపులిని ఎదిరించదు.

ఘటోత్కచుడు – (కొట్టి) ఏమి దీని చేత కూడా చంపుటకు సాధ్యమగుటలేదు. ఏమి చేయవలెను. సరే కానిమ్ము. ఆ తెలిసినది.

భీమసేనుని యొక్క కుమారుడను, వాయువు యొక్క పౌత్రుడను నేను. నీవు ఇప్పుడు బాగా సంసిద్ధుడవై ఉండుము. బాహుయుద్ధమునందు నాతో సమానుడైనవాడు ఎవడును లేడు.

(అని ఇద్దరు పరస్పరము యుద్ధము చేయుదురు) ఘటోత్కచుడు – (భీమసేనుని బంధించి)

నా బాహువులపరాక్రమమును తిరస్కరించి, దృఢమైన తాళ్లచేత బంధింపబడిన ఏనుగు వలే నా బాహువులచే బంధింపబడిన వాడవై నీవు ఇప్పుడు ఎక్కడకు వెళ్లగలవు?

భీమసేనుడు – (తనలో) ఎట్లు ఇతనిచే నేను బంధింపబడితిని. ఓ సుయోధనుడా! నీ శత్రుపక్షము వృద్ధిచెందుచున్నది కదా. రక్షించుకొనువాడవు కమ్ము. (బయటకు) ఓ పురుషుడా! సంసిద్ధుడవు కమ్ము.

ఘటోత్కచుడు – సరే సంసిద్ధుడనగుచున్నాను. భీమసేనుడు – (బాహుబంధనములను వదిలించుకొని) ఓ పరాక్రమంతుడా! బలగర్వమును విడువుము. నీ శక్తిని పరిశీలించుకొనుము. మల్లయుద్ధము నందు నాకు అలసట లేదు కదా.

ఘటోత్కచుడు – ఏమి! దీనిచేత కూడా చంపుటకు సాధ్యము కాలేదా. ఇప్పుడు ఏమి చేయ సవలెను? తెలిసినది. నా తల్లి యొక్క అనుగ్రహము చేత లభించిన మాయాపాశము కలదు. ఆ మాయాపాశముతో ఇతనిని బంధించి తీసుకొని వెళ్లెదను. జలము ఎక్కడ? ఓ పర్వతమా! నీరు కావలెను. ఆహా! నీరు స్రవించుచున్నది. (ఆచమనము చేసి, మంత్రమును జపించి) ఓ పురుషుడా! మాయాపాశముచే బంధింపబడిన నీవు వివశుడవై, నన్ను అనుసరించెదవుగాక. తాళ్ళచే బంధింపబడిన ఉత్సవమునందు ఇంద్రధ్వజము వలే ప్రకాశించుచున్నావు.

(అని మాయతో బంధించును) భీమసేనుడు – ఏమి! మాయాపాశముచే బంధింపబడితిని. ఇప్పుడు ఏమి చేయగలవాడను? సరే. కానిమ్ము. పరమేశ్వరుని అనుగ్రహముచే లభించిన మాయాపాశమోక్ష మంత్రము కలదు. ఆ మంత్రమును జపించెదను. నీరు ఎక్కడ? ఓ బ్రాహ్మణ కుమారుడా! ఆ కమండలములోనున్న నీటిని తీసుకొని రమ్ము.

బ్రాహ్మణుడు – అయ్యా! ఇవిగో నీరు.

(భీమసేనుడు ఆ నీటితో ఆచమనం చేసి మంత్రమును జపించి మాయను విడిపించుకొనును)

ఘటోత్కచుడు – అయ్యో! పాశము పడిపోయినది. ఇప్పుడు ఏమి చేయవలెను? కానిమ్ము. ఓ పురుషుడా! ఇంతకు ముందు చేసిన వాగ్దానమును స్మరింపుము. భీమసేనుడు – వాగ్దానమా. అవును. గుర్తుకు వచ్చినది. ముందు నీవు వెళ్ళుము.

(ఇద్దరూ వెళ్ళుదురు)

బ్రాహ్మణుడు – కుమారులారా! ఏమి చేసెదము? ఈ భీమసేనుడు వెళ్ళుచున్నాడు. ప్రజ్వలించుచున్న, అతిభయానకమైన రూపము కలిగిన, భయంకరమైన బాహు బలముతోనూ, పరాక్రమముతోను కూడిన ఈ రాక్షసుని ఓడించి ఈ భీమసేనుడు జడివానను త్వరగా వదిలించుకొని విలాసముగా వెళుతున్న గొప్ప ఎద్దు వలె మెల్లమెల్లగా వెళుతున్నాడు.

ఘటోత్కచుడు – ఇక్కడనే ఆగుము. నీ యొక్క రాకను నా తల్లికి నివేదించెదను. భీమసేనుడు – అటులనే వెళ్ళుము.

(ఘటోత్కచుడు తల్లిని సమీపించి) అమ్మా! నీకు నమస్కరించుచున్నాను. నేను ఘటోత్కచుడను. చాలా కాలము నుండి కోరుచున్న నీ యొక్క ఆహారము కొరకు మానవుని తీసుకుని వచ్చితిని.

హిడింబ – (ప్రవేశించి) నాయనా కుమారా!చిరకాలము జీవించుము. ఎటువంటి మానవుని తీసుకునివచ్చితివి?

ఘటోత్కచుడు – అమ్మా! మాటల చేతనే మానవుడు. పరాక్రమము చేత కాదు. హిడింబి – బ్రాహ్మణుడా?

ఘటోత్కచుడు – అమ్మా! కాదు. బ్రాహ్మణుడు కాదు.

హిడింబి – అయిన ముసలివాడా?

ఘటోత్కచుడు – ముసలివాడునూ కాదు.

హిడింబి – మరి బాలుడా? ఘటోత్కచుడు – బాలుడునూ కాదు.

హిడింబి – నేను ప్రత్యక్షముగా చూసేదను.

(ఇద్దరును నడుచుచుందురు)

హిడింబి – (భీమసేనుని చూచి) ఈ మానవుని తెచ్చితివా? ఘటోత్కచుడు – తల్లీ! పూజనీయురాలా! ఇతడు ఎవడు?

హిడింబి– మనకు దైవము కదా! ఘటోత్కచుడు – ఎవరికి దైవము?

హిడింబి – నీకునూ నాకునూ కూడ.

ఘటోత్కచుడు – నమ్మకము ఏమి?

హిడింబి – ఇదిగో ఋజువు. ఆర్యపుత్రులకు జయము కలుగుగాక.

భీమసేనుడు – (చూచి) ఎవరు ఈమె?హిడింబా దేవియా ?

రాజ్యభ్రష్టులమైన, దట్టమైన మహారణ్యమునందు సంచరించుచున్న, మా సంతాపము దయ కలిగిన నీచే పోగొట్టబడినది కదా. హిడింబా ఏమిటిది.

హిడింబి – (చెవిలో) ఆర్యపుత్రుడా! ఇదే విషయము.

భీమసేనుడు – జాతిచేతనే నీవు రాక్షసివి, కానీ సదాచారముతో కాదు.

హిడింబి – నాయనా కుమారా! పిచ్చివాడా! తండ్రికి నమస్కరించుము.

ఘటోత్కచుడు – పూర్వము నేను అజ్ఞానము వలన మీకు నమస్కరించలేదు. ఈ నా పుత్రాపరాధమును క్షమించుము. ఓ తండ్రీ! కౌరవులను అడవికి దావాగ్నియగు ఘటోత్కచుడను నేను నమస్కరించుచున్నాను. పుత్రుని యొక్క చపలత్వమును క్షమించుటకు తగియున్నావు.

భీమసేనుడు – రమ్ము పుత్రుడా దగ్గరకు రమ్ము. నీ చేత చేయబడిన అపరాధము క్షమించబడినది.

(ఆలింగనము చేసుకొని)

ఇతడు కౌరవులను అరణ్యమునకు దావాగ్నిమంటివాడు. తండ్రుల మనసు పుత్రుల యందు మిక్కిలి మక్కువ కలిగినవి కదా. కుమారా! మిక్కిలి బలపరాక్రమములు కలిగినవాడవగుము. ఘటోత్కచుడు – అనుగ్రహించబడితిని.

బ్రాహ్మణుడు – ఓ అటులనా? ఇతడు భీమసేనుని పుత్రుడైన ఘటోత్కచుడా.

భీమసేనుడు – కుమారా! పూజనీయుడైన, బ్రాహ్మణోత్తముడైన కేశవదాసుకు నమస్కరింపుము. ఘటోత్కచుడు – అటులనే తండ్రీ! పూజ్యుడా! నేను నీకు నమస్కరించుచున్నాను.

బ్రాహ్మణుడు – నీ తండ్రితో సమానమైన గుణములు, కీర్తి కలవడవగు గాక.

ఘటోత్కచుడు – అనుగ్రహించబడితిని. బ్రాహ్మణుడు – ఓ వృకోదరుడా! మా వంశము రక్షింపబడినది. నీ వంశము కూడా ఉద్ధరింపబడినది. ఇక మేము పోయి వచ్చెదము.

భీమసేనుడు – మీ అనుగ్రహము వలన ఇది అంతయు శుభము అయ్యెను. మా ఆశ్రమము దగ్గరలోనే ఉన్నది. అక్కడ కొంచెము విశ్రమించి వెళ్ళుము. బ్రాహ్మణుడు – జీవనప్రదానముచేతనే మాకు ఆతిథ్యము ఇవ్వబడినది. అందువలన ఇక మేము పోయి వచ్చెదము.

భీమసేనుడు – మీరు సకుటుంబముగా వెళ్ళుదురుగాక. పునర్దర్శనము కలుగుగాక.

బ్రాహ్మణుడు – అటులనే. మంచి సంకల్పము.

భీమసేనుడు – ఓ హిడింబా! ఇటు రమ్ము. కుమారుడా ఘటోత్కచుడా! ఇటు రమ్ము. పూజనీయుడైన కేశవదాసును ఆశ్రమము వరకు సగౌరవముగా సాగనంపెదము.

నదులకు ఏ విధముగా సముద్రము ఆశ్రయమో, ఆహుతులకు అగ్ని ఏ విధముగా ఆశ్రయమో, ఇంద్రియములకు మనసు ఏ విధముగా ఆశ్రయమో, అదే విధముగా పూజనీయుడైన శ్రీమహావిష్ణువు మనకు ఆశ్రయుడు. మనందరకు ప్రభువగుచున్నాడు.

(అందరూ నిష్క్రమించిరి)

మధ్యమవ్యాయోగము రూపకము సమాప్తము

2 – 5 **निबन्धप्रश्नाः** - నిబంధప్రశ్నలు

1. मध्यमव्यायोग रूपकस्य कथासारं लखत।

మధ్యమవ్యాయోగ రూపకస్య కథాసారం లిఖత.

2. भीमघटोत्कचयोः शीलं लखत।

భీమఘటోత్కచయోః శీలం లిఖత.

3. केशवदासस्य कुटुम्बः कथं भीमेन अभरक्षतः**?**
కేశవదాసస్య కుటుంబః కథం భీమేన అభిరక్షితః?

समाधानम् - సమాధానము

కవిపరిచయము - "काव्येषु नाटकं रम्यम् " కావ్యములలో నాటకము రమ్యమైనది.

"नाटकान्तं हि साहित्यम् " సాహిత్యము నాటకాంతమైనది. అని లక్షణశాస్త్రమునందు నిపుణులైనవారు ముక్తకంఠముతో పలుకుతున్నారు. దృశ్య కావ్య పరంపర యందు నాటకము దశవిధ రూపక ప్రభేదములలో మొట్టమొదటిది. ప్రపంచనాటక సాహిత్యమునందు సంస్కృత నాటక సాహిత్యము మిక్కిలి విస్తృతమైనది, అత్యంత ప్రాచీనమైనదిగా భాసించుచున్నది. సంస్కృతనాటకసాహిత్యము నందు అనేక విధములైన అమూల్యమైన నాటకరత్నములు ఉన్నవి. వాటియందు మధ్యమవ్యాయోగము విశిష్టమైన స్థానమును అలంకరించుచున్నది. మధ్యమవ్యాయోగము యొక్క రచయిత భాసమహాకవి సంస్కృత నాటక సాహిత్యం యొక్క మొట్టమొదటి నాటక కర్త అని శ్రద్ధాపూర్వకముగా, సాదరముగా ఎల్లప్పుడూ అందరిచేత స్మరించబడుచున్నది. అటువంటి ఆ భాసమహాకవి కవికులగురువు కాళిదాసు మహాకవి కంటే, అష్టాధ్యాయిని రచించిన పాణిని మహర్షి కంటే, నాట్యశాస్త్రరచయిత అయిన భరతముని కంటే ప్రాచీనుడని చరిత్రకారులు ప్రామాణికముగా, ఉదాహరణపూర్వకంగా నిరూపించినారు. మహాకవి భాసుడు మొట్టమొదటి శతాబ్దమునకు చెందిన వాడు అని పండితుల యొక్క అభిప్రాయము.

భాసుని నాటకములు –1906 సంవత్సరంలో కేరళ రాజ్యమున జన్మించినటువంటి మహామహోపాధ్యాయ బిరుదాంకితులైన, పూజ్యులైన టి.గణపతిశాస్త్రి మహోదయులు తిరువనంతపురం నగరము నుండి "భాసనాటకచక్రమ్" అనే శీర్షికతో భాసుని యొక్క నాటకరాశిని ప్రకాశింపచేశారు. ఇందులో 13 నాటకములు భాసుని పేరుతో ప్రామాణికముగా సయుక్తిగా నిరూపించబడినవి.

ఈ భాసుని యొక్క 13 నాటకములు ఇతివృత్తభేదమును బట్టి అయిదు విధములు.

1. చారుదత్తము

ఈ విధముగా భాసమహాకవి యొక్క రూపకములు వైవిధ్యభరితములై, రంగమంచమునందు ప్రదర్శనకు యోగ్యములైనవై, సహృదయులైనటువంటి వారిని ఆనందింపచేయునవిగా ప్రకాశించుచున్నవి.

వ్యాయోగము – దాని లక్షణములు - ప్రస్తుత పాఠ్యభాగము మధ్యమ వ్యాయోగమను నాటకము దశవిధరూపక ప్రభేదములలో ప్రథమ ప్రభేదమను నాటకములో చేరినది. ఆలంకారికుల చేత నాటకలక్షణము సంగ్రహముగా చెప్పబడినది.

"వస్తు – నేతా – రసస్తేషాం భేదకః" నాటకమునందు ఇతివృత్తము ప్రఖ్యాతమైనది, ప్రసిద్ధమైనది. నాయకుడు ధీరోదాత్తగుణములతో అనగా ఆదర్శమైన గుణములతో కూడినవాడు, అమితపరాక్రమవంతుడు. నాటకములో వీరరసము లేక శృంగారసము ప్రధానమైనదిగా (అంగిరసము) ఉండవలెను. మిగిలిన రసములు అంగములుగా ఉండవలెను.మూలకథయందు కథానాయకుని యొక్క శీలమునకు గాని ,ప్రధాన రసమునకు గాని భంగము కలిగించు విషయములను వదిలిపెట్టి లేదా మరియొక విధముగా కథను మార్చవచ్చును.

సుదీర్ఘ ప్రయాణము, సంగ్రామము అనగా యుద్ధము, సంహారము, రాజ్యదేశాదుల విప్లవము, భోజనస్వీకరణము, స్నానకరణము, వస్త్రధారణము, సంభోగము, రతిక్రీడ మొదలైన దృశ్యములు వేదిక మీద ప్రత్యక్షముగా నాటకములో ప్రదర్శించరాదు. నాటకము ఐదు అంకముల కంటే తక్కువగా ఉండరాదు. పది అంకముల కంటే పెద్దదిగా ఉండరాదు.

ఘటోత్కచుడు కేశవదాసుని బంధించుట –కేశవదాసు అను పేరుగల బ్రాహ్మణుడు తన ముగ్గురు కుమారులతోనూ భార్యతోనూ కలిసి యజ్ఞబంధువు కుమారుని యొక్క ఉపనయన కార్యక్రమమును గూర్చి అడవిమార్గము గుండా వెళ్ళుచుండెను. ఘటోత్కచుడు తన తల్లి అయినటువంటి హిడింబ ఉపవాసము అయిన పిమ్మట తీసుకొనవలసిన ఆహార నిమిత్తమై ఒక మానవుని ఆహారముగా తీసుకుని వచ్చుటకు తన తల్లిచేత పంపబడెను. భార్యాకుమారులతో కలిసి వెళ్ళుచున్న కేశవదాసును ఘటోత్కచుడు అనుసరించెను. తన తల్లికి ఆహారముగా ఒక కుమారుని ఇవ్వమని అడిగెను.

బ్రాహ్మణదంపతులు ప్రాణత్యాగమునకు సిద్ధపడుట– మరియు కుమారులు బ్రాహ్మణుడు తన ధర్మమును చెప్పి కుటుంబమును రక్షించుటకై తానే ఆహారముగా వచ్చెదనని పలికెను. కానీ నా తల్లి వృద్ధులను స్వీకరించదు అని ఘటోత్కచుడు పలికెను. అంతట బ్రాహ్మణుని యొక్క భార్య గృహిణిగా నా భర్తను పిల్లలను కాపాడుట నా కర్తవ్యం అందువలన నేనే ఇతనికి ఆహారముగా వెళ్ళెదను అని పలికెను. నా తల్లికి స్త్రీజనము అభిమతము కాదు అని పలికెను.

కుమారులు ప్రాణత్యాగమునకు సిద్ధపడుట – అంతట పెద్ద కుమారుడు తన తల్లిదండ్రులను, సోదరులను రక్షించుట కొరకై పెద్ద కుమారునిగా ఇది నా కర్తవ్యము అని తెలిపి, తాను వెళ్ళుటకు సిద్ధపడగా, తండ్రి పెద్దకుమారుని యందు గల తన ప్రేమను వ్యక్తపరిచి, అతనిని పంపుటకు ఇష్టపడలేదు. అంతట బ్రాహ్మణుని

యొక్క భార్య ఏ విధముగా నా భర్తకు పెద్దకుమారుడు ఇష్టమో, అదేవిధముగా నాకు కనిష్ట కుమారుడు ప్రియమైనవాడు. అందువలన అతనిని నేను పంపుటకు ఇష్టపడను అని పలికెను. తల్లిదండ్రుల యొక్క ప్రేమకు నోచుకొననటువంటి, బ్రాహ్మణుడైన కేశవదాసు యొక్క మధ్యమ కుమారుడు ఘటోత్కచునికి ఆహారముగా తనను అర్పించుటకు సిద్ధపడిన వాడై జలాశయము నందు నీరు త్రాగుటకు వెళ్ళి, ఏదో కారణము చేత కొద్దిగా ఆలస్యము చేసెను. ఘటోత్కచుడు తన తల్లికి ఆహారసమయము అతిక్రమించు చున్నది అను కారణము చేత బ్రాహ్మణుని యొక్క మధ్యమపుత్రుని "ఓ మధ్యమా! ఓ మధ్యమా! త్వరగా రావలసినది" అని పిలిచెను. ఆ అరణ్యమునందే వ్యాయామకార్యనిమగ్నుడైన కుంతీపుత్రులలో మధ్యముడైన భీముడు తనను ఎవరో పిలుచుచున్నారని ఆ శబ్దము వచ్చు దిక్కును అనుసరించి వెళ్ళి, ఘటోత్కచుని సమీపమునకు వచ్చెను. **భీమఘటోత్కచుల సంవాదము –** ఘటోత్కచుడు నీవెవరు? మధ్యమా అని నీవే నన్ను పిలిచితివి కదా అని భీమసేనుడు పలుకగా నేను బ్రాహ్మణ కుమారుడైన మధ్యముని పిలిచితిని అనగా భీమసేనుడు తానే మధ్యముడని చెప్పెను. కుంతీపుత్రులలో మధ్యముడనియు, మధ్యమలోకమునందు జన్మించిన మధ్యముడనియు, రాజులలో మధ్యముడనియు, చంపదగనివారియందు మధ్యముడనియు చెప్పెను. బ్రాహ్మణుడైన కేశవదాసును అతని పరివారమును వదిలిపెట్టమని చెప్పెను. అప్పుడు ఘటోత్కచుడు ఎట్టి పరిస్థితులలో నేను వీరిని వదిలిపెట్టుటకు అంగీకరించను. ఇది నా తల్లి యొక్క ఆజ్ఞ. నా తండ్రి అయిన భీమసేనుడు చెప్పినప్పటికిని నేను వీరిని వదిలిపెట్టను. అని చెప్పెను.

భీమఘటోత్కచుల యుద్ధము – అందులకు అంగీకరించకపోగా ఘటోత్కచుడు భీమసేనునితో కలిసి యుద్ధం చేసెను. వృక్షములతోనూ, పర్వతములతోనూ బాధించెను. ద్వంద్వయుద్ధము కూడా చేసెను. మాయాస్త్రముతో బంధించెను. అయినను భీమసేనుని ఏమియూ చేయలేకపోయెను. తన కుమారుని బలపరాక్రమమునకు మిక్కిలి సంతోషించినవాడై నేనే నీ తల్లికి ఆహారముగా వచ్చెదను అని చెప్పి ఘటోత్కచుని అనుసరించుచు, ఆ అడవిలోనే సమీపములో ఉన్న హిడింబ గృహమునకు వెళ్ళెను. హిడింబ తన భర్త అయినటువంటి భీముని చూచి ఘటోత్కచుని ఉద్దేశించి భీముడు నీ తండ్రియే అని, తల్లితండ్రులు దైవముతో సమానులను పలికెను. ఘటోత్కచుడు తన అపరాధమును క్షమించమని తండ్రిని ప్రార్థించెను. బ్రాహ్మణుడైన కేశవదాసు యొక్క కుటుంబమును స్వేచ్ఛగా వారి ఇంటికి వెళ్ళుటకు అనుమతిని ఇచ్చి భీముడు వారిని పంపివేసెను. భీముడు తన భార్య కుమారులను కలిసెను. ఈ విధముగా భార్యాభర్తల సమాగమ రూపకమైన వ్యాయోగము సుఖాంతము అయ్యెను.

సందేశము – ఈ నాటకము నందు కేశవదాసు అను వృద్ధదంపతుల యొక్క, వారి పుత్రులయొక్క ప్రేమానురాగములు ఆ పుత్రుల యొక్క పితృభక్తి, భీముని యొక్క ఆర్తత్రాణ పరాయణత్వము అనగా బాధలో ఉన్న వారిని రక్షించేటువంటి గుణము, పుత్రప్రేమ, హిడింబ యొక్క పతిభక్తి, ఘటోత్కచుని యొక్క మాతృభక్తి

మొదలైన ఈ గుణములు ఆదర్శ భూతములై విద్యార్థులందరి చేత అనుసరింపబడవలెనను నీతిసందేశము ఈ నాటకము ద్వారా బోధింపబడుచున్నది.

2 – 6- सन्दर्भसहितवाक्यानि – సందర్భసహిత వాక్యాని

1– द्‍वजोत्तमाः पूज्यतमाः पृथव्याम्।

ద్విజోత్తమాః పూజ్యతమాః పృథివ్యామ్

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – ఘటోత్కచుడు తన తల్లి అయిన హిడింబకు ఉపవాస అనంతరము మానవహారమును తీసుకుని వచ్చుటకు అరణ్యమునకు వచ్చి అన్వేషించుచుండెను. కార్యార్థియై వనమార్గమున వెళుతున్న కేశవదాసు అను బ్రాహ్మణుని తల్లికి ఆహారముగా తీసుకుని వెళ్లదలచినవాడై, బ్రాహ్మణ పరివారమును చూచి బాధపడుతూ ఈ విధముగా భావించుచున్న సందర్భములోనిది.

భావము – భూలోకమున బ్రాహ్మణోత్తములు పూజింపదగినవారు కదా.

2– वनं निवासाभमतं मनस्विनाम्।

వనం నివాసాభిమతం మనస్వినామ్.

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – ఘటోత్కచుని చూసిన బ్రాహ్మణుడైన కేశవదాసు భయపడుచుండగా, అతని భార్య ఘటోత్కచుని నుండి తమను తాము రక్షించుకొనుటకు గట్టిగా అరచి ఎవరినైనను పిలిచెదమని అనెను. అప్పుడు కేశవదాసు పెద్ద కుమారుడు తన తల్లితో ఈ విధముగా పలికిన సందర్భములోనిది.

భావము – మంచి అభిమానవంతులకు, ధైర్యవంతులకు నివసించుటకు అరణ్యము యోగ్యమైనది కదా.

3– दण्डं यथार्थमह धारयितुं समर्थाः।

దండం యథార్థమిహ ధారయితుం సమర్థాః.

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – అభిమానవంతులకు, ధైర్యవంతులకు అడవి నివాసస్థానమని పెద్ద కుమారుడు చెప్పిన మాటలను విని ధైర్యమును పొందిన కేశవదాసు, పాండవులు ఈ అరణ్య ప్రాంతములోనే నివాసించుచున్నారని స్మరించుచు వారిని గూర్చి ఈ విధముగా పలికిన సందర్భములోనిది.

భావము – దుష్టులను తగిన విధముగా శిక్షించుటకు శరణాగతులైన పాండవులు సమర్థులు కదా.

4– आश्रमपरिपालनार्थमह स्थापतः कल मध्यमः।

ఆశ్రమపరిపాలనార్థమిహ స్థాపితః కిల మధ్యమః.

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – పాండవులు ఈ అరణ్యముననే నివసించుచున్నారు కనుక భయపడవలదు అని కేశవదాసు పలుకగా, అతని పెద్ద కుమారుడు పాండవులు ధౌమ్యుని ఆశ్రమమునకు శతకుంభమను యజ్ఞములో పాల్గొనడానికి వెళ్లారని పలికెను. అంతట కేశవదాసు బాధపడుచుండగా అతని పెద్ద కుమారుడు తండ్రితో ఈ విధముగా పలికిన సందర్భములోనిది.

భావము – ఆశ్రమరక్షణ కొరకు పాండవమధ్యముడు భీముడు ఇక్కడనే నియోగించబడినాడు.

5– पतिमात्रधर्मणी पतिव्रतेतिनाम।

పతిమాత్రధర్మిణీ పతివ్రతేతినామ.

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – ఘటోత్కచుడు తన తల్లికి ఆహారముగా కేశవదాసు పుత్రులలో ఒకడిని కోరగా తండ్రి కేశవదాసు తానే ఆహారముగా వచ్చెదనని పలికెను. అంతట కేశవదాసు భార్య తన భర్తతో ఈ విధముగా పలికిన సందర్భములోనిది.

భావము – పతివ్రత అనగా భర్తయే ధర్మముగా కలది కదా. అనగా భర్తను రక్షించడమే పతివ్రత ధర్మము అని భావము.

6– ज्येष्ठः श्रेष्ठः कुले लोके पतृणां च सुसंप्रयः।

జేష్ఠః శ్రేష్ఠః కులే లోకే పితౄణాం చ సుసంప్రియః.

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – కేశవదాసు పెద్ద కుమారుడు, ఘటోత్కచుని తల్లి హిడింబకు ఆహారముగా వెళ్ళుటకు సిద్ధపడినప్పుడు రెండవ కుమారుడు తన అన్నను వారించుచు ఈ విధముగా పలికెను.

భావము – ఈ లోకమునందు, వంశమునందు పెద్ద కుమారుడే శ్రేష్ఠుడైనవాడు, మాతాపితరులకు కూడా మిక్కిలి ఇష్టమైనవాడు కదా.

7– माता कल मनुष्याणां देवतानां च दैवतम्।

మాతా కిల మనుష్యాణాం దేవతానాం చ దైవతమ్.

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – కేశవదాసు కుటుంబమును వదిలిపెట్టమని భీముడు ఘటోత్కచునితో పలుకగా, నేను నా తల్లి ఆజ్ఞ పాటించుటకు వీరిని తీసుకుని వెళుతున్నాను. నా తండ్రి చెప్పినను నేను వీరిని వదలను అని పలికెను. అప్పుడు భీముడు తన మనసులో ఈ విధముగా తలచిన సందర్భములోనిది.

భావము – మనుష్యులకైనను, దేవతలకైనను తల్లి దైవముతోనే సమానము కదా.

8– जात्या राक्षसी, न समुदाचारेण।

జాత్యా రాక్షసీ, న సముదాచారేణ.

కవిపరిచయము – ఈ వాక్యము భాసమహాకవి చేత రచించబడిన "మధ్యమవ్యాయోగః" అను పాఠ్యభాగము లోనిది.

సందర్భము – ఘటోత్కచుడు భీముని తీసుకుని వెళ్లి తన తల్లికి అప్పజెప్పెను. హిడింబ భీమసేనుని తన భర్తగా గుర్తించి ఘటోత్కచుడు తమ పుత్రుడే అని రహస్యముగా భర్తతో చెప్పినది.ఆమె సముదాచారమును ప్రశంసించుచు భీముడు మనసులో తలచిన సందర్భంలోనిది.

భావము – ఈమె పుట్టుకచేత రాక్షసి గాని, సముదాచారముతో అనగా ప్రవర్తనతో రాక్షసి కాదు కదా.

2 – 7 बहुलैच्छिकप्रश्नाः – समाधानानि

బహుళైచ్ఛిక ప్రశ్నలు – సమాధానములు

1. हिडम्बा कस्य पत्नी ?

अ. दुर्योधनस्य आ. कर्णस्य

इ. भीमसेनस्य ई. दुश्शासनस्य

समा– हिडम्बा भीमसेनस्य पत्नी।

2. घटोत्कचः स्वमात्रा कम् आनेतुं प्रेषतः?

अ. गन्धर्वम् आ. मानवम्

इ. राक्षसम् ई. यक्षम्

समा. घटोत्कचः स्वमात्रा मानवम् आनेतुं प्रेषतः।

3. ब्राह्मणस्य नाम कम् ?

अ. सूरदासः आ. माधवदासः

इ. केशवदासः ई. रामदासः

समा. ब्राह्मणस्य नाम केशवदासः।

4. केशवदासस्य कति पुत्राः?

अ. पञ्च आ. चत्वारः

इ. षट् ई. त्रयः

समा. केशवदासस्य त्रयः पुत्राः।

5. घटोत्कचेन सह गन्तुं कतमः पुत्रः सद्धः ?

अ. मध्यमः आ. कनिष्ठः

इ. ज्येष्ठः ई. चतुर्थः

समा. घटोत्कचेन सह गन्तुं मध्यमः पुत्रः सद्धः

6. धर्मराजादयः कस्य आश्रमं प्रति गतवन्तः ?

अ. वसष्ठस्य आ. गौतमस्य

इ. धौम्यस्य ई. वश्वामत्रस्य

समा. धर्मराजादयः धौम्यस्य आश्रमं प्रति गतवन्तः

7. आश्रमपरिपालनार्थं कः स्थापतः?

अ. भीमसेनः आ. घटोत्कचः

इ. धर्मराजः ई. अर्जुनः

समा. आश्रमपरिपालनार्थं भीमसेनः स्थापतः।

8. ज्येष्ठः भ्राता केन समः ?

अ. गुरुणा आ. पत्रा

इ. दैवेन ई. राज्ञा

समा. ज्येष्ठः भ्राता पत्रा समः।

9. "भोः शीघ्रमागच्छ" इति घटोत्कचः कम् आहूतवान् ?

अ. भीमसेनम् आ. दुर्योधनम्

इ. अर्जुनम् ई. मध्यमम्

समा. "भोः शीघ्रमागच्छ" इति घटोत्कचः मध्यमम् आहूतवान्।

10- पञ्चभूतानां मध्यमः अहमेव इति कः उक्तवान्?

अ. केशवदासः आ. घटोत्कचः

इ. धर्मराजः ई. भीमसेनः

समा. पञ्चभूतानां मध्यमः अहमेव इति भीमसेनः उक्तवान्।

2-8 प्रश्नसूची

निबन्धप्रश्नाः

1. मध्यमव्यायोग रूपकस्य कथासारं लखत।

2. भीमघटोत्कचयोः शीलं लखत।

3. केशवदासस्य कुटुम्बः कथं भीमेन अभरक्षतः?

सन्दर्भसहितवाक्यानि

1. द्वजोत्तमाः पूज्यतमाः पृथव्याम्।

2. वनं निवासाभमतं मनस्विनाम्।

3. दण्डं यथार्थमह धारयितुं समर्थाः।

4. आश्रमपरिपालनार्थमह स्थापतः कल मध्यमः।

5. पतिमात्रधर्मणी पतिव्रतेतिनाम।

6. ज्येष्ठः श्रेष्ठः कुले लोके पतृणां च सुसंप्रयः।

7. माता कल मनुष्याणां देवतानां च दैवतम्।

8. जात्या राक्षसी, न समुदाचारेण।

9. बहुलैच्छिकप्रश्नाः – समाधानानि

ఉపయుక్త గ్రంధములు

भासनाटकचक्रम् – चौकम्बा सरीस् – वारणासी

4. మధ్యమవ్యాయోగః - చౌకంబా సిరిస్ - వారణాసి

5. History of classical Sanskrit literature - By M. Krishnamachari.

రచయిత

డా. ఉపద్రష్ట వేంకటరమణమూర్తి

సంస్కృతశాఖాధ్యక్షులు

యస్.ఆర్.ఆర్ & సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

విజయవాడ

Unit -2

పాఠం – 3 **ఖండం – 2**

ఆధునిక రూపక విభాగము

సంకల్పబలమ్

संकल्पबलम्

3-1 లక్ష్యము: – ఈ పాఠ్యభాగాన్ని చదవడం వలన విద్యార్థులకు ఈ క్రింది విషయములు అవగతము కాగలవు.

1. ఆధునికనాటకపరిచయము
2. సమకాలీన పరిస్థితుల పరిచయము
3. గాంధీమహాశయుని ఔన్నత్యము
4. అహింసాధర్మముయొక్క ప్రాశస్త్యము

ఈ పాఠంలో సంకల్పబలమ్ అనే పాఠ్యభాగానికి కవిపరిచయము, పాఠ్యభాగ పరిచయము, పాఠ్యభాగం మొత్తమునకు పూర్తిగా అనువాదము, నిబంధ ప్రశ్నలు– సమాధానములు, సందర్భవాక్యములకు వ్యాఖ్య, బహుళైచ్ఛిక సమాధానప్రశ్నలు పొందుపరచబడ్డాయి.

3-2- కవిపరిచయము:

ఆచార్య గుళ్ళపల్లి శ్రీరామకృష్ణ మూర్తి గారు ఆంధ్రప్రదేశ్ నందలి పశ్చిమగోదావరి జిల్లాలోని ఇరగవరం గ్రామంలో 1958 వ సంవత్సరంలో జన్మించారు. గురుశిష్య పరంపరగా ప్రాప్తమైన రీతిలో సంస్కృత సాహిత్యాన్ని, వ్యాకరణాన్ని అభ్యసించారు. ఆధునికమైన రీతిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం. ఏ పట్టమును రాష్ట్రియ సంస్కృత సంస్థానము నుండి పి.హెచ్ డి (విద్యావారిధి) పట్టమును పొందినారు. బాల్యం నుండి కావ్యరచనలో ప్రవృత్తి కలవారై మహాకవి గురజాడ రచించిన కన్యాశుల్కమును సంస్కృత భాషలోనికి అనువదించారు. నవరూపకమ్, సువర్ణాశ్వచలితమ్, తౌ యక్షా పునరాయాతౌ అను రచనలను చేసిన వీరు వానకీ మహాకావ్యం, కాలం న నిద్రాపయతి అని రెండు అనువాద కావ్యములను వ్రాసిరి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నుండి సాహిత్య పురస్కారమును, ప్రయాగ హిందీ సాహిత్య సమ్మేళనమ్ నుండి మహా మహోపాధ్యాయ బిరుదమును పొందినారు. ఉత్తర భారతదేశమున కాశీ విశ్వవిద్యాలయమున అధ్యాపక వృత్తి ఆరంభించి, లక్నో నగరమున రాష్ట్రియ సంస్కృత సంస్థానములో ప్రవాచక పదవిని పొంది, తిరుపతిలోని విద్యాపీఠంలో ఆచార్య పదవిని, శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయము, రాష్ట్రియ సంస్కృత

విశ్వవిద్యాలయంలో సంకాయ ప్రముఖ పదవిని, అటుపిమ్మట విద్యానికేతనమునకు నిర్దేశక పదవిని చేపట్టి కార్యనిర్వహణ చేయుచున్నారు. వీరిచే సంకల్పబలమ్ అను లఘు రూపకం రచించబడినది.

3-3- పాఠ్యభాగ పరిచయము:

మహాత్మా గాంధీ యొక్క జన్మదినమును పురస్కరించుకొని ఈ సంకల్పబలమ్ అను లఘురూపకము రచించబడినది. ఇది 2019 వ సంవత్సరంలో అభినవపూర్వకముగా సిడి రూపమున ఆవిష్కరింపబడినది. ఈ సంకల్పబలమను లఘురూపకము నందు మహాత్మా గాంధీ యొక్క ఆత్మ కథ నుండి దక్షిణాఫ్రికా దేశం నందు జరిగిన ఒక సంఘటన స్వీకరించబడినది. మహాత్మా గాంధీ జీవించినంత కాలము ఏ కారణం చేతనూ ఎవరు మద్య మాంసములను స్వీకరించరాదని శపథం (సంకల్పం) చేసినారు. దానిని ప్రచారమూ గావించినారు. దక్షిణాఫ్రికా దేశంలో కస్తూరిబాగాంధీ రోగగ్రస్తురాలై చాలా కృశించి పోయెను. ప్రాణాపాయ పరిస్థితుల్లో వైద్యుని సంప్రదించగా మద్య మాంసములను సేవించుట ద్వారా ఆరోగ్య వంతురాలగును అని చెప్పెను. అప్పుడు గాంధీ క్రుద్ధుడై ఆ విధంగా చేయటానికి నిరాకరించారు.

ఆ వైద్యుని చికిత్స లేకుండానే కస్తూరిబా ఆయుర్వేద చికిత్స తోనే ఆరోగ్యవంతురాలయ్యెను. ఈ విషయమునకు గాంధీ యొక్క సంకల్పమే బలము. ఈ సంఘటనకు కారణమైన ఆ సంకల్ప బలము పేరుతో ఈ రూపకము రచించబడినది. నేడు సాధారణంగా యువకులు మద్యపానం, మాంసభక్షణలో ప్రవృత్తి కలవారుగా కనపడుతున్నారు. వాటిని నిషేధించుకోవాలనే సంకల్పం చేసినట్లయితే తప్పక మద్యపాననిషేధము, మాంసభక్షణం నుండి మరలుట జరిగి తీరుననే విశ్వాసంతో రచయిత ఈ రూపకాన్ని రచించారు. సంకల్పమే అన్నిటినీ చేస్తుందని ఆయన యొక్క / ఈ రూపకం యొక్క ముఖ్య ఉద్దేశం. యువకులు మద్యపానము అలాగే మాంసభక్షణం చేయకుందురు గాక అను సందేశము (ఇక్కడ) ప్రధానమైనటువంటిది.

3-4 – పాఠ్యభాగమునకు అనువాదము:

॥ श्रीः ॥

॥ नान्दी ॥

शमना ---------------- सत्यमेव जयते ।

నాందీ

ఇంద్రియ నిగ్రహము గల వారిలో అగ్రగణ్యుడు, బుద్ధిమంతుడు, అహింస అను దివ్యాస్త్రమును ధరించిన వాడు, రత్నముల వంటి గుణములను కలిగిన గొప్ప పుణ్యాత్ముడు, లోకసేవాతత్పరుడు, స్వాతంత్ర సంగ్రామమున సేనాపతి అయి మహాత్ముడని కొనియాడబడు గాంధివర్యునకు నమోవాకములను అర్పించు చున్నాము. (తెర

వెనుక – మాటలలో చెప్పలేనంత మధురమైన సంగీతము ఆలపించ బడుచున్నది. అహింస యే గొప్ప ధర్మము. సత్యమే జయించును.)

प्रस्तावना-------------.इति प्रस्तावना।

ప్రస్తావన

సూత్రధారుడు – పూజ్యురాలా! చక్కగా ఆలపించబడినది. చక్కగా ఆలపించబడినది.

నటి – పూజ్యుడా! అనుగ్రహింపబడితిని. ధన్యవాదములు.

సూత్రధారుడు – పూజ్యురాలా! చక్కగా ఆలపించబడినది. చక్కగా ఆలపించబడినది.

నటి – పవిత్రమైన కీర్తిగల ఒకరి జన్మదిన మహోత్సవము నిర్వహించబడుచున్నది.

సూత్రధారుడు– ఎవని యొక్క?

నటి – ఒక మహాత్ముని యొక్క.

సూత్రధారుడు – ఏ విధముగా నిర్వహించబడుచున్నది?

నటి – బాలురు, వృద్ధులు అందరూ ఖద్దరు బట్టలను ధరించారు.

సూత్రధారుడు – ఇంకా?

నటి – మువ్వన్నెల జెండాలను చేత పట్టారు. వారు పహరాకాస్తూ పాడుతూ, నృత్యం చేస్తూ రాజమార్గాలలో శోభాయాత్ర చేస్తున్నారు. తరువాత యాత్ర ముగింపులో మహాత్మా! జై జై అంటూ బిగ్గరగా నినాదాలు చేస్తున్నారు. పూజ్యుడా! ఈ మహాత్ముడు ఎవరయి ఉంటారు?

సూత్రధారుడు– (చాలాసేపు ఆలోచించి, గుర్తుతెచ్చుకొని) ఆ, తెలిసింది. అహింసనే ఆధారంగా చేసుకుని, హింసను వాసనను పట్టనివాడు, ముని వంటి వాడు, ప్రపంచమంతటినీ తన కుటుంబముగా భావించువాడు అగు గాంధీ ఒక్కడే మహాత్ముడు కాగలడు.

నటి– (సంతోషంతో) ఆ, అయ్యో! గుర్తొచ్చింది. నేడు ఆయన పుట్టిన రోజు కదా! 150 ఏళ్ళు అయ్యింది. అక్టోబర్ నెల 2 తేదీ. ఇంటి పనుల్లో మునిగి మర్చిపోయాను.

సూత్రధారుడు – ఆ సందర్భాన్ని పురస్కరించుకొనియే నగరవాసులు శోభాయాత్రను చేస్తున్నారు.

నటి – అయితే మనం కూడా మన గానకళతో ఆ మహాత్ముని కొనియాడుదాం

సూత్రధారుడు– అలాగే కానీ, నీకు తెలుసా?

నటి– ఏమిటి?

సూత్రధారుడు– మహాత్మా గాంధీ ఆత్మకథ వ్రాశారు.

నటి– 'సత్యశోధన' అనే పేరుగల రచన.

సూత్రధారుడు– పండిత హోసకేరే నాగప్ప శాస్త్రిచే సంస్కృత భాషలోనికి అనువదించబడింది.

నటి– దానిని ఆధారంగా చేసుకుని రాష్ట్రియ సంస్కృత విద్యాపీఠం కులపతులైన ఆచార్య విరివెంటి మురళీధర శర్మ గారి ఆదేశంతో కుల సచివులైన ఆచార్య గుళ్ళపల్లి శ్రీరామకృష్ణమూర్తిచే సంకల్పబలం అనే చిన్న రూపకము రచించబడినది. దానిని ఇప్పుడు ప్రదర్శిద్దాం.

నటి తెర వెనుక; గాంధీ మహోదయ! జై, సత్యమేవ జయతే, అహింసా పరమో ధర్మః అని మరల పాటను విని పూజ్యుడా! ఏమిటిది?

సూత్రధారుడు – (అడుగులేసి, బాగుగా పరికించి) పూజ్యురాలా! ఇదే శుభ్రమతీ (సబర్మతీ) నది ఒడ్డునగల గాంధీ గారి ఆశ్రమము. సత్యశోధన గ్రంథాన్ని వ్రాస్తూ కూర్చున్నారు. గాయకులారా! త్వరపడండి అక్కడికే వెళదాం.

నటి– పూజ్యుడు ఆదేశించినట్లే చేస్తాం (అని మరలారు)

ప్రస్తావన ముగిసింది

प्रथम दृश्यम् -----------इति प्रथमं दृश्यम्।

I మొదటి దృశ్యము I

స్థలము – శుభ్రమతీ ఆశ్రమము – సమయము– ప్రాతః కాలము –

గాంధీ గారు వ్రాస్తూ ఉన్నారు.

గాంధీ – నాలుగైదు సంవత్సరాలకు ముందు కొంతమంది పెద్దలు నాతోటి ఉద్యమకారుల ఇష్టాన్ని అనుసరించి నా ఆత్మ కథను రాయటానికి ప్రతిన పూనాను. వ్రాయటం మొదలుపెట్టి మొదటి పుట పూర్తి చేసి ఆ పుటను తిప్పేటంతలో ముంబై నగరంలో కొట్లాట వల్ల కల్లోల మేర్పడటం చేత ఆ పనికి ఆటంకం ఏర్పడింది. తరువాత జరిగిన ఘటన వల్ల చివరకు నేను యరవాడ జైలుకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ నా తోటి ఖైదీలలో ఒకరైన శ్రీ జయరామయ్య మిగతా పనులన్నీ విడిచిపెట్టి ఆత్మకథను ముగించమని నాకు బోధించారు. మనసు వేరే పనిని గూర్చిన ఆలోచనతో ఉన్నందున, నేను ఆ పని చేయలేకపోతున్నానని విడిచిపెట్టడం జరిగింది. తరువాత యరవాడ జైలు నుండి విడుదలయ్యాను. కొన్ని రోజుల తర్వాత పూజ్యులైన శ్రీ మదానంద స్వామి వారిచే మరలా దాని విషయమై చెప్పబడి నవజీవన్ పత్రిక కోసం వారానికి ఒక

అధ్యాయం చొప్పున వ్రాయటం మొదలుపెట్టాను. ఇంతలో మౌన వృత్తంలో ఉన్న నా వద్దకు దైవ భక్తుడొకడు వచ్చి ఆత్మకథ వ్రాయటం పాశ్చాత్య సంప్రదాయము, అలా వ్రాయద్దు అని నన్ను నివారించాడు. మళ్లీ నేను ఆలోచించి అలా వ్రాయటంలో తప్పేమీ లేదని నిశ్చయించుకున్నాను. సమస్త ప్రపంచానికి ధర్మమే ఆధారమని వేదవాక్కు. నీతియే ధర్మమునకు ప్రాణము. నీతిమంతుడే సత్య రూపడైన ఈశ్వరుని ఉపాసించేవాడు అవుతున్నాడు. అతడే సత్యస్వరూపుడు. సత్యము కన్నా వేరైనది భ్రమ. సత్యాన్ని సాధించడంలో నా శరీరాన్ని అయినా ఆహుతి చేయడానికి వెనుకాడను. నా శ్రద్ధ అలాంటిది. ఈ శ్రద్ధ ఎలా స్థిరమవుతుంది? తెలుసుకోవాలనుకునే వారు తెలుసుకోండి. సత్యమే శ్రద్ధకు ఆధారము/నెలవు. దీనినే క్రైస్తవ మతము, ఇస్లాం మతం సమర్థిస్తున్నాయి. సత్యము మరలా విజయం పొందుగాక! సత్యాగ్రహమునకు శాస్త్రీయమైన ప్రయోగాన్ని వర్ణించడమే నా ఉద్దేశ్యం. నాకు కీర్తి కాంక్ష ఎంత మాత్రమూ లేదు. ఇతరులు కూడా ఇలాగే నడుచుకోవాలి. ఈ విషయంలో దీనిని మళ్లీ గుర్తుకు తెస్తాను. శ్రీ సూరదాసు యొక్క సూక్తి –నాతో సమానుడు వంకర బుద్ధి గల దుష్టుని వైపు ఎక్కడా మళ్లను. అల్పమైన దానినిచ్చునది విడుచు మానవుడు ఉన్నతుడగును. ఆ ధర్మమును నా సహధర్మచారిణి కూడా అనుసరించినది. అదియే ఆమెకు బలము. ఈ ఉపోద్ఘాతం చాలు.

మొదటి దృశ్యము ముగిసినది.

I రెండవ దృశ్యము I

द्वतीयं दृश्यम् -----------आदर्शभूतमत्यहं भावयाम।

దక్షిణాఫ్రికా – దర్బన్ నగరము – ఒక వైద్యుని ఇల్లు

గాంధీ – (కస్తూరిబాను భుజానికి ఎత్తుకొని తీసుకొని వెళుతూ ప్రవేశిస్తున్నాడు. వెనుక ఆయన కుమారుడు మణిలాల్ వస్తున్నాడు)

మిత్రమా! వైద్య శ్రేష్ఠుడా! ఈమె నా భార్య కస్తూరిబా. రోగగ్రస్తురాలయ్యింది.

వైద్యుడు – ధైర్యంగా ఉండు. నేను చికిత్స చేస్తాను.

గాంధీ – వైద్య శ్రేష్ఠుడా! ఈమె ఇక్కడకు వచ్చినప్పటినుండి మూడుసార్లు అనారోగ్యం పాలయ్యింది. మూడుసార్లు ఆమె ఇంటి మందులతోనే ఆరోగ్యవంతురాలయ్యింది.

వైద్యుడు – ఎప్పుడు?

గాంధీ – మొదటిసారి నేను సత్యాగ్రహం మొదలుపెట్టబోయాను. అప్పుడు నా కుమారుడైన ఈ మణిలాల్ సేవ చేశాడు.

మణిలాల్ (గాంధీ కుమారుడు) – ఇంటిలోని అల్లం మిరియాలు మొదలైన కారంగా ఉండే మందులతోనే తానుగా రోగం నుండి బయటపడింది.

వైద్యుడు – (ఆశ్చర్యంగా) ఏమిటి? నేటి కాలపు మందు బిళ్ళలు మింగలేదా!

గాంధీ – లేదు. వాటిలో మత్తు కలిగించే పదార్థం ఉంటుందని ఆమెకు తెలుసు.

మణిలాల్ – జీవితంలో మద్యం, మాంసం ముట్టకూడదని నాన్న ఎప్పుడూ ఉపదేశిస్తూ ఉంటారు.

వైద్యుడు – అవునా, ఆశ్చర్యంగా ఉందే, మాకు అవి లేకుంటే రోజు గడవదు. అలా ఎలా కుదురుతుంది?

గాంధీ – గొప్ప ధర్మం అని ప్రపంచమంతటికీ సమ్మతమైన సిద్ధాంతాన్ని మేము ఆచరిస్తాం. అదే మా బలం.

మణిలాల్ – ఇంతే కాదు ఎన్నడూ మధువును(మద్యం) సేవించం.

వైద్యుడు – చికిత్స జరిగేటప్పుడు అయినా మద్యం తీసుకోరా?

గాంధీ – మేము తేనీటీని కూడా విడిచి పెట్టాలి.

వైద్యుడు – తేనీరు తాగడంలో తప్పేముంది?

గాంధీ – తేనీటి వల్ల కూడా మత్తు కలుగుతుంది.

మణిలాల్ – ప్రాణాలు పోతున్నా తేనీరు గాని వేరే మాదకద్రవ్యం గాని ఎన్నడూ తీసుకోవడం జరగదు.

గాంధీ – అదే నాకు ఇష్టం. నా భార్య కూడా అలాగే ఆచరించాలని నా పట్టుదల.

కస్తూరిబా – (ఓర్చుకోలేని నొప్పిని నటిస్తూ) చచ్చాను. దురదృష్టవంతురాలిని. రోగం ఎంతగానో ఎంతగానో బాధపెడుతోంది, ఓర్చుకోలేకపోతున్నాను. (చీదరించుకుంటున్నది)

(ఇంతలో గాంధీ గారి రెండో కుమారుడు రామదాసు ప్రవేశించి సంచి నుండి శారిబాద్రావణం గ్లాసులో పోస్తూ)

రామ్ దాస్ – అమ్మా! ఈ ఇంటి మందు తీసుకో(త్రాగించడానికి ప్రయత్నిస్తాడు)

వైద్యుడు – (వారిస్తూ) దీనివల్ల ఉపయోగం ఏమీ లేదు నేను రోగానికి కారణాన్ని కనుగొంటున్నాను.

రామ్ దాస్ – ఎలా కనుగొంటున్నారు?

వైద్యుడు – ఈ సాధనంతో (అని గుండె కొట్టుకోవడాన్ని నిర్ధారించేదానితో పరీక్షించి)

ఒంట్లో రక్తం తక్కువగా ఉంది, చర్మంతో కప్పబడ్డట్టు ఎముకలు కనబడుతున్నాయి. ఒంట్లో కొద్దిగా కూడా మాంసం లేదు.

గాంధీ – ఏం చేస్తావు?

వైద్యుడు – (చక్కగా ఆలోచించి) రోగం ముదిరిపోయింది, మందుబిళ్ళలతోనూ అరికట్టడం కుదరదు.

రామ్ దాస్ – (తత్తరపాటుతో) మా అమ్మ బలహీన పడింది, కదలలేకపోతోంది.

మణిలాల్ – అయ్యా తండ్రీ వైద్యుడా! ఎలాగో మా అమ్మను ప్రాణాంతకమైన వ్యాధి నుండి విడిపించండి.

గాంధీ – ఏం చేయాలో ఆలోచించండి.

వైద్యుడు – (చక్కగా పరిశీలించి) శస్త్ర చికిత్సలో రోగ కణాలను పోగొట్టాలి.

అందరికీ తెలిసేలా)

గాంధీ – వైద్య సోదరుడా! శస్త్ర చికిత్సలో మత్తు పదార్థం వాడకూడదు, అలా వాడనని మాట ఇవ్వండి.

వైద్యుడు – కుదిరినంత మేర ప్రయత్నిస్తాను.

గాంధీ – నాకు జవాబు ఇవ్వండి.

వైద్యుడు – (తనలో) ఎంత పట్టుదల గలవాడో, ఇదెలా కుదురుతుంది? (పైకి) ఆమె అంగీకారాన్ని బట్టి చేస్తాను.

గాంధీ – నేనెన్నటికీ అంగీకరించను. కస్తూరిబాకు ఇష్టమైతే సరే.

వైద్యుడు – (తనలో) గాంధీ హృదయం ఎంత విశాలమైనది. (పైకి) అలాగే మాటిస్తున్నాను (అని చేతిలో చేయి వేసి మాటిచ్చాడు).

గాంధీ – (తనలో) సరే, దక్షిణాఫ్రికా దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటంలో సత్యాగ్రహం చేయడానికి జోహాన్స్ బర్గ్ నగరానికి వెళుతున్నాను.(పైకి) ఒరే మణి లాల్ త్వరగా ప్రయాణమవ్వు.

మణిలాల్ – మీరు చెప్పినట్లే నాన్నా! అమ్మకు సేవ (ఎలా జరుగుతుంది)?

గాంధీ – రామ్ దాస్ చూసుకుంటాడు (అని మణిలాల్ తో కలిసి వెళ్ళిపోయాడు).

దాది (నర్సు) – (చూసి) మాటిమాటికి వస్తున్న రక్తం తడిసిపోతోంది, దానిని ఆపాలి. కట్టు కడతాను (అని కడుతుంది).

వైద్యుని భార్య – అరెరె!మెల్లమెల్లగా ముఖం పాలిపోతోంది, ఏం చేయాలో తోచడం లేదు. (అని విచారాన్ని నటిస్తూ) సరే, నా భర్త వైద్యుల వారిని పిలుస్తాను (అని ధ్వని యంత్రం ద్వారా సూచిస్తుంది).

రామ్ దాస్ – (చూసి) ఆహా! వైద్యుల వారు వచ్చారు.

వైద్యుడు – ఏమైంది?

దాది (నర్సు)– రక్తం ధారగా కారిపోతోంది.

వైద్యుడు – (బాగుగా పరీక్షించి) వెంటనే ఈమె బీర్ అనే మద్యం త్రాగాలి.

వైద్యుని భార్య – చలువ పెట్టెలో ఉంది తెస్తాను (అంటూ వెళుతుంది ఇంతలో మణిలాల్ తో కలిసి గాంధీ ప్రవేశించాడు)

మణిలాల్ – నాన్నా! వైద్యశాలకు చేరుకున్నాం.

గాంధీ – సరే, కస్తూరిబాను చూద్దాం.

వైద్యుని భార్య – (బీర్ తో వచ్చి గ్లాస్ నింపి) ఇదిగోనండి మద్యం.

వైద్యుడు – మద్యం త్రాగించు.

వైద్యుని భార్య – అక్కా! త్రాగు (అని తాగించడానికి మొదలుపెట్టింది).

గాంధీ – (కంగారుగా) వద్దు వద్దు మద్యం తాగించకు (అంటూ గ్లాసును అడ్డుకున్నాడు).

వైద్యుడు – (కోపంతో) మద్యం త్రాగకుండా ఎలా నయమవుతుంది? కస్తూరిబా మాంసం కూడా తినాలి.

గాంధీ – (కోపంతో) నేను ఒప్పుకోను.

వైద్యుడు – మందు ఇవ్వటంలో, ఆహారం ఇవ్వటంలో వైద్యుడైన నాకు, రోగి యొక్క లేదా రోగి బంధువుల యొక్క అనుమతితో పనిలేదు.

గాంధీ – నేను అనుమతించను, కస్తూరిబా ఒప్పుకుంటే నేను అడ్డుకోను.

వైద్యుని భార్య – (తనలో) ఆహా గాంధీ మహాశయుడికి వ్యక్తి స్వాతంత్ర్యంలో నమ్మకం ఉంది.

దాది (నర్సు) – ఇదే ఈ మహానుభావుడి గొప్పగుణం.

వైద్యుడు – మధ్య మాంసాలు తీసుకోరాదంటే ఆమె ప్రాణాలు పోతాయి.

గాంధీ – అలా అయితే కస్తూరిబా ప్రాణాలు పోయినా సరే ఆరోగ్యం కోసం మద్యం సేవించడానికి నేను అంగీకరించను. ఇక్కడ నుండి వెళ్ళిపోతున్నాను.

వైద్యుడు – నీకేది ఇష్టమో అది చెయ్ (అంటూ వేగంగా వెళ్ళిపోయాడు)

వైద్యుని భార్య – కఠినమైన నిర్ణయం తీసుకోకండి.

గాంధీ – అబ్బాయిలూ! ఏం చేద్దాం.

రామ్ దాస్ మణిపాల్ లు – అమ్మ ఎప్పుడు మధ్య, మాంసాలు తీసుకోలేదు.

గాంధీ – అయితే మణిలాల్, మూడు చక్రాల బండి తీసుకురా.

మణిలాల్ – అలాగే నాన్నా!

గాంధీ – ఫీనిక్స్ నగరానికి వెళ్లాలి రామ్ దాస్, అక్కడ తెలిసిన వాళ్ళకి సమాచారం పంపించు.

రామ్ దాస్ – అలాగే.

గాంధీ – అలాగే అమ్మకు వేడి నీళ్లు, పాలు త్రాగించు.

రామ్ దాస్– అలాగే చేస్తాను (అలా చేస్తూ ఉంటాడు).

వైద్యుని భార్య – నీళ్లు, పాలు త్రాగు అంటూ రెండు కప్పులను ఇస్తుంది. కస్తూరీ! నీ భర్త దృఢమైన నిర్ణయం, నీ సంకల్పం నిన్ను కాపాడాలి (అంటూ దాది (నర్సు) వెళ్లిపోయింది).

మణిలాల్ – (ప్రవేశించి) మూడు చక్రాల బండి వచ్చింది.

గాంధీ – అయితే అబ్బాయిలూ! అమ్మను మూడు చక్రాల బండిలోకి చేర్చండి.

ఇద్దరూ– అలాగే (అందరూ వెళ్ళిపోయారు).

గాంధీ – మానవ జన్మ లభించటం కష్టం. మాంసం తినడం వల్ల నీవు ఈ శరీరాన్ని కలుషితం చేసుకోలేదు.ఆ పని చేయకుండా కూడ పూర్తిగా కోలుకున్నావు. అదే బలం, సంకల్పం యొక్క బలం. ఆ బలమే అన్నిటికన్నా గొప్పది. అందరికీ ఆదర్శమైనదని నేను అనుకుంటున్నాను.

3-5 सन्दर्भवाक्यानि సందర్భ వాక్యములకు వ్యాఖ్య

1.गान्धिरेको महात्मास्यात्कुटुम्बी जगतो मुनिः ।

గాంధిరేకో మహాత్మా స్యాత్కుటుంబీ జగతో మునిః ।

పరిచయము : ఆచార్య గుళ్ళపల్లి రామకృష్ణమూర్తి రచించిన సంకల్పబలమ్ అను పాఠ్యభాగం నుండి ఈ వాక్యం గ్రహించబడినది.

వాక్యార్థము –జగత్తును తన కుటుంబమని భావించే మునివంటి గాంధీ ఒక్కడే మహాత్ముడు కాగలడు.

సందర్భము : సంకల్ప బలమ్ నాటక ప్రారంభంలో సూత్రధారుడు అడుగగా నటి కొనియాడదగిన మహానుభావుడెవరిదో పుట్టిన రోజు జరుపుకుంటున్న విషయాన్ని తెలుపుతూ ఆ మహాత్ముడు ఎవరై ఉంటాడని

ప్రశ్నిస్తుంది. దానికి సమాధానంగా సూత్రధారుడు ఆ మహాత్ముడు గాంధీయే ఎలా అవుతాడో చెప్పిన సందర్భము.

2.नीतिमानेव सत्यमूर्तेरीश्वरस्य उपासको भवति।

నీతిమానేవ సత్యమూర్తేరీశ్వరస్య ఉపాసకో భవతి ।

పరిచయము : ఆచార్య గుళ్ళపల్లి రామకృష్ణమూర్తి రచించిన సంకల్పబలమ్ అను పాఠ్యభాగం నుండి ఈ వాక్యం గ్రహించబడినది.

వాక్యార్థము : నీతిమంతుడే సత్యరూపమైన ఈశ్వరుని ఉపాసించువాడు అవుతున్నాడు.

సందర్భము : ఆత్మకథను రాయటంలో దోషం లేదు అని గాంధీ నిశ్చయించుకున్న సందర్భము.

3.क्रैस्तवमतम् इस्लाम् मतं च इदमेव समर्थयतः।

క్రైస్తవ మతమ్ ఇస్లామ్ మతంచ ఇదమేవ సమర్థయతః ।

పరిచయము : ఆచార్య గుళ్ళపల్లి రామకృష్ణమూర్తి రచించిన సంకల్పబలమ్ అను పాఠ్యభాగం నుండి ఈ వాక్యం గ్రహించబడినది.

వాక్యార్థము : క్రైస్తవ మతము మరియు ఇస్లాం మతము దీన్నే సమర్థిస్తున్నాయి.

సందర్భము : సత్యమే శ్రద్ధకు నెలవు అనే విషయాన్ని క్రైస్తవ మతం ఇస్లాం మతం కూడా సమర్థిస్తున్నాయి అనుకుంటూ గాంధీ తన ఆత్మ కథను రాయటానికి నిశ్చయించుకున్న సందర్భము.

4.त्रिवारमप सा गृहौषधैरेव स्वस्था अभवत्।

త్రివారమపి గృహౌషధైరేవ స్వస్థా అభవత్ ।

పరిచయము : ఆచార్య గుళ్ళపల్లి రామకృష్ణమూర్తి రచించిన సంకల్పబలమ్ అను పాఠ్యభాగం నుండి ఈ వాక్యం గ్రహించబడినది.

వాక్యార్థము : మూడుసార్లు ఆమె ఇంటి మందుతోనే ఆరోగ్యవంతురా రాలయ్యింది.

సందర్భము : గాంధీ అస్వస్థురాలైన తన భార్య కస్తూరిబాను ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యునితో ఆమె పరిస్థితిని తెలుపుతున్న సందర్భము.

3-6 **बहुलैच्छिकप्रश्नाः** బహుళైచ్ఛిక సమాధానప్రశ్నలు

अधोनिर्दिष्टानां समुचतसमाधानं योजयित्वा वाक्यं लखत ।

1. कस्य जन्मदिवसमुपलक्ष्य संकल्पबलमदं लघुरूपकं वरचतम्?

अ) महात्मागान्धिनः आ) नेहरूमहाशयस्य

इ) आन्ध्रकेसरिणः ई) इन्दिरा प्रयदर्शनः

समा) महात्मागान्धिनः जन्मदिवसमुपलक्ष्य संकल्पबलमदं लघुरूपकं वरचतम् ।

2. कस्तूरिबा कया आरोग्यं प्राप्तवती?

अ) सद्धचकत्सया आ) गरिजनचकत्सया

इ) आयुर्वेदचकत्सया ई) होमयोचकत्सया

समा) कस्तूरिबा आयुर्वेदचकत्सया आरोग्यं प्राप्तवती ।

3. गान्धिनः बलम् कः?

अ) अहिंसा आ) सत्यम्

इ) संकल्पः ई) सत्याग्रहः

समा) गान्धिनः बलम् संकल्पः ।

4. अद्यतनकाले प्रायः के मद्यपान मांसभक्षण प्रवृत्ताः दृश्यन्ते?

अ) बालाः आ) वृद्धाः

इ) बालकाः ई) युवकाः

समा) अद्यतनकाले प्रायः युवकाः मद्यपान मांस भक्षण प्रवृत्ताः दृश्यन्ते ।

5. सर्वे आबालवृद्धं कानि धृतवन्तः?

अ) पीताम्बराण आ) वल्कलानि

इ) धौतवस्त्राण ई) खादीवस्त्राण

समा) सर्वे आबालवृद्धं खादीवस्त्राण धृतवन्तः ।

6. हिंसां गन्धयितुं क्षमः कः?

अ) नेहुरू आ) लालबहदूर्

इ) नेताजी ई) गान्धी

समा) हिंसां गन्धयितुं क्षमः गान्धी ।

7. गान्धीमहाशयस्य आत्मकथायाः नाम कम्?

अ) रामायणम् आ) भारतम्

इ) सत्यशोधनम् ई) सत्यार्थप्रकाशका

समा) गान्धीमहाशयस्य आत्मकथायाः नाम सत्यशोधनम् ।

8. सङ्कल्पबलमति लघुरूपकं केन वरचतम्?

अ) गुल्लपल्लि श्रीरामकृष्णमूर्तिना आ) राणी सदाशवमूर्तिना

इ) उपद्रष्ट वेङ्कटरमणमूर्तिना ई) मर्रिवाड शवरामेण

समा) सङ्कल्पबलमति लघुरूपकं गुल्लपल्लि श्रीरामकृष्णमूर्तिना वरचतम् ।

9. शुभ्रमतीनदीतीरे कस्य आश्रमः अस्ति?

अ) गान्धिनः आ) नेहुरू

इ) नेताजिनः ई) रवीन्द्रनाथठाकूरस्य

समा) शुभ्रमतीनदीतीरे गान्धिनः आश्रमः अस्ति ।

10. धर्मस्य जीवातुः का?

अ) रीतिः आ) प्रीतिः

इ) जातिः ई) नीतिः

समा) धर्मस्य जीवातुः नीतिः ।

3-7 - प्रश्नसूची

सन्दर्भवाक्यानि

1.गान्धिरेको महात्मास्यात्कुटुम्बी जगतो मुनिः ।

2.नीतिमानेव सत्यमूर्तेरीश्वरस्य उपासको भवति ।

3.क्रैस्तवमतम् इस्लाम् मतं च इदमेव समर्थयतः ।

4.त्रिवारमप सा गृहौषधैरेव स्वस्था अभवत् ।

बहुलैच्छिकप्रश्नाः

ఉపయుక్తగ్రంథములు

డా. సుజాతారెడ్డి

2. Classical Sanskrit literature - by- Krishnamachari

రచయిత

డా|| ధూళిపాళ రామకృష్ణ

సంస్కృత విభాగాధ్యక్షులు

మారిస్ స్టెల్లా కళాశాల

విజయవాడ.

ఖండం 2 పాఠం 4

ఆధునిక రూపక విభాగము

సంకల్పబలమ్

संकल्पबलम्

4-1 లక్ష్యము: - ఈ పాఠ్యభాగాన్ని చదవడం వలన విద్యార్థులకు ఈ క్రింది విషయములు అవగతము కాగలవు.

1. ఆధునికనాటకపరిచయము
2. సమకాలీన పరిస్థితుల పరిచయము
3. గాంధీమహాశయుని ఔన్నత్యము
4. అహింసాధర్మముయొక్క ప్రాశస్త్యము

ఈ పాఠంలో సంకల్పబలమ్ అనే పాఠ్యభాగానికి నిబంధన ప్రశ్నలు- సమాధానాలు, సందర్భవాక్యములకు వ్యాఖ్య, బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలు పొందుపరచబడ్డాయి.

4-2 నిబంధ ప్రశ్నలు - సమాధానాలు

1. **सङ्कल्पबलम् रूपकस्य कथासारं लखत ।**

సంకల్పబలమ్ రూపకస్య కథాసారం లిఖత ।

సంకల్ప బలమ్ అను రూపకము యొక్క కథాసారాన్ని వ్రాయండి.

2. **गान्धिमहाशयस्य सङ्कल्पबलम् वशदयत।**

గాంధి మహాశయస్య సంకల్పబలమ్ విశదయత।

గాంధీ మహాశయుని సంకల్ప బలమును వివరించండి.

సమాధానము :

కవిపరిచయము -ఆచార్య గుళ్ళపల్లి శ్రీరామకృష్ణమూర్తి గారిచే సంకల్పబలమ్ అను రూపకము రచించబడినది. సంకల్పించిన దానిని బలముగా చేసుకొని ఆచరణలో నిలకడగా నుండుట గాంధీ మహాత్ముని గొప్ప గుణముగా ఈ రూపకమున నిరూపించబడినది. ఈ రూపకం/ నాటకం యొక్క ఆరంభంలో తెరవెనుక నటీ సూత్రధారుల సంభాషణ ద్వారా గాంధీ మహాత్ముని 150 వ జన్మదినోత్సవం కోలాహలముగా

జరుగుచుండుట తెలుపబడినది. వారి సంవాదమున గాంధీ సత్యశోధన అని పేర తన ఆత్మ కథను వ్రాశారని దానిని హోసకేరే నాగప్ప శాస్త్రి సంస్కృత భాషలోకి అనువదించారని తెలుపబడినది. దానిని ఆధారంగా చేసుకుని ప్రస్తుతం తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం కులపతులైన ఆచార్య శ్రీరామకృష్ణమూర్తిచే రచించబడిన సంకల్ప బలమ్ అను రూపకాన్ని ప్రదర్శించడానికి వారు రంగం సిద్ధం చేశారు.

గాంధీ – ఆత్మకథ –శుభ్రమతీ ఆశ్రమంలో ప్రాతః కాలమందు గాంధీ వ్రాస్తూ ఇలా అనుకున్నారు. నాలుగైదేళ్లనాడు కొంతమంది పెద్దలు, నా తోటి ఉద్యమకారుల ప్రోత్సాహం కారణంగా నా ఆత్మకథను రాయటం మొదలుపెట్టి ఒక పుటను పూర్తి చేసి దానిని త్రిప్పేతంటలో ముంబై నగరంలో అలజడుల వల్ల ఆ పని ఆగిపోయింది. తర్వాత నేను యరవాడ జైలుకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ నా తోటి ఖైదీలలో ఒకరైన శ్రీ జయరామయ్య మిగతా పనులన్ని పక్కనపెట్టి నా ఆత్మ కథను పూర్తి చేయమన్నారు. మనసు వేరే పనికి సంబంధించిన ఆలోచనలలో ఉంది. అందువల్ల ఆ పనిని చేయలేకపోయాను. యరవాడ జైలు నుండి విడుదలయ్యాక శ్రీమదానంద స్వామి ప్రేరణచే నవజీవన్ పత్రిక కోసం వారానికి ఒక అధ్యాయం చొప్పున రాయటం మొదలుపెట్టాను. మౌనవ్రతంలో ఉన్న నా వద్దకు ఒక దైవ భక్తుడు వచ్చి ఆత్మకథ వ్రాయడం పాశ్చాత్య సంప్రదాయం, వ్రాయ వద్దని నన్ను వారించాడు. మళ్ళీ నేను ఆలోచించి రాయటంలో తప్పేమీ లేదని నిర్ధారించుకున్నాను.

సత్యముయొక్క ప్రాశస్త్యము –ధర్మమే ప్రపంచమంతటికీ ఆధారం అని వేదవాక్కు. ధర్మానికి ప్రాణం నీతి, నీతిమంతుడే సత్య స్వరూపుడైన ఈశ్వరుని ఉపాసించేవాడవుతున్నాడు. సత్యం కన్నా వేరైనది భ్రాంతి. సత్యాన్ని సాధించడంలో నా శరీరాన్ని అయినా ఆహుతి చేయడానికి వెనుకాడను. నా శ్రద్ధ అలాంటిది, ఈ శ్రద్ధ ఎలా స్థిరమవుతుందో తెలుసుకోవాలనుకునే వారు తెలుసుకోండి. సత్యమే శ్రద్ధకు ఆధారం. క్రైస్తవ మతం, ఇస్లాం మతం కూడా దీనినే సమర్థిస్తున్నాయి. సత్యం మళ్ళీ విజయాన్ని పొందాలి, సత్యాగ్రహానికి శాస్త్రీయమైన ప్రయోజనాన్ని వర్ణించడమే నా ఉద్దేశ్యం. అల్పమైన దానిని విడిచి పెట్టే మానవుడు ఉన్నతుడవుతాడు. ఆ ధర్మాన్ని నా సహధర్మచారిణి కూడా అనుసరించింది. అదే ఆమెకు బలము , అని దక్షిణాఫ్రికాలోని దర్బన్ నగరంలో ఉన్నప్పుడు జరిగిన సంఘటనను పేర్కొనడం జరిగింది.

కస్తూరిబా అనారోగ్యము – కస్తూరిబా తీవ్రమైన అనారోగ్యం పాలయ్యింది. ఆమెను భుజానికి ఎత్తుకొని గాంధీ వైద్యుని వద్దకు వెళ్లి మిత్రమా! నా భార్య రోగగ్రస్తురాలు అయింది అని వైద్యునికి చెప్పాడు. గాంధీతో పాటు ఆయన పెద్ద కుమారుడు మణిలాల్ కూడా వచ్చాడు. వైద్యుడు ధైర్యం చెప్పి చికిత్స చేస్తానన్నాడు. మూడుసార్లు రోగగ్రస్తురాలైన ఈమెకు ఇంటి మందులతోనే ఆరోగ్యం చేకూరింది అన్నాడు గాంధీ. ఇంటిలోని అల్లం,

మిరియాలు మొదలైన కారంగా ఉండే పదార్థాలతో మా అమ్మకు రోగం నయమైంది అన్నాడు మణిలాల్. ఈ రోజుల్లో వాడే మందు బిళ్ళలు తీసుకోకుండానా? అని వైద్యుడు ఆశ్చర్యం ప్రకటించాడు.

గాంధీ అల్లోపతి వైద్యాన్ని నిరాకరించుట –అప్పుడు గాంధీ వాటిలో మత్తు కలిగించే పదార్థం ఉంటుందని ఆమెకు తెలుసు అన్నాడు. జీవితంలో ఎప్పుడూ మధ్య మాంసాలు ముట్టరాదని మా నాన్న ఉపదేశం అని మణిలాల్ అన్నాడు. అవి లేకుండా మాకు రోజు గడవదే? అదెలా సాధ్యమని వైద్యుడు ఆశ్చర్యపడ్డాడు, చికిత్స జరిగేటప్పుడైనా మద్యం తీసుకోరా! అని అడిగాడు. మేము మత్తు కలుగుతుంది కాబట్టి తేనీటిని కూడా విడిచి పెట్టాలి అన్నాడు గాంధీ. ప్రాణంపోతున్నా ఎప్పుడు తీసుకోం అన్నాడు మణిలాల్.

నా భార్య కూడా అలాగే ఆచరించాలని నా పట్టుదల అన్నాడు గాంధీ.

కస్తూరిబాకు శారిబాద్రావణమును ఇచ్చుట – ఓర్చుకోలేని నొప్పితో కస్తూరిబా బాధపడుతోంది, ఇంతలో గాంధీ రెండో కుమారుడు రాం దాస్ శారిబాద్రావణం గ్లాసులో పోస్తూ అమ్మా! ఇది ఇంటిమందు పుచ్చుకో అన్నాడు.

దీని వల్ల ఉపయోగం లేదు అంటూ వైద్యుడు తన పరికరంతో పరీక్షించి ఈమె ఒంట్లో రక్తం తక్కువగా ఉంది, ఎముకలపై చర్మం కప్పినట్లుంది, ఒంట్లో కొద్దిగా నైనా మాంసం లేదు, రోగం ముదిరిపోయింది, మందు బిళ్ళలతో అరికట్టడం కుదరదు. శస్త్ర చికిత్సతో రోగ కణాలను నిర్మూలించాలని చెప్పాడు.

గాంధీ మత్తుపదార్థములను నిరాకరించుట – గాంధీ శస్త్రచికిత్స చేసేటప్పుడు మత్తు పదార్థం ఎక్కించనని మాట ఇమ్మన్నాడు. ఎంత పట్టుదలో అనుకొని, కుదిరినంత మేర ప్రయత్నిస్తాను. ఆమె అంగీకారాన్ని బట్టి చేస్తానన్నాడు వైద్యుడు. నేనెన్నటికీ అంగీకరించను. కస్తూరిబా అంగీకరించినట్లయితే సరే అన్నాడు గాంధీ.

గాంధీ హృదయం ఎంత విశాలమైనదో అని మనసులో అనుకొని వైద్యుడు సరే అన్నాడు.

రాందాస్ అమ్మని చూసుకుంటాడు. మణిలాల్! బయలుదేరు, అంటూ గాంధీ దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య పోరాటంలో సత్యాగ్రహం చేయడానికి జోహన్స్ బర్గ్ కు బయలుదేరాడు. కస్తూరిబాకు రక్తస్రావం అవుతోంది.

నర్సు ఆపేందుకు ప్రయత్నించి విఫలమై వైద్యుడికి సూచించింది, వైద్యుడు ఆమెను పరీక్షించి ఈమె వెంటనే బీర్ త్రాగాలి అన్నాడు. ఆయన భార్య బీర్ తేవటానికి వెళుతుంది. ఇంతలో మణిలాల్ తో గాంధీ వచ్చి మద్యం త్రాగించవద్దని అడ్డుకున్నాడు. కోపంతో, మద్యం తాగకుండా ఎలా నయమవుతుంది? ఆమె మాంసం కూడా తినాలి అన్నాడు వైద్యుడు. నేను ఒప్పుకోను అంటున్న గాంధీతో వైద్యుడికి మందు ఇవ్వటంలో, ఆహారం ఇవ్వడంలో రోగి, రోగి బంధువుల అనుమతి అవసరం లేదు అన్నాడు. నేను అనుమతించను, కస్తూరిబా ఒప్పుకుంటే అడ్డుకోను అంటాడు గాంధీ. వైద్యుని భార్య గాంధీకి వ్యక్తి స్వాతంత్ర్యంలో నమ్మకం ఉంది అనుకుంటుంది. నర్సు ఇదే ఆ మహానుభావుని గొప్ప గుణం అనుకుంది.

మధ్య మాంసాలు తీసుకోకపోతే ప్రాణాలు పోతాయి అంటాడు వైద్యుడు. ఆరోగ్యం కోసం మధ్య మాంసాలు తీసుకోవటాన్ని నేను అంగీకరించను అంటూ గాంధీ మణిలాల్! మూడు చక్రాల బండి తీసుకురా. రాందాస్! ఫీనిక్స్ నగరానికి వెళ్లాలి. అక్కడ మనకు తెలిసిన వాళ్లకు సమాచారం పంపించు అమ్మకు వేడి నీళ్లు, పాలు తాగించు అన్నాడు.

కస్తూరిబా సంకల్పబలము – పిల్లలు కస్తూరిబాను బండిలోకి చేర్చారు. మానవ జన్మ లభించడం కష్టం. మాంసం తిని నీ శరీరాన్ని కలుషితం చేసుకోలేదు. అలా చేయకుండా పూర్తిగా కోలుకున్నావు. అది సంకల్పబలం, అన్నిటికన్నా గొప్ప బలం. అందరికీ ఆదర్శమని గాంధీ ఆమెను మెచ్చుకున్నాడు.

ఈ విధంగా సంకల్ప బలంతో గాంధీ తన ఆశయాలను సాధించాడు.

3. गान्धिमहाशयस्य आदर्शगुणान् पाठ्यभागानुसारं वशदयत ।

గాంధి మహాశయస్య ఆదర్శ గుణాన్ పాఠ్యభాగానుసారం విశదయత।

గాంధీ మహాశయుని ఆదర్శ గుణములను పాఠ్యభాగమున నుసరించి వివరించండి.

సమాధానము :

కవిపరిచయము –ఆచార్య గుళ్ళపల్లి శ్రీరామకృష్ణమూర్తి గారిచే సంకల్పబలమ్ అను రూపకము రచించబడినది. సంకల్పించిన దానిని బలముగా చేసుకొని ఆచరణలో నిలకడగా నుండుట గాంధీ మహాత్ముని గొప్ప గుణముగా ఈ రూపకమున నిరూపించబడినది. ఈ రూపకం/ నాటకం యొక్క ఆరంభంలో తెరవెనుక నటీ సూత్రధారుల సంభాషణ ద్వారా గాంధీ మహాత్ముని 150 వ జన్మదినోత్సవం కోలాహలముగా జరుగుచుండుట తెలుపబడినది. వారి సంవాదమున గాంధీ సత్యశోధన అని పేర తన ఆత్మ కథను వ్రాశారని దానిని హోసకేరే నాగప్ప శాస్త్రి సంస్కృత భాషలోకి అనువదించారని తెలుపబడినది. దానిని ఆధారంగా చేసుకుని ప్రస్తుతం తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం కులపతులైన ఆచార్య శ్రీరామకృష్ణమూర్తిచే రచించబడిన సంకల్ప బలమ్ అను రూపకాన్ని ప్రదర్శించడానికి వారు రంగం సిద్ధం చేశారు.

గాంధీ ఆత్మకథ –శుభ్రమతీ ఆశ్రమంలో ప్రాతః కాలమందు గాంధీ వ్రాస్తూ ఇలా అనుకున్నారు. నాలుగైదేళ్లనాడు కొంతమంది పెద్దలు, నా తోటి ఉద్యమకారుల ప్రోత్సాహం కారణంగా నా ఆత్మకథను రాయటం మొదలుపెట్టి ఒక పుటను పూర్తి చేసి దానిని త్రిప్పేతంటలో ముంబై నగరంలో అలజడుల వల్ల ఆ పని ఆగిపోయింది. తర్వాత నేను యరవాడ జైలుకు వెళ్ళవలసి వచ్చింది. అక్కడ నా తోటి ఖైదీలలో ఒకరైన శ్రీ జయరామయ్య మిగతా పనులన్ని పక్కనపెట్టి నా ఆత్మ కథను పూర్తి చేయమన్నారు. మనసు వేరే పనికి

సంబంధించిన ఆలోచనలలో ఉంది. అందువల్ల ఆ పనిని చేయలేకపోయాను. యరవాడ జైలు నుండి విడుదలయ్యాక శ్రీమదానంద స్వామి ప్రేరణచే నవజీవన్ పత్రిక కోసం వారానికి ఒక అధ్యాయం చొప్పున రాయటం మొదలుపెట్టాను. మౌనవ్రతంలో ఉన్న నా వద్దకు ఒక దైవ భక్తుడు వచ్చి ఆత్మకథ వ్రాయడం పాశ్చాత్య సంప్రదాయం, వ్రాయ వద్దని నన్ను వారించాడు. మళ్ళీ నేను ఆలోచించి రాయటంలో తప్పేమీ లేదని నిర్ధారించుకున్నాను.

గాంధీజీ సత్యభాషణము – ధర్మమే ప్రపంచమంతటికీ ఆధారం అని వేదవాక్కు. ధర్మానికి ప్రాణం నీతి, నీతిమంతుడే సత్య స్వరూపుడైన ఈశ్వరుని ఉపాసించేవాడవుతున్నాడు. సత్యం కన్నా వేరైనది భ్రాంతి. సత్యాన్ని సాధించడంలో నా శరీరాన్ని అయినా ఆహుతి చేయడానికి వెనుకాడను. నా శ్రద్ధ అలాంటిది, ఈ శ్రద్ధ ఎలా స్థిరమవుతుందో తెలుసుకోవాలనుకునే వారు తెలుసుకోండి. సత్యమే శ్రద్ధకు ఆధారం. క్రైస్తవ మతం, ఇస్లాం మతం కూడా దీనినే సమర్థిస్తున్నాయి. సత్యం మళ్ళీ విజయాన్ని పొందాలి, సత్యాగ్రహానికి శాస్త్రీయమైన ప్రయోజనాన్ని వర్ణించడమే నా ఉద్దేశ్యం. అల్పమైన దానిని విడిచి పెట్టే మానవుడు ఉన్నతుడవుతాడు. ఆ ధర్మాన్ని నా సహధర్మచారిణి కూడా అనుసరించింది. అదే ఆమెకు బలము. అని దక్షిణాఫ్రికాలోని దర్బన్ నగరంలో ఉన్నప్పుడు జరిగిన సంఘటనను పేర్కొనడం జరిగింది.

గాంధీజీ కస్తూరిబాకు ఇంటివైద్యము చేయుట – కస్తూరిబా తీవ్రమైన అనారోగ్యం పాలయ్యింది. ఆమెను భుజానికి ఎత్తుకొని గాంధీ వైద్యుని వద్దకు వెళ్లి మిత్రమా! నా భార్య రోగగ్రస్తురాలు అయింది అని వైద్యునికి చెప్పాడు. గాంధీతో పాటు ఆయన పెద్ద కుమారుడు మణిలాల్ కూడా వచ్చాడు. వైద్యుడు ధైర్యం చెప్పి చికిత్స చేస్తానన్నాడు. మూడుసార్లు రోగగ్రస్తురాలైన ఈమెకు ఇంటి మందులతోనే ఆరోగ్యం చేకూరింది అన్నాడు గాంధీ. ఇంటిలోని అల్లం, మిరియాలు మొదలైన కారంగా ఉండే పదార్థాలతో మా అమ్మకు రోగం నయమైంది అన్నాడు మణిలాల్. ఈ రోజుల్లో వాడే మందు బిళ్ళలు తీసుకోకుండానా? అని వైద్యుడు ఆశ్చర్యం ప్రకటించాడు.

अर्थशास्त्रप्रवर्तके कौटिल्ये रीतिः, नीतिः, त्यागः, तपस्या, वीरता, दूरदर्शता, दृढसंकल्पः, वद्वत्ता च अनन्यसदृशाः वशष्टागुणाः व्यराजन्त। अत्यन्तं सुवशालः आर्यावर्तः यदा खण्डशः वकीर्णो बभूव तदा महापद्मनन्दः मगधराज्यं परिपालयामास। अजातशत्रोः बिम्बिसारस्य वंशजोऽयं महापद्मनन्दः नैकवधभोगान्, उपभुञ्जानः कालं यापयामास । तस्मिन् समये कौटिल्यः लब्धजन्मा अभवत्। तस्मिन्नेव समये यूनानीराजः अलक्सेन्द्रः भारतस्य लघुराज्यानि आचक्रमे। लघुराज्यानां राज्ञांपरस्परवैषम्येन अलग्जेण्डर् चक्रवर्तिणः वजयाय आक्रमणाय च प्रधान कारणमासीत्। तदा कौटिल्यस्य महता प्रयासेन अर्थशास्त्रप्रणयनेन च सर्वाण भारतस्य लघुराज्यानि अखण्डभारतरूपेण एकीकृतानि आसन्।

आसन्। कौटिल्यस्य समये भारतस्य सीमा पश्चिमदिश गान्धारपर्यन्तं दक्षणदिश महिशूरू महिशूरू मैसूर अखण्डतया व्याप्ता आसीत्।

कौटिल्यस्य बाल्ये एव मातापतरौ दिवङ्गतौ । तथाप सः गुरुकुले वसन् अनुशासनबद्धस्सन् सम्यक् शास्त्राध्ययनं चकार। अयं स्वयं कुटीरेषु वसन् युवानं चन्द्रागुप्तं महाराजरूपेण अभ्यसन्चत्। अयं कदाप शासको न बभूव। अथाप प्रतिज्ञां वधाय सुदृढशासनव्यवस्थां चकार। नन्दवंशराजभक्तं राक्षसामात्यं चन्द्रगुप्तस्य मन्त्रिरूपेण नियोजयामास। तदनु पुनर्ज्ञानार्जनाय पर्णकुटीरेषु जीवनं यापयामास। अखण्डसाम्राज्यस्य सुदृढतायै सः चन्द्रगुप्तेन सह सेल्यूकसनामकस्य अलक्सेन्द्रस्य सेनापतेः पुत्र्याः हेलन्नामकायाः ववाहं कारयामास। तादृशो दूरदर्शी अव्याजदेशभक्तः क्रस्तोः पूर्वं तृतीयेशतके जनि लब्ध्वा राज्यस्य स्थिरतायै चाणक्यनीतिम्, अर्थशास्त्रं च रचयामास। चाणक्यनीतौ सप्तदश अध्यायाः सन्ति। आहत्य 340 श्लोकाः सन्ति। तत्र आदर्शजीवनयापनाय अमूल्या वषयाः दृश्यन्ते।

यथा

"यस्मिन् देशे न सम्मानः न वृत्तः न च बान्धवाः।
न च वद्यागमोऽप्यस्ति वासं तत्र न कारयेत्॥" इति

यस्मिन् देशे आदरभावो नास्ति, जीवका नास्ति, बान्धवाः न सन्ति, वद्याधगमोपायः नास्ति, तस्मिन् देशे वासः न कदाप करणीयः। अप च -

"परोक्षे कार्यहन्तारं प्रत्यक्षे प्रयवादिनम् ।
वर्जयेत्तादृशं मत्रं वषकुम्भं पयोमुखम् ॥" इति

सम्मुखे मधुरभाषी, परोक्षे कार्याणां नाशयिता, सखा पयोमुखवषकुम्भं इव सर्वदा त्याज्यः एव। एवं चाणक्यनीतौ जीवनोपयोगनः अनेके श्लोकाः समुल्लसन्ति।

कौटलीयमर्थशास्त्रं प्रायः वश्वस्य सर्वासु भाषासु अनूदितम्। इदं च चन्द्रगुप्तस्य राज्याभषेकानन्तरं समग्रभारतराष्ट्रस्य एकतायै, सुस्थिरतायै तस्योपदेशाय च लखतम्। सः अतीव वस्तृतोऽयं ग्रन्थः। अस्य रचनासमयस्तु क्रस्तोः पूर्वं तृतीयशतकम्। अस्य च मूलं कौटिल्यस्य स्वानुभव एव। राजनीतिशास्त्रं, वशेषतया शासनव्यवस्था अत्र सम्यक् चर्चतम् । अस्य प्रथमाधकरणे दण्डनीतिनिरूपणनामके शुक्रनीत्यादीनां सारः संगृहीतः। शास्त्रे रक्षते देशे शास्त्रचन्ता प्रवर्तते" इति सुभाषतं घोषयमास कौटिल्यः। स्वयमप कथयति - "पृथव्या लाभे पालने च यावन्त्यर्थशास्त्राण पूर्वाचार्यैः प्रस्तुतानि प्रायः तानि संहृत्य एकमदमर्थशास्त्रं कृतम्' इति। अस्य ग्रन्थस्य लेखकः कौटिल्यः महापण्डितः, नीतिशास्त्रकोवदः, भारतदेशस्य महान् नेता च आसीत्। अस्य अनुपमा कृतिः अर्थशास्त्रं सर्वदा सर्वथा च वश्वजनोपयोगनी भवति।

కౌటిల్యుడు : సంస్కృత వాఙ్మయంలో పదునాలుగు విద్యలతోపాటు నాలుగు విద్యలు కలుపబడ్డాయి. ఆ పద్దెనిమిది విద్యలు – నాలుగు వేదాలు, ఆరు వేదాంగాలు, మీమాంస, న్యాయం, పురాణం, ధర్మశాస్త్రం, ఆయుర్వేదం, ధనుర్వేదం, గాంధర్వం, అర్థశాస్త్రం అనేవి. ఈ విద్యలన్నింటిలో అర్థశాస్త్రం ఎంతో గొప్పది. ఈ అర్థశాస్త్రవేత్తలలో కౌటిల్యుడు ప్రముఖుడు. అతడు చాణక్యుడని సుప్రసిద్ధుడు. ఇతనికే విష్ణుగుప్తుడు, వాత్స్యాయనుడు అని కూడా నామాంతరాలున్నాయి. ఇతనిచే రచించబడిన అర్థశాస్త్రం ప్రపంచ సాహిత్యంలోనే సుప్రసిద్ధమైంది. అర్థశాస్త్రంలో రాజనీతి, కూటనీతి, శాసనవ్యవస్థలు చక్కగా నిరూపించబడ్డాయి.

అర్థశాస్త్ర ప్రవర్తకుడైన కౌటిల్యునిలో రీతి, నీతి, త్యాగం, తపస్సు, వీరత్వం, దూరదృష్టి, సంకల్పబలం, విద్వత్త్వం మొదలైన విశిష్ట గుణాలెన్నో ఉన్నాయి. సువిశాలమైన ఆర్యావర్తం ముక్కలు ముక్కలుగా ఉన్నప్పుడు మహాపద్మనందుడు మగధ రాజ్యాన్ని పరిపాలిస్తున్నాడు. అజాతశత్రువైన బింబిసారుని వంశంలో పుట్టిన ఈ మహాపద్మనందుడు అనేక భోగాల్ని అనుభవిస్తూ కాలం గడిపేవాడు. అదే సమయంలో కౌటిల్యుడు జన్మించాడు. అప్పుడే గ్రీకు రాజైన అలెగ్జాండర్ భారతదేశంలోని చిన్న చిన్న రాజ్యాల్ని ఆక్రమించసాగాడు. చిన్న చిన్న రాజ్యాల రాజుల మధ్య నెలకొని ఉన్న తగాదాలే అలెగ్జాండర్ ఆక్రమణలకు, విజయాలకు

కారణమయ్యాయి. అప్పుడు కౌటిల్యుడు అర్థశాస్త్రాన్ని రచించి, అతికష్టం మీద చిన్న రాజ్యాలన్నింటిని సంఘటితపరచి, 'అఖండ భారతాన్ని' ఏర్పరచాడు. కౌటిల్యుని కాలంలో భారతదేశం. పశ్చిమాన గాంధార దేశం వరకు, దక్షిణాన మైసూర్ వరకు ఒకే రాజ్యంగా వ్యాపించింది. కౌటిల్యుని బాల్యమందే తల్లిదండ్రులు స్వర్గం చేరిరి. అయినప్పటికీ గురుకులంలో నివసిస్తూ చక్కగా శాస్త్రాధ్యయనం చేశాడు. ఇతడు తాను కుటీరాల్లో నివసిస్తూనే యువకుడైన చంద్రగుప్తుణ్ణి మహారాజుగా అభిషేకించాడు. ఇతడెన్నడూ పరిపాలకుడు కాలేదు. తన ప్రతిజ్ఞ ప్రకారం చక్కని శాసన వ్యవస్థను నెలకొల్పాడు. నందవంశీయులకు అత్యంత విశ్వసనీయుడైన రాక్షసమంత్రిని చంద్రగుప్తునికి మంత్రిగా నియోగించాడు. తర్వాత జ్ఞానార్జనకు తిరిగి పర్ణకుటీరాల్లో జీవించాడు. అఖండ సామ్రాజ్యం సుస్థిరంగా ఉండటానికి అలెగ్జాండర్ సేనాపతియైన సెల్యూకస్ కుమార్తె "హెలెన్'తో చంద్రగుప్తుని వివాహం చేశాడు. అటువంటి దూరదృష్టి , అవ్యాజ దేశభక్తి గల చాణక్యుడు రాజ్య సుస్థిరత కోసం 'చాణక్యనీతి'ని, అర్థశాస్త్రాన్ని రచించాడు.

చాణక్య నీతిలో మొత్తం 17 అధ్యాయాలు, 340 – శ్లోకాలు ఉన్నాయి. దీనిలో ఆదర్శజీవనం గడపడానికి కావల్సిన అమూల్య సందేశాలున్నాయి.

यस्मिन् देशे न सम्मानः न वृत्तः न च बान्धवाः । –

न च वद्यागमोऽप्यसस्तित्र वासं तत्र न कारयेत् ॥

ఏ ప్రాంతంలో గౌరవం, వృత్తి, బంధువులు, విద్య ఉండవో అక్కడ ఎప్పుడూ నివసించకూడదు.

परोक्षे कार्यहन्तारं. प्रत्यक्षे प्रयवादिनम् ।

वर्जयेत्तादृशं मत्रं वषकुम्भं पयोमुखम् ॥

మన ముందు మధురంగా మాట్లాడుతూ, పరోక్షంలో మన పనుల్ని చెడగొట్టే మిత్రుడు , అమృతం పై భాగమునందుండి విషంతో నింపబడిన కుండ వంటివాడు. అటువంటి మిత్రుని అవశ్యం విడిచిపెట్టవలయును.

ఈ విధంగా చాణక్యనీతి గ్రంథంలో జీవితానికి ఉపయోగపడే అనేక శ్లోకాలు ఉన్నాయి.

కౌటిల్యుని అర్థశాస్త్రం దాదాపు ప్రపంచ భాషలన్నింటిలోకి అనువదింపబడింది. ఇది చంద్రగుప్తుని రాజ్యాభిషేకానంతరం సమగ్ర భారతదేశపు ఐక్యత కోసం, సుస్థిరత కోసం రచింపబడింది. సువిస్తృతమైన ఈ గ్రంథం క్రీ.పూ. మూడవ శతాబ్దిలో రచింపబడింది. దీనికి కౌటిల్యుని స్వానుభవమే మూలం.దీనిలో రాజనీతిశాస్త్రం , పరిపాలనా వ్యవస్థ విశేషంగా చర్చించబడినాయి. ఈ గ్రంథమందలి 'దండనీతి నిరూపణమనే ప్రథమాధికరణంలో శుక్రనీతి మున్నగువాటి సారం గ్రహింపబడింది. శాస్త్రముచే రక్షించబడే దేశమందే శాస్త్ర రచన, పఠనాదులు సాధ్యమవుతాయని కౌటిల్యుడు నినదించాడు. తన గ్రంథాన్ని గూర్చి అతడిలా పలికాడు . "రాజ్యప్రాప్తికి, రాజ్య సుభిక్షపాలన కోసం పూర్వులచే రచించబడిన అర్థశాస్త్ర గ్రంథాలన్ని సంగ్రహించి ఒకే అర్థశాస్త్ర గ్రంథాన్ని రచించాను. " కౌటిల్యుడు మహాపండితుడు, నీతిశాస్త్ర కోవిదుడు, భారతదేశ నాయకుడు. ఇతని 'అర్థశాస్త్రం' సాటి లేని గ్రంథమై సదా లోకోపకారమై నిలిచింది.

3. भरतमुनिः -

वश्वसाहित्यस्य सुनिशतपरिशीलनाय उपयुज्यमानं भारतीयम् अलङ्कारशास्त्रम्। अलङ्कारशास्त्रस्य आदिमः ग्रन्थराजः नाट्यशास्त्रम् । अभनयदृष्ट्या निशतवचारणदृष्ट्या च नाट्यशास्त्रम् अद्यप प्रामाणकतां भजति।

भरतमुनिः क्र.पू.1000-500 मध्यसमये आसीदिति चरित्रकाराः निर्णीतवन्तः। नाट्यशास्त्रम् आदौ लघुग्रन्थः इति तदनु अनेकाः रचनाः संयोज्य बृहद्ग्रन्थरूपेण परिणत इति अभप्रयन्ति अभज्ञाः। अत एव तत्रत्यवषयवभागे, वषयववरणे एका क्रमपद्धतिः न दृश्यते। अत्र न केवलं काव्यवमर्शः, रूपकवचारोऽप दृश्यते। अत एव नाट्यशास्त्रस्य आचार्यैः अनेकानि व्याख्यानानि प्रणीतानि। तेषु व्याख्यानेषु अभनवगुप्तस्य अभनवभारती व्याख्यानं प्रमुखम्। तच्च अपूर्णम् । न केवलम् अभनवगुप्तः, अप तु उद्भटः, भट्टलोल्लटः, शङ्कुकः, भट्टनायकः, राहुलः, भट्टतौतः, कीर्तिधरः, वामदेवः, मातृगुप्तः इत्यादयः व्याख्यानकाराः भरतस्य नाट्यशास्त्रस्य व्याख्यानं चक्रुः।

भरतस्य नाट्यशास्त्रे 36 अध्यायाः उपलभ्यन्ते। एकैकस्मिन्नध्याये एकैको वषयः प्रतिपादितः। भरतः काश्मीरशैवदर्शनावलम्बी आसीत्। अतः तद्दर्शनानुसारं तद्गतशवतत्त्वानि ३६ संख्याकानि मनस निधाय तदनुसारमेव ३६ अध्यायान् निर्ममे इति वमर्शकाः वभावयन्ति।

नाट्यशास्त्रे प्रतिपाद्यमाना वषयाः एव भाषासाहित्यपर्यालोचने उपयुक्ताः भवन्ति। अन्ये च काव्यशास्त्रीयग्रन्थाः मम्मटस्य काव्यप्रकाशः, वद्यानाथस्य प्रतापरुद्रीयम् इत्यादयः ग्रन्थाः भरतस्य नाट्यशास्त्रमाधारीकृत्यैव लखताः। प्रायः नाट्यशास्त्रे वचरणीया अंशाः एकादश भवन्ति

रसा भावा ह्यभनयाः धर्मी वृत्तप्रवृत्तयः। सद्धः स्वाराः तथातोद्यं गानं रङ्गश्च संग्रहः॥

1. नवरसाः 2. एकोनपञ्चाशत् भावाः 3.चत्वारः अभनयाः 4.द्वौ धर्मणौ 5.चतस्रः वृत्तयः 6.चतस्रः प्रवृत्तयः 7.द्वौ सद्धी 8.सप्तस्वराः 9.चतुर्वधम् आतोद्यम् 10.पञ्चवध गानम् 11.त्रिवधः रङ्गश्च प्रधानतया वचारिताः। शृङ्गारादिरसनिरूपणस्य मूलग्रन्थः नाट्यशास्त्रमेव। अस्य ग्रन्थस्य मुख्यं मानसीवश्रान्तिः। तत्रैव निर्दिशति भरतमुनिः –

दुःखार्तानां श्रमार्तानां शोकार्तानां तपस्विनाम्।

वश्रान्तिजननं लोके नाट्यमेतत् भ वष्यति॥ इति।

सकलाः वद्याः, सकलाः कलाश्च, सकलानि ज्ञानानि, सकलानि शल्पानि, योगः, इत्यादयः सर्वेऽप नाट्ये एव प्रतिष्ठितानि भवन्तीति भरतस्य आशयः।

न तज्ज्ञानं न तच्छिल्पं न सा वद्या न सा कला।

नासौ योगो न तत्कर्म नाट्येऽस्मिन् यन्न वद्यते॥ इति।

नाट्यशास्त्रमतीव प्राचीनं भवति। तस्य लेखकः भरतमुनिः रसवादी आचार्यः

"न हि रसादृते कश्चिदर्थः प्रवर्तते। – तत्र वभावानुभावव्यभचारि संयोगाद्रसनिष्पत्तः॥" इति।

काव्ये रस एव जीवातुभूतः इति स मनुते । एकादशनाट्याङ्गैस्सह काव्यतत्त्वानि शब्दार्थववेचनम्, काव्यगुणाः, अलङ्काराः, रीतयः, वृत्तयश्च नाट्यशास्त्रे सम्यग्विवेचतानि। अतः संस्कृतकाव्यशास्त्रस्य नाट्यशास्त्रं मूलं भवति।

भरतमुनिः काश्मीरे क्र.पू.500 तः पूर्वमेव जनि लेभे। तदीयाः शष्या अप भरतशब्दे प्रसद्धा आसन्। अत एव आदिमः भरतः, प्रथमः भरतः, वृद्धभरतः इति अनेके भरतनामधारिणः संदृश्यन्ते। परं प्रथमः भरतः मुनिरेव नाट्यशास्त्रं ललेख। अस्य भरत इति नाम पत्रा कृतम् । इतरेषां च नामानि संप्रदायप्रसद्धानि भवन्ति। नाट्यं नाम अवस्थानुकृतिः अवस्थाश्च लोके एव दृश्यन्ते। अवस्थानाम् अनुकरणमेव नाट्यम्। परं तच्च रसाश्रयं स्यादिति प्रतिपादनमेव नाट्यशास्त्रस्य प्रधानं लक्ष्यं भवति। रसः आनन्दः स च चत्स्वरूपः, तस्यानुभूतिरेव काव्यनाटकानां प्रथमं ध्येयमति भरतस्य आशयः।

భరతముని: ప్రపంచ సాహిత్యాన్ని సునిశితంగా పరిశీలించుటకు భారతీయుల అలంకారశాస్త్రమే బాగా ఉపకరిస్తుంది. అలంకారశాస్త్రంలో మొట్టమొదటి గ్రంథరాజం నాట్యశాస్త్రమే. అభినయ దృష్టిపరంగాను, సునిశిత విమర్శపరంగాను నాట్యశాస్త్రమే నేటికీ ప్రామాణికంగా నిలుస్తుంది.

భరతముని క్రీ.పూ. 1000 - 500 మధ్యకాలంలో ఉన్నాడని చరిత్రకారులు నిర్ణయించారు. నాట్యశాస్త్రం మొదట్లో చిన్నగ్రంథంగా ఉండి, తర్వాత అనేక రచనలు దీనిలో కలిసి పెద్ద గ్రంథంగా మారిందని విద్వాంసులు అభిప్రాయపడుతున్నారు. కాబట్టే ఆ గ్రంథ విషయ విభాగంలోగాని, విషయ వివరణలోగాని ఒక క్రమపద్ధతి కనబడటం లేదు. ఇందులో కేవలం కావ్య విమర్శే కాదు, నాటక విమర్శ కూడ కన్పిస్తుంది. అందుకనే నాట్యశాస్త్రానికి ఆచార్యులు అనేకులు వ్యాఖ్యానాల్ని రచించారు. ఆ వ్యాఖ్యానాల్లో అభినవగుప్తుని 'అభినవ భారతి' వ్యాఖ్యానం ప్రముఖమైంది. కాని అది అసంపూర్ణమైంది. ఉద్భటుడు, భట్టలోల్లటుడు, శంకుకుడు, భట్టనాయకుడు, రాహులుడు, భట్టతౌతుడు, కీర్తిధరుడు, వామదేవుడు, మాతృగుప్తుడు మున్నగువారు భరతుని నాట్యశాస్త్రానికి వ్యాఖ్యానాన్ని వ్రాశారు.

భరతుని నాట్యశాస్త్రంలో 36 అధ్యాయాలు లభిస్తున్నాయి. ఒక్కొక్క అధ్యాయంలో ఒక్కో విషయం ప్రతిపాదించబడింది. భరతుడు కాశ్మీర శైవదర్శనావలంబికుడు. శైవదర్శనం ప్రకారం పరమాత్మ తత్త్వాలు 36 కాబట్టి అదే సంఖ్యలో అధ్యాయాల్ని రచించాడని విమర్శకులు భావిస్తున్నారు.

నాట్యశాస్త్రమందు ప్రతిపాదించబడిన విషయాలు భాషా సాహిత్యాల పర్యాలోచనకు ఉపకరిస్తున్నాయి. ఇతర అలంకారిక గ్రంథాలైన మమ్మటుని కావ్యప్రకాశిక, విద్యానాథుని ప్రతాపరుద్రయశోభూషణం మొదలైనవి భరతుని నాట్యశాస్త్రమాధారంగానే రచించబడ్డాయి. సాధారణంగా నాట్యశాస్త్రంలో 11 అంశాలు చర్చించబడ్డాయి. అవి – 1) నవరసాలు, 2) 19 భావాలు, 3) నాలుగు అభినయాలు, 4) రెండు ధర్మాలు 5) నాల్గు వృత్తులు, 6) నాల్గు ప్రవృత్తులు, 7) రెండు సిద్ధులు, 8) సప్తస్వరాలు, 9) నాలుగు విధాలైన ఆతోద్యం, 10) ఐదు రకాలైన గానం, 11) త్రివిధ రంగాలు.

శృంగారాది రస నిరూపణకు మూలగ్రంథం నాట్యశాస్త్రమే. ఈ గ్రంథ ముఖ్య ప్రయోజనం మానసిక విశ్రాంతి. ఇదే విషయాన్ని స్వయంగా భరతుడే చెప్పాడిలా .

దుఃఖితులకు, శ్రామికులకు, బాధితులకు, తపస్వులకు నాట్యశాస్త్రం విశ్రాంతిని కల్గిస్తుంది. సకల విద్యలు, సకల కళలు, అన్ని జ్ఞానాలు, శిల్పాలు, యోగం మున్నగువన్నీ నాట్యమందే ఉన్నాయని భరతుని ఆశయం.

न तज्ज्ञानं न तच्छिल्पं न सा वद्या न सा कला।

నాట్యశాస్త్రం అతి ప్రాచీనమైంది. దీని కర్తయైన భరతుడు రస సంప్రదాయవాది. రసము లేకుండా ఏ అర్థం ప్రవర్తిల్లదని భరతుని నమ్మకం. "విభావ – అనుభావ – వ్యభిచారి భావ సంయోగం వలన రసనిష్పత్తి కల్గుతుంద"ని భరతుని సిద్ధాంతం. కావ్యంలో రసమే ఆత్మ అని అతడు భావించాడు. పదకొండు నాట్యాంగాలతోపాటు కావ్య తత్త్వాలైన శబ్దార్థ వివేచనం, కావ్యగుణాలు, అలంకారాలు, రీతులు, వృత్తులు నాట్యశాస్త్రమందు చక్కగా వర్ణించబడ్డాయి. కాబట్టే సంస్కృత కావ్యశాస్త్రానికి నాట్యశాస్త్రం మూలమైంది. భరతముని కాశ్మీర్ ప్రాంతంలో క్రీ.పూ. 500 ముందే జన్మించాడు. అతని శిష్యులు కూడ భరత శబ్దంతో

సుప్రసిద్ధులయ్యారు. అందుకనే ఆదిమభరతుడు. మొదటి భరతుడు, వృద్ధభరతుడు ఇలా చాలామంది భరతుడనే పేరు గలవారు కన్పిస్తారు. వారిలో మొదటి భరతముని నాట్యశాస్త్రాన్ని రచించాడు. అతనికి భరతుడనే పేరు తండ్రి పెట్టాడు, ఇతరులకు ఆ పేర్లు సంప్రదాయసిద్ధంగా వచ్చాయి.

ఉన్న స్థితిని అనుకరించడమే నాట్యం. ఈ అనుకరణ రసవత్తరంగా ఉండాలనేదే నాట్యశాస్త్ర లక్ష్యం. రసానందం చిత్స్వరూపం. రసానుభూతిని కల్గించడమే కావ్య నాటకాల ప్రథమ ధ్యేయం కావాలని భరతుని ఆశయం.

4. भारवः

अयं महाकवः भारतस्य कतमं जनपदं स्वजनुषाऽलमकार्षीत्, कस्य वा वंशस्यावतंसतां गतः इत्यादयाप न निर्णयपथमारोहति। तथाप प्रचलतप्रवादमनुसन्धाय भारवेः कालनिर्णयवषये केवलं कतिपयैः बहिरङ्गैः एव प्रमाणैः कञ्चिदुन्नेतुं पार्यते नान्तरङ्गैः। अवन्तिसुन्दरीकथायां लखतां कथामनुसृत्य कौशकगोत्रोत्पन्नस्य नारायणस्वामनः पुत्रो भारवः। भारवेः पूर्वजाः पूर्वं उत्तरपश्चिम-भारतान्तर्गतम् आनन्दपुरं नाम नगरमध्यूषुः। परतश्च ते नासकनामकं दक्षणभारतनगरमायाताः। तीर्थाटनकाले एकदा काञ्चीनृपः संहवष्णुस्तं स्वराजधानीमानाययत् । संहवष्णुतनयेन राजकुमारमहेन्द्रवक्रमेण स तत्र सानन्दमुवास। तस्य पुत्रो मनोरथनामासीत्। तस्य प्रपौत्रः दण्डी बभूव।

भारवः शैव आसीत्। भारवरिति नाम ऐहोल शलालेखे निम्नलखतरूपेण प्राप्यते -

येनायोजि न वेश्म स्थिरमर्थवधौ ववेकना जिनवेश्म स वजयतां रवकीर्तिः कवताश्रतकालदास भारवः।।

अयं पुलकेशनो द्वतीयस्य क्रीस्तीय 634 सामयिंकः शलालेखः। अतो भारवस्तत्पूर्वतनः सम्भवति। एवं समयः क्रीस्तीय षष्ठं शतकम् इति मन्तुं युज्यते।

अस्य कवेः करातार्जुनीयाख्यमेकमेव काव्यमुपलभ्यते। संस्कृतवाङ्मयगतपञ्चमहाकाव्येषु अन्यतममेतत्। इह अष्टादशसर्गाः समुल्लसन्ति। अस्मिन् हि महाकाव्यस्य अखलानि लक्षणानि परिपूर्णतया अभव्यक्तिमुपगतानि वभाव्यन्ते । कववरोऽयमलङ्कारशास्त्रनिपुणो

नीतितन्त्रेषु प्रकाण्डपण्डितः, प्रौढो वैय्याकरणश्चासीत्। तस्मादेव कारणादर्थगौरवद्दश राजनीतिरहस्यनिरूपणाधया च काव्यमदं काव्यान्तरेभ्यः अतितरां वैशष्ट्यमावहति। वर्णनशैली नास्यौजःपूर्णाः। यद्यप भारवेः भाषा अर्थगाम्भीर्यवशात् क्वचत् कल्पिष्टा सञ्जाता, तथाप रसगर्भनिर्भरत्वात् सा माधुर्यम्मनागप न वजहाति। बाह्यरूपमेवास्य कठिनं प्रतीयते नारिकेलफलवत्। आभ्यन्तरस्तु तत्सरसरससम्भृतमानन्दमेव आतनुते। अस्य कवतायां सूक्तयोऽप मनोहरतराः घटिताः। कथानकस्य अगुरुत्वेऽप तत्र चरित्रचत्रणचमत्कारः, कल्पनाकमनीयता, गम्भीरभावना सन्निवेशः चत्रकाव्यरचनानैपुण्यञ्च महाकाव्यमदम् अत्युच्चसम्मानसम्माने आसने प्रतिष्ठापयन्ति।

భారవి : భారవి మహాకవి భారతదేశంలో ఏ ప్రాంతంలో జన్మించాడు? ఏ వంశానికి చెందినవాడు అనే అంశాలు నేటికీ నిర్ణయింపశక్యం కాకున్నాయి. అయినప్పటికి లోకంలో ప్రచారంలో ఉన్న కథలననుసరించి, భారవి కాలవిషయం నిర్ణయించడానికి కొన్ని ప్రమాణాలు దొరుకుతున్నాయి.

"అవంతిసుందరీకథా' గ్రంథాన్ని అనుసరించి కౌశికగోత్రోత్పన్నుడైన నారాయణస్వామి కుమారుడు భారవి. భారవి పూర్వులు ఉత్తర – పశ్చిమ (వాయవ్య) భారతమందలి ఆనందపురం అనే నగరంలో నివసించేవారు. తర్వాత వారు దక్షిణ భారతమందలి 'నాసిక్' ప్రాంతానికి వచ్చారు. భారవి తీర్థాటన చేస్తూ ఒకసారి కాంచీనగర రాజైన సింహవిష్ణువుచే ఆహ్వానించబడినాడు. సింహవిష్ణువు కుమారుడైన మహేంద్రవిక్రమునితో కలిసి అక్కడే ఆనందంగా నివసించాడు. అతని మునిమనుమడు దండి. భారవి శైవుడు. భారవి పేరు ఐహోల్ శిలాశాసనంలో కన్పిస్తుంది.

येनायोजि न वेश्म स्थिरमर्थवधौ ववेकना जिनवेश्म।

स वजयतां रवकीर्तिः कवताश्रतकालदास भारवः।

ఈ శాసనం రెండవ పులకేశికాలానికి సంబంధించినది. క్రీ.శ. 634 కాలానికి చెందినది. దీన్ననుసరించి భారవి క్రీ.శ. 634 కన్నా పూర్వుడని తెలుస్తుంది. ఈ విధంగా భారవి కాలం క్రీ.శ. 6వ శతాబ్దిగా భావించబడుతుంది.

ఈ కవికి సంబంధించి 'కిరాతార్జునీయం' అనే ఒకే ఒక్క కావ్యం లభిస్తుంది.

కిరాతార్జునీయము – సంస్కృత వాఙ్మయంలో సుప్రసిద్ధాలైన పంచమహాకావ్యాల్లో ఇది ఒకటి. ఈ కావ్యంలో 18 సర్గలున్నాయి. మూలకథ మహాభారతములోని వనపర్వమునుండి స్వీకరింపబడినది. వ్యాసుని ఉపదేశంమేరకు అరణ్యవాసంచేస్తున్న పాండవులలో మధ్యముడైన అర్జునుడు పాశుపతాస్త్రాన్ని పొందడానికి తపస్సును చేయాలనుకుంటాడు. దానికోసం ఇంద్రకీలాద్రి పర్వతాన్ని చేరుకుంటాడు. ఆతని తపస్సును పరీక్షించడానికి శివుడు కిరాతరూపంలో అక్కడికి చేరుకుంటాడు. అదేసమయానికి అక్కడకు వచ్చిన అడవిపందిపై వారిరువురు బాణప్రయోగం చేస్తారు. మరణించిన పంది తమ బాణములవలననే మరణించినదని ఇద్దరు వాదులాడతారు. ఇద్దరూ తీవ్రమైన యుద్ధాన్ని చేస్తారు. అర్జునుని పరాక్రమానికి మెచ్చిన పరమశివుడు తన నిజరూపాన్ని ధరించి అర్జునుని పాశుపతాస్త్రంతో అనుగ్రహిస్తాడు. మహాకావ్య లక్షణాలన్నీ పరిపూర్ణంగా ఈ కావ్యంలో ఉన్నాయని విమర్శకులు భావిస్తున్నారు. భారవి మహాకవి ఆలంకారిక శాస్త్ర నిపుణుడు, నీతిశాస్త్రంలో మహాపండితుడు, గొప్ప వ్యాకరణవేత్త.

ఉపమాకాళిదాసస్య , భారవేరర్థగౌరవమ్ అని నానుడు. భారవి కవిత్వంలో అర్థగౌరవం మెండు. అతని కావ్యం అర్థగౌరవదృష్టితో, రాజనీతి రహస్యాలను నిరూపించడంలో ఇతర కావ్యాల కన్నా విశిష్టమైందిగా నిలిచింది. తక్కువపదాలతో అనల్పార్థాన్ని చెప్పడం భారవి ప్రత్యేకత.' హితం మనోహారి చ దుర్లభం వచః 'వంటి సూక్తులు భారవియొక్క అర్థగాంభీర్యాన్ని తెలియజేస్తాయి.

నిజానికి మూలకథ చిన్నదే అయినప్పటికి, చరిత్ర చిత్రణ చమత్కారం, కల్పనాకమనీయతతో కూడిన సన్నివేశ ఘటన, చిత్రకావ్య రచనా నైపుణ్యం ఈ కావ్యాన్ని మహోన్నతమైన స్థానంలో నిల్పాయి. గంభీరభావాలతో కూడిన సన్నివేశ ఘటన , చిత్రకావ్యరచనానైపుణ్యం ఈ కావ్యాన్ని మహోన్నతస్థాయిలో నిలబెట్టినాయి.

5.माघः

शशुपालवधप्रणेतुर्माघस्य पतामहः सुप्रभादेवः गुर्जराधपस्य वर्मलातदेवस्य मन्त्री आसीत्। माघस्य पता दत्तको नाम वद्वान् दानप्रयश्चासीत्। माघस्य जन्म मीनमल्लाख्यनगरे अभवत् । नगरमदं पुरा वद्याक्षेत्रतया सुप्रथतमासीत् । स्वपतुर्दानशीलतायाः प्रभावात् माघोऽप दानशीली सञ्जातः।सः अनन्तासीमदानदोषेणैव निधनत्वं गतः।

माघस्य पतामहस्य सुप्रभदेवस्याश्रयदातुः- वर्मलतादेवस्य शलालेखः वसन्तगढ्नामके स्थाने प्राप्तः, स च शलालेखः क्रैस्तीय पञ्चवंशत्युत्तरषट्शतततमे **(625)** वर्षे उत्कीर्णः। अतः माघस्य समयः सप्तमशतकं निश्चीयते। अप च माघस्य कालनिर्णये एकमन्यदतिमहत्वपूर्णमन्तरङ्गप्रमाणमप्युलभ्यते ।

अनुत्सूत्रपदन्यासा तद्वृत्तः सन्निबन्धना।

शब्दवद्येव नो भाति राजनीतिरपस्पशा ॥

(शशु **2-112)** अत्र हि काशकावृत्तन्यासग्रन्थयोश्च स्पष्टमुल्लेखोऽस्ति जयादित्यस्य च कालः क्रैस्तीयपश्चाशदुत्तरषट्शत-वर्षाभ्यन्तर एव निश्चीयते। शशुपालवधे काशकावृत्तेरुल्लेखान्माघस्य वामनजयादित्योत्तरभवत्वन्तु सुस्पष्टम् । अतः एवं वधैर्हेतुभर्निश्चीयते यन्माघस्य कालः सप्तमशताब्द्या अन्तिमचरण एवेति तर्कसङ्गतम् ।

यद्यप माघयारकृतिं शशुपालवधं नाम महाकाव्यं वहाय नान्या काचद्रचना दृष्टिपथमायाति। तथाप सूक्तिसंग्रहेषु, औचत्यवचारचर्चादिषु च ग्रन्थेषु कानिचन प्रकीर्णानि पद्यानि माघनाम्ना संगृहीतानि लभ्यन्ते। यानि माघप्रणीतानि ग्रन्थरत्नानि सम्भवेयुरिति कन्तु, अद्यत्वे तानि ग्रन्थरत्नानि नोपलभ्यन्त इति कारणात् नाप भवेयुरन्ये ग्रन्थाः । महाकवेः यशश्चन्द्रिकां भुवनमण्डले प्रसारयितुमतुलं भासुरं शशुपालवध एकमेव रत्नमवाभाति।

माघवरचतमदं महाकाव्यं माघमति तन्नाम्नाप प्रथतम्। अस्मिन् काव्ये वर्णनशैली अतीव प्रौढा, वर्णनमलङ्कारपूर्ण भावगाम्भीर्यसम्भृतश्च । इदञ्च काव्यं वंशतिसर्गसंग्रथतं पञ्चाशदुत्तरषोडशशतमतैः पद्यैः परिगुम्फितं वराजते। अस्य कथावस्तु तु महाभारतादेव सङ्कलतम्। काव्येऽस्मिन् कवेः उत्प्रेक्षापाटवं अनुप्रासोल्लासः, सङ्गीत-नाट्य-व्याकरणालङ्कारराजनीत्याद्यनेक-शास्त्रनैपुण्यन्तु पदे-पदे स्फुटं व्यक्तीभवति। कवेरस्य प्रशंसायां प्रचलतमदमाभाणकप्यत्र स्मरणीयम् ।

उपमा कालदासस्य भारवेरर्थगौरवम् ।

दण्डिनः पदलालत्यं माघे सन्ति त्रयोगुणाः॥ इति।

यद्यप प्रशास्तिरियं प्रशंसकानामतिशयोक्तिमेव व्यक्तीकरोति। तथाप कवरयं संस्कृतवाङ्मयमहोदधे - खल्वत्यन्तभासुरं रत्नमत्यवश्यं संसूचयति।

మాఘుడు : శిశుపాలవధ మహాకావ్యాన్ని రచించిన మాఘకవి తాతగారైన సుప్రభాదేవుడు గుర్జరాధిపుడైన, వర్మలాతదేవుని మంత్రి. మాఘుని తండ్రి దత్తకుడు గొప్ప విద్వాంసుడు, దానప్రియుడు. మాఘుడు 'మీనమల్ల' అనే నగరంలో జన్మించాడు. ఈ నగరం అంతకుముందు విద్యా క్షేత్రంగా సుప్రసిద్ధమైంది. తన తండ్రి ప్రభావం వల్ల మాఘుడు కూడ దాత అయ్యాడు. పరిమితి లేని దానాల వల్ల నిర్ధనుడయ్యాడు.

మాఘుని తాతయైన సుప్రభాదేవునికి ఆశ్రయమిచ్చిన వర్మలాతదేవునికి చెందిన ఒక శిలాశాసనం వసంతగఢ్ ప్రాంతంలో దొరికింది. ఇది క్రీ.శ. 625కు చెందినది. కాబట్టి మాఘుని కాలం క్రీ.శ.7వ శతాబ్దిగా నిర్ణయించబడింది. మాఘుని కాలం నిర్ణయించడానికి ఒక గొప్ప ఆధారం అతని కావ్యంలోని ఒక శ్లోకం ద్వారా లభిస్తుంది .

अनुत्सूत्रपदन्यासा तद्वृत्तः सन्निबन्धना।

शब्दवद्येव नो भाति राजनीतिरपस्पशा ॥

శిశుపాలవధలోని రెండవ అధ్యాయంలోని 112 వశ్లోకం ఇది. దీనిలో కాశికావృత్తిన్యాస గ్రంథాలను గూర్చి స్పష్టంగా ఉల్లేఖించబడింది. జయాదిత్యుని కాలం క్రీ.శ. 650లోపే అని నిశ్చయింపబడింది. శిశుపాలవధ

కావ్యంలో కాశికావృత్తిని ఉల్లేఖించడం వల్ల మాఘుడు వామనజయాదిత్యుల తర్వాతి వాడనుట సుస్పష్టం. ఇలాంటి కారణాల వల్ల మాఘుని కాలం క్రీ.శ. 7వ శతాబ్ది చివరి భాగమని ఊహించవచ్చు.

మాఘుని రచన 'శిశుపాలవధ మహాకావ్యం ' తప్ప వేరొకటి కన్పించడం లేదు. కాని సూక్తి సంగ్రహాలలో, ఔచిత్య విచారచర్చ మున్నగు గ్రంథాల్లో కొన్ని శ్లోకాలు మాఘునివిగా కన్పిస్తున్నాయి. దీన్నిబట్టి మాఘుని ఇతర రచనలేవైనా ఉన్నాయేమో అని అన్పిస్తుంది. కాని ఇప్పటి వరకు అవేవీ లభ్యం కానందున, ఈ మహాకవి కీర్తిచంద్రికల్ని ఈ భూమిపై ప్రసరింపజేయడానికి ఈ మహాకావ్యరత్నమొక్కటే నిలిచి ఉంది. మిగిలినవేవీ లేవని భావిస్తున్నారు.

శిశుపాలవధమ్ –మాఘకవిచే రచించబడిన ఈ మహాకావ్యం 'మాఘం' అని అతని పేరుతో కూడ ప్రసిద్ధి చెందింది. ఈ కావ్యమందలి వర్ణనశైలి మిక్కిలి ప్రౌఢమైంది. వర్ణన అలంకారపూర్ణమై భావ గాంభీర్యంతో కూడినది. ఇది 20 సర్గలతోను, 650 శ్లోకాలతో విరాజిల్లుతుంది. ఈ కథావస్తువు మహాభారతం నుండి స్వీకరించబడింది. ఈ కావ్యంలో కవియొక్క ఉత్ప్రేక్షాపాటవం, అనుప్రాసోల్లాసం, సంగీత – నాట్య – వ్యాకరణాలంకార – రాజనీతి మొదలైన శాస్త్రాల నైపుణ్యం ప్రతి పదమందు స్ఫుటంగా వ్యక్తమవుతుంది. ఈ కవి ప్రశంసలో సుప్రసిద్ధమైన ఈ శ్లోకం తప్పక స్మరించదగింది.

उपमा कालदासस्य भारवेरर्थगौरवम् ।

दण्डिनः पदलालत्यं माघे सन्ति त्रयोगुणाः॥

కాళిదాసు ఉపమాలంకారానికి, భారవి అర్థగౌరవానికి, దండి పదలాలిత్యానికి సుప్రసిద్ధులు. మాఘకావ్యంలో ఈ మూడు లక్షణాలు ఉన్నాయి. ఈ ప్రశస్తి ప్రశంసకుల అతిశయోక్తిని వ్యక్తీకరించినా, మాఘకవి సంస్కృత వాఙ్మయ మహోదధిలో అత్యంత ప్రకాశవంతమైన రత్నం అని సూచిస్తుంది.

భారవి శైవుడు కాగా మాఘుడు వైష్ణవుడు. గ్రంథరచనలో భారవిని అనుకరించినట్లుగా కనిపిస్తుంది. కిరాతార్జునీయంలో శివుని ప్రస్తుతించగా . శిశుపాలవధలో కృష్ణుని ప్రస్తుతించినాడు.

6. भवभूतिः

'काव्येषु नाटकं रम्यम्' इति लाक्षणकशरोमणयः मुक्तकण्ठं समुदीरयन्ति। इह नाटकपदं रूपकापरपर्यायमति स्वीकरणीयमास्ते। संस्कृतरूपकवाङ्मयगतोत्तमरूपककर्तृषु महाकवेः कालदासात् परं भवभूतिरेव गणनीयः। संस्कृतरूपकवाङ्मये त्रयः रूपककर्तारः स्वकीयैस्त्रिभः (आहत्य नवभः) अनर्घैर्नाटकरत्नैर्गैर्वाणीमसेवन्त। तत्राद्यः कवकुलगुरुः कालदासः, द्वतीयस्तावत् भवभूतिः, तृतीयस्तु श्रीहर्षदेवः, हर्षवर्धनः इति यावत्।

संस्कृतरूपकवमर्शकानां मतानुसारं भवभूतिरष्टमशतकोद्भवः, वदर्भदेशसमीपगते पद्मपुरे चरमुवासेति ; अस्य पतरौ जतुकर्णीनीलकण्ठावति गुरुश्च ज्ञाननिधरिति, अयमात्मानं **'**श्रीकण्ठपदलाञ्छन**'** इति ख्यापयामासेति ज्ञायते।

'कववाक्पतिराजश्रीभवभूत्यादिसेवतः।

जितो ययौ यशोवर्मा तद्गुणस्तुतिवन्दिताम् ।।

इति राजतरङ्गण्यां कल्हणस्य निर्देशानुसारं भवभूतिस्तु कन्यकुब्जेश्वरस्य यशोवर्मणः आस्थानम् अलञ्चकारेति वेद्यते। पदवाक्य- प्रमाणज्ञः भवभूतिः ब्रह्मणः इव सरस्वती तस्याप सर्वदा वश्या भवतीति आत्मानं परिणतप्रज्ञः, शब्दब्रह्मवदिति उद्घोषयामास।

भवभूतिना श्रीमद्रामायणकथाश्रतं महावीरचरितउत्तररामचरितसंज्ञकं नाटकद्वयम्, उत्पाद्यमतिवृत्तमवलम्ब्य मालतीमाधवमति प्रकरणं च प्रणीतम् ।

महावीरचरितम् - नाटकेऽस्मिन् सप्ताङ्काः वद्यन्ते । श्रीमद्रामायणगतकथायां भवभूतेः अत्यन्तं प्रीतिः, आदिकवौ वाल्मीकमहर्षेः सुमहान् आदरभावश्चास्तीति नाटकावलोकनेन ज्ञायते । इह नाटके श्रीरामः एकः आदर्शः मानवमहावीररूपेण चत्रितः। अत एव नाटकमदं नाटकमदं महावीरचरितमति अन्वर्थाभधानं समुल्लसति । इत्थं रामायणस्य पूर्वार्धकथाभागं पूर्वार्धकथाभागं स्वीकृत्य महावीरचरिताभधं नाटकं वनिर्मत भवभूतिना। अत्र वीररसः प्रधानत्वेन परिपोषतः। मालतीमाधवम् - कल्पितेतिवृत्तमवलम्ब्य समुपनिबद्धं प्रकरणं

मालतीमाधवम्। अस्मिन् प्रकरणे दशाङ्काः वर्तन्ते । प्रकरणशीर्षकानुसारं नायिका-नायकयोः मालती-माधवयोः सुमधुरप्रणयकथा समुपवर्णता। पद्मावतीपुरामात्यस्य भूरिवसोस्तनूजा मालती मदनोत्सवे नायकं माधवं समुद्वीक्ष्य प्रणयाकृष्टा भवति। प्रकरणेऽस्मिन् शृङ्गारः अङ्गरसः। उत्तररामचरितम् - श्रीमद्रामायणस्य उत्तरार्धकथाभागं स्वीकृत्य सप्तभरंकैः उत्तररामचरितनामकं मनोज्ञं नाटकं वरचतं भवभूतिना। श्रीरामस्याभषेकानन्तरं सीतासमागमपर्यन्तः कथाभागोऽत्र समुपवर्णतः।प्रथमाङ्के ग्रथतेन चत्रपटवृत्तान्तेन पूर्वरामचरितगताः रसवद्घटनाः भवभूतिना प्रदर्शताः। तत्र चत्रद्रष्टारः न केवलं सीतारामलक्ष्मणाः अप तु रसभरितचेतसः सहृदयाः। महाकवेः कालदासस्य अभज्ञानशाकुन्तलमव भवभूतेः उत्तरं रामचरितं सर्वातिशायिरामणीयकमादधाति। उक्तं च युक्तमेवाभयुक्तैः- 'उत्तरे रामचरिते भवभूतिर्वशष्यते।' इति।

भवभूतेः कवताशल्पमलोकसामान्यं वराजते। कवतायाः प्राणभूतं तत्त्वं रसपरिपोषणे एव सद्ध्यतीति भवभूतेः प्रतिभा अनन्यासामान्या। लोकोत्तरपात्रचत्रणे, कथानिर्वहणे च नितरां पटुः भवभूतिः। करुणरसम् अत्यन्तम् आद्रियते भवभूतिः।

'अप ग्रावा रोदित्यप दलति वज्रस्य हृदयम्' इति समुपवर्णयति एषः कवपुङ्गवः। 'एको रसः करुण एव' इति समुद्घोषयति भवभूतिः। वमर्शकास्तु -

'नाटकेषूत्तरं रामचरितं रम्यतास्पदम् । तत्राप च तृतीयाङ्कस्तत्र श्लोकचतुष्टयम्' । इति भवभूतेः नाटकनिर्माण कौशलं बहुधा श्लाघन्ते।

భవభూతి –సంస్కృతరూపక విమర్శకుల మతానుసారం భవభూతి క్రీ.శ. 8వ శతాబ్దికి చెందినవాడు. విదర్భ సమీపమందలి పద్మపురంలో చాలాకాలం నివసించాడు. ఇతని తల్లిదండ్రులు జాతుకర్ణి – నీలకంఠులు. గురువు జ్ఞాననిధి. ఇతడు తనను తాను శ్రీకంఠపదలాంఛనునిగా పరిచయం చేసుకున్నాడు.

कववाक्पति राजश्री भवभूत्यादि सेवतः।

जितो ययौ यशोवर्मा तद्गुणस्तुतिवन्दिताम्।'

రాజతరంగిణి' యందలి కల్హణుని నిర్దేశానుసారం భవభూతి కన్యాకుబ్జాన్ని పరిపాలించిన యశోవర్మ ఆస్థానంలో ఉండెనని తెలుస్తుంది. పదవాక్యప్రమాణజ్ఞుడైన భవభూతి సరస్వతి బ్రహ్మదేవునికెలా వశ్యురాలో అలా తనకు కూడా వశ్యురాలేనని తెలియజేసాడు. తనను తాను పరిణత ప్రజ్ఞునిగా, శబ్దబ్రహ్మవిదునిగా పేర్కొన్నాడు.

భవభూతి శ్రీమద్రామాయణకథనాశ్రయించి 'మహావీరచరితం', 'ఉత్తరరామచరితం' అనే రెండు నాటకాల్ని, కల్పిత కథతో "మాలతీమాధవం' అనే ప్రకరణాన్ని రచించాడు.

మహావీరచరితం : ఈ నాటకంలో ఏడు అంకారాలున్నాయి. శ్రీమద్రామాయణ కథయందు మిక్కిలి ప్రీతి మరియు ఆదికవి వాల్మీకి మహర్షి యందు గొప్ప ఆదరభావం భవభూతికి ఉన్నాయని ఈ నాటక పరిశీలన వలన తెలుస్తుంది. ఈ నాటకంలో శ్రీరాముడు ఒక ఆదర్శమానవ మహావీరునిగా చిత్రించబడ్డాడు. కాబట్టే ఈ నాటకం "మహావీరచరితం" గా సార్థకమైంది. ఈ విధంగా రామాయణంలోని మొదటి భాగాన్ని స్వీకరించి ఈ నాటకాన్ని నిర్మించాడు. ఇందులో వీర రసం ప్రధాన రసంగా పరిపోషించబడింది. సీతారాముల వివాహం మొదలుకొని శ్రీరామ పట్టాభిషేకం వరకు గల కథ దీనిలో వర్ణింపబడింది.

మాలతీమాధవం : దీనిలోని ఇతివృత్తము కల్పితము . ఇది రూపకప్రభేదములలో 'ప్రకరణమ'నే రూపకము . ఇందులో పది అంకాలు ఉన్నాయి. పేరుకు తగ్గట్టుగానే నాయికానాయకులైన మాలతీ – మాధవుల సుమధుర ప్రణయవృత్తాంతం ఇందు వర్ణించబడింది. పద్మావతీ పురానికి మంత్రియైన భూరివసువు కుమార్తె మాలతి. మదనోత్సవంలో నాయకుడైన మాధవుణ్ణి చూసి, ప్రేమలో పడుతుంది. ఈ ప్రకరణంలో శృంగారం ప్రధాన (అంగి) రసం.

ఉత్తర రామచరితం : శ్రీమద్రామాయణమందలి ఉత్తరకాండలోని కథాభాగాన్ని స్వీకరించి ఏడు అంకాల్లో 'ఉత్తర రామచరితం అనే మనోజ్ఞనాటకాన్ని భవభూతి రచించాడు. శ్రీరాముని పట్టాభిషేకానంతరం సీతాసమాగమం వరకు గల కథాభాగం ఇందు వర్ణించబడింది.

ప్రథమాంకంలోని 'చిత్రపటవృత్తాంతం' ద్వారా పూర్వస్మృతులు, రసవద్ఘటనలు చక్కగా ప్రదర్శించబడినాయి. అక్కడి చిత్రాన్ని కేవలం సీతారామలక్ష్మణులే గాక రసైక హృదయులైన సహృదయులు కూడా వీక్షించగల్గుతారు. మహాకవి కాళిదాసు "అభిజ్ఞాన శాకుంతలం" వలె భవభూతి "ఉత్తర రామచరితం" రమణీయతలో మిగిలిన వాటిని అధిగమిస్తుంది. కాబట్టే ఉత్తర రామచరితం ద్వారా భవభూతి విశిష్టతను పొందాడు అనే ఈ అభియుక్తి తగినదై ఉంది – **'उत्तरे रामचरिते भवभूतिर्विशष्यते।'**

భవభూతి కవితాశిల్పం అనితర సాధ్యమై నిలిచింది. కవితకు ప్రాణమైన తత్త్వం రసపరిపోషణ ద్వారానే సిద్ధిస్తుందని గుర్తించిన భవభూతి ప్రతిభ అనన్యసామాన్యమైంది. లోకోత్తర పాత్ర చిత్రణలో, కథానిర్వహణలో అత్యంత సమర్థుడు భవభూతి. కరుణరసాన్ని ఇతడు బాగా ఆదరించాడు.

"अप ग्रावा रोदित्यप दलति वज्रस्य हृदयम् " రాయి అయినా రోదిస్తుంది. వజ్రహృదయమైనా కరుగుతుంద'ని కరుణరస గొప్పదనాన్ని వర్ణించిన కవిపుంగవుడు భవభూతి. కరుణరసము ఒక్కటే రసమని **“एको रसः करुण एव "** అని కరుణరస ప్రాధాన్యాన్ని చాటి చెప్పాడు.

'नाटकेषूत्तरं रामचरितं रम्यतास्पदम् । तत्राप च तृतीयाङ्कस्तत्र श्लोकचतुष्टयम्' నాటకాల్లో ఉత్తరరామచరితం రమ్యమైంది. ఆ నాటకంలోని మూడవ అంకం, అందులో కూడ నాలుగు శ్లోకాలు అతిరమణీయాలు – అని విమర్శకులు భవభూతి నాటక నిర్మాణ కౌశలాన్ని మిక్కిలి ప్రశంసించారు.

7. शङ्कराचार्यः

श्रीमच्छङ्कराचार्यभगवन्मुनिपादाः नम्बूद्रिब्राह्मणवंशोत्पन्नाः। केरलप्रान्तान्तर्गतं कालडी नामकञ्चस्थानं स्वजन्मपरिग्रहेणालञ्चकार। आचार्यस्य स्थितिकालः सप्तमशतकस्य अन्तभागः इति वदुषां सम्मतिः। प्राग्जन्मसंस्कारफलात् बाल्यावस्थायामेव प्राप्तवैराग्योऽयं अल्पे एव वयस परिवव्राज। वैदिकधर्मस्य पुनरुत्थानाय, समर्पतजीवनः आर्यावर्ते सर्वत्र भ्रमन् वैदिकधर्मस्याद्वैतवेदान्तस्य च प्रचारं चकार।

शङ्कराचार्यस्य सुललतलेखनीप्रसूतानि शववष्णुगणपति- शक्ति-हनुमत्स्तुतिवषयाण स्तोत्राण वलसन्ति । यद्यप शङ्कराचार्यस्य नाम्ना, प्रसद्धानि स्तोत्राण असंख्याकानि, तथाप तेषु सर्वाण शङ्कराचार्यकृतानीति मतं तु भ्रममूलमेव। कन्तु यानि शङ्करकृतानि तानि तु स्तोत्रसाहित्यमन्दिरस्य स्वर्णकलशायमानानीत्यत्र नास्ति संदेहलेशः। वपश्चितामभमतमनुसृत्य यानि वस्तुतः आदिशङ्कराचार्यकृतानीतिमन्यन्ते तान्यधोलखतानि सन्ति।

1.आनन्दलहरी - देव्याः गौर्याः स्तुतिप्रधानानां वंशतिपद्यानां संग्रहात्मकं स्तुतिकाव्यम् ।

2. दक्षणामूर्तिस्तोत्रम् - वेदान्तीयतन्त्रोपासना अस्य प्रतिपाद्यं वस्तु।

3. चर्पटपञ्जरी - वैराग्यस्यानिवार्यताप्रतिपादकं सुप्रसद्धं स्तोत्रम्।

4. शवभुजङ्गप्रयातस्तोत्रम् - शवस्तुतिवषयकं स्तोत्रम् ।

5. सौन्दर्यलहरी - त्रिपुरसुन्दर्याः स्तुतिवषयकम् उत्कृष्टकाव्यलक्षणसमन्वितं प्रख्यातञ्च स्तोत्रम्।

यद्यप शङ्कराचार्यस्य नाम्ना प्रथतानि सर्वाण्यप स्तोत्राण परमरमणीयकाव्य-कलालङ्कृतान्येव, तथाप आदिशङ्कराचार्यकृतं सौन्दर्यलहरीत्याख्यं स्तोत्रं सर्वोत्कृष्टकाव्यलक्षणोपेतत्वात् स्तोत्रसाहित्यस्यालङ्कारभूतं सञ्जातम् ।

स्तोत्रानतिरिच्य दार्शनिक क्षेत्रं प्रत्यप्याचार्यस्य महद्योगदानं वर्तते। बादरायणकृत ब्रह्मसूत्राणां शाङ्करभाष्यं वधाय शाङ्करदर्शनमतिनाम्नासुप्रथताम् अद्वैतधारां भुव प्रतिष्ठापतवान्। स्वप्रवर्तितान् अद्वैतसद्धान्तानाश्रत्यैव भगवद्गीतायाः उपनिषदाञ्च भाष्यान्याचार्यैर्वहितानि।

శంకరాచార్య : శంకర భగవత్ పాదాచార్యులు నంబూద్రి బ్రాహ్మణ వంశంలో జన్మించారు. కేరళలోని కాలడి అనే గ్రామం ఆయన జన్మస్థలం. శంకరాచార్యుని కాలం క్రీ.శ. 7వ శతాబ్దం చివరి భాగమని పండితులు అంగీకరించారు. గత జన్మ సంస్కారం వలన చిన్నతనంలోనే వైరాగ్యాన్ని పొందిన ఈయన చిన్న వయసులోనే

సన్యాసాశ్రమాన్ని స్వీకరించారు. వైదిక ధర్మాన్ని తిరిగి నిలపడానికి ప్రతిష్ఠించడానికి తన జీవితాన్ని అంకితం చేసారు. ఆర్యావర్తమంతా తిరిగి వైదిక ధర్మాన్ని, అద్వైత వేదాంతాన్ని ప్రచారం చేశారు. (వింధ్యకు ఉత్తరం వైపున హిమవత్ పర్వతాలకు దక్షిణ భాగాన ఇప్పటి బంగ్లాదేశ్ నుండి పాకిస్తాన్ వరకు వ్యాపించి ఉన్న ప్రదేశం ఆర్యావర్తమని పురాణాల్లో ప్రసిద్ధం)

మనోహరమైన శంకరాచార్యుని కవితా ప్రవాహము నుండి వెలువడిన శివస్తోత్రాలు, విష్ణు స్తోత్రాలు, గణపతి స్తోత్రాలు, శక్తి స్తోత్రాలు, ఆంజనేయ స్తోత్రాలు చాలా ఉన్నాయి. శంకరాచార్యుని పేరులో లెక్కలేనన్ని స్తోత్రాలు ప్రసిద్ధమై ఉన్నా అన్నీ శంకరాచార్యుడే రాశారని చెప్పడం సరికాదు. కానీ శంకరుడు వ్రాసిన స్తోత్రాలు సాహిత్యమనే భవనానికి బంగారు కలశాల వంటి అలంకారాలని చెప్పడంలో అనుమానం అవసరం లేదు. పండితుల అభిప్రాయం ప్రకారం ఈ క్రింది స్తోత్రాలు ఆదిశంకరాచార్యులు రచించినట్లు చెప్పవచ్చు. అవి–

1. ఆనందలహరీ – పార్వతీదేవిని స్తోత్రం చేసే 20 శ్లోకాల కావ్యం.

2. దక్షిణామూర్తి స్తోత్రము –వేదాంత శాస్త్రాన్ని వివరించే 11 శ్లోకాల స్తోత్రము.

3. చర్పటమంజరీ– వైరాగ్యం యొక్క అవసరాన్ని తెలియజేసే ప్రసిద్ధ స్తోత్రము.

4. శివభుజంగ ప్రయాత స్తోత్రము – భుజంగ ప్రయాతమనేది ఒక ఛందస్సు ప్రతి పాదంలోనూ – నాలుగు యగణాలుంటాయి. ఆ ఛందస్సులో వ్రాయబడిన శివస్తుతి.

5. శివానందలహరరీ — శివుని స్తుతించుచూ చెప్పిన స్తోత్రము.

6. సౌందర్య లహరీ – త్రిపుర సుందరీ దేవిని స్తుతించే సర్వోత్తమ కావ్యలక్షణాలు కలిగిన స్తోత్రము. శంకరాచార్యుని పేరుతో స్తోత్రాలు చాలా లభిస్తున్నాయి. అవి అన్నీ పరమరమణీయమైన కావ్యములే. ఆదిశంకరాచార్యుల పేరుతో ఉన్న సౌందర్యలహరీ అన్నింటి కంటే గొప్ప స్తోత్రకావ్యం. స్తోత్రాలే కాక దర్శన శాస్త్ర విషయాలలోనూ శంకరాచార్యులు చాలా గ్రంథాలను రచించారు. వ్యాసమహర్షి రచించిన

బ్రహ్మసూత్రాలకు వ్రాసిన కావ్యం "శంకరదర్శనం" అనే పేరుతో ప్రసిద్ధమైనది. అలాగే తాను ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతాన్ని అనుసరించి భగవద్గీతకు, ఉపనిషత్తులకు కూడా శంకరాచార్యులు భాష్యం రచించారు.

8. दण्डी

अयं प्रख्यातः संस्कृतकवः । अस्य निवासस्थानं काञ्चीपुरम्। अस्य मातापतरौ गौरीवीरदत्तौ। भारवः अस्य प्रपतामहः। अयं पल्लवनरसंहवर्मणः आस्थानम् अलञ्चकार। अस्य त्रयः ग्रन्थाः प्रसद्धाः काव्यादर्शः, दशकुमारचरितम्, अवन्तिसुन्दरीकथा चेति। केचन काव्यादर्शः अवन्तिसुन्दरीकथा, छन्दोवचतिः अथवा द्वसंधानकाव्यमति च अभप्रयन्ति। क्र.परं सप्तमशतकस्य मध्यभागे उत्तरभागे वा दण्ड्याचार्यः उवास।

दशकुमारचरिते - दशमत्राणां चरितमत्र वर्णतम् । मगधदेशस्य राजा राजहंसः राज्यात् भ्रष्टो जातः। तस्मिन् एव समये वन्ध्याटव्यां राजवाहनो जनि लेभे। राजवाहनः तस्य नवभः मत्रैस्सह जैत्रयात्राय प्रतस्थे। कस्याप ब्राहमणस्य इच्छया स एकान्ततया रहस पातालं जगाम। अन्ये राजकुमाराः नवाप मत्राण पुष्पोद्भवः, सोमदत्तः, अपहारवर्मा, उपहारवर्मा, अर्थपालः, प्रमतिः, मत्रगुप्तः, मन्त्रगुप्तः, वश्रुतश्च । तमन्विष्यन्तः पुनरमुं मलतवन्तः। तदा तत्तद्राजकुमाराणां कथाप्रसङ्गाः स्वस्वमुखेन समुपवर्णताः। अस्मिन् काव्ये पूर्वपीठिका, दशकुमारचरित्रम्, उत्तरपीठिका इति त्रयो भागाः वलसन्ति। पूर्वपीठिकायाम् उपोद्घातः, पुष्पोद्भवसोमदत्तयोः चरित्रम्, अवन्तिसुन्दरीकथायाः वर्णतः। इतरराजकुमाराणां कथाः अत्रैव वर्णताः। दशकुमारचरितम् अधुनातनकथाकथानिकयोः रचयितृणां मार्गदर्शकं भवति। अत्र प्रतिराजकुमारकथा हृदयंगमा भवति। प्रधानतया अपहारवर्मणः चरितम्, मत्रगुप्तस्य चरितं च हृद्यम् अनवद्यं च मत्रागुप्तचरिते कुक्कुटयुद्धम्, समुद्रयानम्, नौकायुद्धम् इत्यादीनां वर्णनानि दन्तक्षतव्यथया स्वचरितम् ओष्ठ्यवर्णरहितं पदेव गद्यरचनं चकार दण्डी। भाषानैपुण्यस्य प्रदर्शनाय एतद्वर्णनमुत्तमं निदर्शनं भवति। अस्य दण्डीति नाम दशकुमारचरितस्य मङ्गलश्लोकस्य ब्रहमाण्डच्छत्रदण्डः इत्यादेः लेखनेनैव नाम आगतमति कथयन्ति।

पदलालत्यमति प्रसद्धः दशकुमारचरिते गोचरीकर्तुं शक्यते । अवन्तीसुन्दरीकथायामप दण्डिनः पदलालत्यं दृश्यते। दण्डिनः तृतीयोग्रन्थः काव्यादर्शः। स च अलङ्कारशास्त्रग्रन्थः।

आदिराजयशोबिम्बमादर्श प्राप्य वाङ्मयम् ।
तेषामसन्निधानेऽप न स्वयं पश्य नश्यति ॥

इति कथयन् पूर्वसूरीणां चरित्रमादर्श गृहीत्वा वाङ्मय प्रवर्धनीयमति संदिशति। पूर्वशास्त्राण संगृह्य भरतशलालप्रभृतीनां मतानि व्याख्यातवान् दण्डी। दण्डी भारत-रामायण-बृहत्कथा सेतुबन्धादिकाव्येषु प्रयोगान् आश्रत्य काव्यादर्श व्यरचयत्। दृश्यकाव्यलक्षणानि वहाय समस्तश्रव्यकाव्यलक्षणानि अत्र निरूपतानि। इष्टार्थव्यवच्छिन्ना पदावली काव्यम् इति काव्यलक्षणं जग्राह।

काव्यादर्शग्रन्थे त्रयः परिच्छेदाः सन्ति। अत्र 662 कारिकाः सन्ति। अत्र दत्तानि उदाहरणानि सर्वाण दण्डिना रचतानि। दण्डिनः पदलालत्यम् अत्र स्फुटं परिलक्ष्यते। दण्डी गुणसम्प्रदायप्रवर्तकः। काव्ये गुणाः एव प्रधानाः इति दण्डिनः आशयः । इह गौडी, वैदर्भी इति मार्गद्वयं प्रदर्शतम्। एतौ एव मार्गौ परवर्तिनां वामनादीनां मते रीतिशब्देन परिलक्षतौ। स एव काव्यात्मतया वामनेनाङ्गीकृतः। वामनः रीतिरात्मा काव्यस्य इति। भरतमुनिः उपमायाः पञ्चभेदान् निरूपयामास। तदनुसृत्य दण्डी चतुस्त्रिंशत् उपमाभेदान् दर्शयामास। काव्ये स्वल्पोऽप दोषः न भवेदिति दण्डी संसूचयामास।

దండి: దండి ప్రసిద్ధుడైన సంస్కృత కవి. కాంచీపురం ఈయన నివాస స్థానం. తండ్రి వీరదత్తుడు. తల్లి గౌరీ దేవి. భారవి ఈయన ముత్తాత (తండ్రికి తాత). పల్లవ నరసింహవర్మ ఆస్థానంలో దండి ఉండేవాడు. కావ్యాదర్శము, దశ కుమార చరితం, అవంతి సుందరీ కథ అనే మూడు గ్రంథాలు దండి రచించాడు. కొంతమంది అవంతిసుందరి కథ, కావ్యాదర్శ, ఛందోవిచితి అనే మూడు రచించారంటారు. ఛందోవిచితికే

ద్విసంధాన కావ్యమని పేరు. క్రీ.శ. 7వ శతాబ్దం మధ్యభాగంలో గానీ, చివరిలోగానీ దండి జీవించియుండవచ్చును.

దశకుమారచరితమ్ – ఈ దశకుమార చరిత్రలో 10 మంది స్నేహితుల కథ వర్ణించబడినది. మగధ దేశ రాజైన రాజహంసుడు రాజ్య భ్రష్టుడైనాడు. రాజ్యభష్టుడైన ఆ రాజహంసునకు వింధ్యపర్వతపు అడవుల్లో రాజవాహనుడు జన్మించాడు. రాజవాహనుడు తన 9 మంది స్నేహితులతో కలసి జైత్రయాత్రకు బయలుదేరాడు. ఒక బ్రాహ్మణుని కోరికను అనుసరించి ఒంటరిగా రహస్యంగా పాతాళానికి వెళ్ళాడు. 1. పుష్పోద్భవుడు, 2. సోమదత్తుడు, 3. అపహార వర్మ, 4. ఉపహార వర్మ, 5. అర్థపాలుడు, 6. ప్రమతి, 7. మిత్ర గుప్తుడు, 8. మంత్రగుప్తుడు 9. విశ్రుతుడు అనే 9 మంది స్నేహితులు అతడిని వెతుకుతూ ఉజ్జయినీలో తిరిగి కలుసుకున్నారు. అప్పుడు వారందరు ఒకరికొకరు వారి వారి కథలను చెప్పకుంటారు.

ఈ కావ్యంలో పూర్వపీఠిక, దశకుమార చరితం, ఉత్తర పీఠిక అనే మూడు భాగాలు ఉన్నాయి. పూర్వపీఠికలో ఉపోద్ఘాతము పుష్పోద్భవ, సోమదత్తుల కథ, అవంతిసుందరి కథలో కొంత భాగం వర్ణించబడ్డాయి. మిగిలిన రాజకుమారుల కథ కూడా ఈ సందర్భంలోనే వివరించబడింది. దశకుమార చరిత్ర ఇప్పటి కథా రచయితలకు మార్గదర్శకమౌతుంది. ఈ కావ్యంలోని రాజకుమారులందరి కథ మనోహరంగా ఉన్నది. ముఖ్యంగా అపహారవర్మ కథ, మిత్రగుప్తుని కథ అనందింపజేసే విధంగా ఉన్నాయి. మిత్రగుప్తుని కథలో కోళ్ళ పోరు, సముద్ర యానం, నౌకాయుద్ధం మొదలగు వర్ణనలు మనోహరమైనవి. –

(దండి తనకున్న పంటిబాధ వలన తన కథను ప వర్గ అక్షరాలు లేకుండా రచించాడు. ఇది ఆతని భాషా నైపుణ్యానికి చక్కటి నిదర్శనం). దశకుమార చరితములోని మంగళాచరణ శ్లోకంలో 8 దండ శబ్దాలను ప్రయోగించి నందువలన ఈయనకు దండి అనే పేరు వచ్చిందని కొందరంటారు.

ब्रह्माण्डछत्र दण्डः, शतध्रतिभवनाम्भोरुहो नालदण्डः

क्षोणी नौकूपदण्डः क्षरदमरसरित्पट्टि काकेतुदण्डः।

ज्योतिश्चक्राक्षदण्डः त्रिभुवनवजयस्तम्भदण्डोध्रदण्डः।

श्रेयस्त्रैवक्रमस्ते वतरतु वबुधद्वेषणां कालदण्डः -

అనే మాట దశకుమారచరితంలో స్పష్టంగా కనిపిస్తుంది. అవంతిసుందరి కథలో కూడా ఉన్నది. దండి మూడవ గ్రంథం కావ్యాదర్శ. ఇది అలంకార శాస్త్ర గ్రంథం. పూర్వ రాజుల కీర్తిని ఆదర్శంగా చేసుకొని మహాకవులు రాసిన కావ్యాలు రాజులు, కవులు పోయినా (చచ్చినా) నశించిపోకుండా శాశ్వతంగా ఉన్నాయి. అని చెప్పి.

आदिराजयशोबिम्बमादर्शं प्राप्य वाङ्यम्।
तेषामसन्निधानेऽप न स्वयं पश्य नश्यति।.

పూర్వకవుల చరిత్ర ఆదర్శంగా తీసుకొని వాఙ్మయాన్ని పెంచాలని దండి సందేశం ఇస్తాడు. పూర్వ శాస్త్రాలను అనుసరించి భరతుడు, శిలాలి మొదలైన వారి అభిప్రాయాలను దండి వివరించారు. భారతం, రామాయణం, బృహత్ కథా, సేతుబంధం మొదలైన కావ్యాల్లోని ప్రయోగాలను అనుసరించి కావ్యాదర్శను రచించాడు.

శ్రవ్యకావ్యాల యొక్క అన్ని లక్షణాలు కావ్యాదర్శలో ఉన్నాయి. చక్కటి అర్థంతో కూడిన పదాల సముదాయం కావ్యమని దండి వర్ణించాడు. కావ్యాదర్శలో మూడు పరిచ్ఛేదాలు, 662 శ్లోకాలు ఉన్నాయి. ఇందులో ఇచ్చిన ఉదాహరణలు అన్నీ స్వయంగా రచించినవే. గుణ సంప్రదాయాన్ని దండి ప్రారంభించారు. కావ్యంలో గుణాలే ముఖ్యమని దండి అభిప్రాయం. గౌడీ, వైదర్భీ అనే రెండు మార్గాలను దండి చూపించాడు. తరువాత ఉన్న వామనుడు మొదలైనవారు ఈ మార్గాలనే రీతి అనే మాటతో గుర్తించారు. ఈ మార్గమే కావ్యాత్మా అని వామనుడు అంగీకరించాడు. 'రీతిరాత్మా కావ్యస్య' అని సూత్రీకరించాడు. భరతుడు ఉపమాలంకారంలో 5 భేదాలు చేస్తే దండి 34 భేదాలు చెప్పాడు. కావ్యంలో చిన్న దోషం కూడా ఉండకూడదని దండి సూచించాడు.

8-4 బహుళైచ్ఛిక సమాధానప్రశ్నలు

अधोनिर्दिष्टानां समुचतसमाधानं योजयित्वा वाक्यं लखत ।

1.अष्टाध्यायी केन वरचतम्?

1.पाणनिना 2. दण्डिना 3. कौटिल्येन 4. भरतमुनिना

समा- अष्टाध्यायी पाणनिना वरचतम्।

2.भरतमुनिना कं वरचतम्?

1. करातार्युनीयम् 2. नाट्यशास्त्रम् 3. काव्यादर्शः 4. मालतीमाधवम्

समा- भरतमुनिना नाट्यशास्त्रम् वरचतम्।

3.कौटिल्येन कं वरचतम्?

1.करातार्जुनीयम् 2. नाट्यशास्त्रम् 3. अर्थशास्त्रम् 4. मालतीमाधवम्

समा- कौटिल्येन अर्थशास्त्रम् वरचतम्।

4, भारवः कस्य पुत्रः?

1. नारायणस्वामनः 2. दण्डिनः 3. भवभूतेः 4. कौटिल्यस्य

समा- भारवः नारायणस्वामनः पुत्रः।

5.भारवना कं वरचतम्?

1. करातार्जुनीयम् 2. नाट्यशास्त्रम् 3. काव्यादर्शः 4. मालतीमाधवम्

समा. -भारवना करातार्जुनीयम् वरचतम्।

6. माघस्य पता कः?

1.नारायणस्वामी 2. दण्डी 3. दत्तकः 4. कौटिल्यः

समा - माधस्य पता दत्तकः।

7. काव्येषु कं रम्यम्?

1. पद्यम् 2. नाटकम् 3. गद्यम् 4. शास्त्रम्

समा- काव्येषु नाटकं रम्यम्।

8. उत्तररामचरितम् केन वरचतम् ?

1.पाणिनिना 2. दण्डिना 3. कौटिल्येन 4. भवभूतिना

समा - उत्तररामचरितम् भवभूतिना वरचतम्।

9.शङ्कराचार्यः कुत्र सञ्जातः?

1.कालड्यां 2. वाराणस्यां 3. वदर्भदेशे 4. देहल्यां

समा- शङ्कराचार्यः कालड्यां सञ्जातः।

10.दशकुमारचरितम् केन वरचतम् ?

1.पाणिनिना 2. दण्डिना 3. कौटिल्येन 4. भवभूतिना

समा- दशकुमारचरितम् दण्डिना वरचतम्।

8-5- प्रश्नसूची

निबन्धप्रश्नाः

1.पाणिनिः

2. कौटिल्यः

3. भरतमुनिः

4. भारवः

5. माघः

6. भवभूतिः

7. शङ्कराचार्यः

8. दण्डी

बहुलैच्छिकप्रश्नाः

ఉపయుక్తగ్రంథములు

డా. సుజాతారెడ్డి

2. Classical Sanskrit literature - by- Krishnamachari

రచయిత

డా. మర్రివాడ శివరామ్

విశ్రాంత సంస్కృత ఉపన్యాసకులు

ఆంధ్ర లొయోల కళాశాల , విజయవాడ,